ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 విజయనగరం
గురువారం 31 ఆగస్టు 2017





వరద నీటిలో శృంగవరపుకోట

మధ్య పేజీల్లో


సర్వేపల్లి పాఠశాల తరగతి గదుల్లోకి వరద నీరు


శ్రీనివాసకాలనీరోడ్డులో వరదనీటిలో విద్యార్థినుల అవస్థలు

కుండపోత

ఎస్.కోట పట్టణం బుధవారం వర్షంలో తడిసి ముద్దయింది. సాయంత్రం 4.30 నుంచి 5.30 గంటల వరకు కుంభవృష్టి కురిసింది. ఏకదాటి వర్షానికి పట్టణం విలవిల్లాడింది. రహదారులను వాన నీరు ముంచెత్తింది. కాలువలు పొంగిపొర్లాయి. వీధులు జలమయమయ్యాయి. ఇళ్లలోకి వర్షపునీరు ప్రవేశించింది. జనజీవనం స్తంభించింది. - శృంగవరపుకోట


ఒక్కో మంచంపై ఇద్దరు రోగులకు వైద్యం అందిస్తున్న దృశ్యం


16లో

నార్త్ జోన్ టోర్నీ ప్రారంభం

నాలుగు మైదానాల్లో తలపడిన జట్లు

హోరాహోరీగా సాగిన క్రికెట్ మ్యాచ్‌లు

ఆస్పత్రిలోనూ సర్దుకుపోవాల్సిందే

వర్షాలు...వరదలనే కాదు జ్వరాలనూ మోసుకొొచ్చాయి. పల్లెలకు పల్లెలే జ్వరాల భారిన పడుతున్నాయి. బాధితులతో ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. సాలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో సౌకర్యాలు లేక.. ఒక్కో మంచంపై ఇద్దరేసి బాధితులు సర్దుకొని చికిత్స పొందుతున్నారు. కొందరైతే ఏకంగా సెలైన్ సీసాలను స్టాండ్లకు బదులుగా చేతులతో పట్టుకొనే గంటల తరబడి నిలుచోవాల్సిన దుస్థితి తలెత్తుతోంది. సాలూరే కాదు...జిల్లాలోని అనేక ఆస్పత్రుల్లో ఇదే పరిస్థితి ఉంటోంది. 3లో

- సాలూరు


సెలైన్ బాటిల్ పట్టుకుని డాక్టర్ కోసం ఎదురుచూస్తున్న దృశ్యం

స్వచ్ఛపథం

(సాలూరు)

స్వచ్ఛభారత్ లక్ష్యంతో మున్సిపాలిటీల్లో పారిశుధ్యానికి అగ్ర ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా పురపాలక సంఘాలక డస్ట్‌బిన్‌లు అందజేసింది. జిల్లాలోని నాలుగు మున్సిపాల్టీలు, ఒక నగర పంచాయతీకి డస్ట్‌బిన్స్(చెత్తడొక్కులు) సరఫరా చేసింది. అవి బుధవారం రాజధాని నుంచి జిల్లాకు చేరాయి. పట్టణాల్లో ఇంటింటికీ సేకరించే తడి, పొడి చెత్త ఇకపై వేర్వేరుగా సేకరించనున్నారు. తడిచెత్తకు గ్రీన్ (ఆకుపచ్చ) బుట్ట, పొడిచెత్తకు బ్లూ(నీలిరంగు) బుట్టలను - మిగతా 14లో

- మున్సిపాల్టీలకు డస్ట్‌బిన్‌లు
- రాజధాని నుంచి నేరుగా సరఫరా
- ఇక తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించనున్న పారిశుధ్య సిబ్బంది





అక్టోబరు 1, 2 తేదీల్లో

విజయనగర్ ఉత్సవాలు

- జేసీ లక్కర్
- నిర్వహణ కమిటీల ఏర్పాటు

7లో

రేపటి నుంచి

స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలు

- 15 రోజుల పాటు నిర్వహణ

రిటైర్డ్ ఉద్యోగుల భార్యలకు జీవో కాపీని అందిస్తున్న ఎమ్మెల్యే లలిత కుమారి (ఫైల్)



అందుకోండి.. రూ.2వేలు

- ● రిటైర్డ్ పార్ట్‌టైమ్ గ్రామాధికారుల భార్యలకు పింఛను
- ● ప్రభుత్వ ఉత్తర్వులు జారీ ● జిల్లాలో 222 మందికి ప్రయోజనం
- ●ఇప్పటికే అందుకుంటున్న లబ్ధిదారులు

ఉద్యోగపర్వం

(శృంగవరపుకోట)

చనిపోయిన రిటైర్ట్ పార్ట్‌టైమ్ గ్రామాధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ పరిపాలన అధికారుల భార్యలకు పెన్షన్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. అందుకు నెలకు రూ.రెండు వేలు అందించేందుకు నిర్ణయించింది. అందుకు జులై 14న ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో 2,500 మంది మృతి చెందిన అధికారుల భార్యలకు లబ్ధిచేకూరనుంది. జిల్లాలో 222 మంది ఈ విధమైన పెన్షన్ అందుకోనున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 4000 మంది రిటైర్ట్ పార్ట్ టైమ్ గ్రామాధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ పరిపాలన అధికారులు ఈ పెన్షన్ అందుకుంటున్నారు. జిల్లాలో 438 మంది రిటైర్డ్ ఉద్యోగులు ఏడాదిగా ఈ పెన్షన్‌ను ప్రభుత్వం నుంచి పొందుతున్నారు.

గ్రామాల్లో కరణం, మునసబు వ్యవస్థలు ఉండేవి. ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఎన్నికైన తర్వాత ఈ వ్యవస్థలను రద్దు చేసి, అర్హత ఉన్న మునసబు, కరణాలను గ్రామ పరిపాలన అధికారులుగా నియమించారు. అనంతరం గ్రామ రెవెన్యూ అధికారులుగా మార్పు చేశారు. అయితే వీరింతా ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్నప్పటికీ గౌరవ వేతనం పద్ధతిన పని చేసేవారు. దీంతో వీరు రిటైర్ అయిన అనంతరం పెన్సన్ అర్హత లేకుండ పోయింది. దీంతో వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కనేవారు. దీంతో వీరంతా సంఘంగా ఏర్పడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తమ పరిస్థితిని విన్నవించుకున్నారు. రాష్ట్ర విభజనానంతరం అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకోచ్చారు. దీంతో ఏడాది క్రితం ఈ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్సన్ సదుపాయం కల్పించారు. రిటైర్డ్ ఉద్యోగుల్లో చాలా మంది మరణించడంతో వీరి భార్యలు వృద్ధాప్యంలో ఆర్థికపరమైన అవసరాలకు పిల్లలపై ఆధారపడుతున్నారు. ఈ నేపథ్యం లో పిల్లల నుంచి తిరస్కార భావం ఏర్పడ్డంతో మానసిక క్షోభకు గురవుతున్నారు. దీంతో ఈ సంఘసభ్యులు మరోసారి తమ సమస్యలపై గళమెత్తారు. మృతి చెందిన ఉద్యోగుల భార్యలకు పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈమేరకు ప్రభుత్వం వీరిపైన కరుణ చూపింది.


చాలా అనందంగా ఉంది..



నాభర్త అయ్యగారి పద్మనాభరావు కొత్తవలస మండలం రామలింగాపురం గ్రామ పరిపాలనాధికారిగా పని చేసి రిటైర్ అయ్యారు. కొంత కాలం క్రితం గతించారు. అప్పటి నుంచి ఆర్థిక అవసరాలకు పిల్లలపై ఆధారపడాల్సి వస్తోంది. ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల తో పాటు మాకు పెన్షన్ అందించడం చాలా అనందంగా ఉంది.

అయ్యగారి సూర్యకాంతం,
రిటైర్డ్ ఉద్యోగి భార్య, ముషిరాం, కొత్తవలస మండలం

సంఘం కృషి ఫలించింది..



రిటైర్ట్ గ్రామ పరిపాలనాధికారుల సంఘం కృషి ఫలించింది. ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులతో పాటు మృతి చెందిన వారి భార్యలకు కూడా పెన్షన్ అందించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వృద్ధాప్యంలో ఈ సొమ్ము కొంత ఆసరాగా నిలుస్తుంది.

కోన వెంకట రమణ (గోవింద)
కార్యదర్శి, ఏపీ రిటైర్ట్ పార్ట్‌టైమ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం



ఆమెకు

ఆరు పదుల వయసు దాటినా.. ప్రజా సేవలో అలుపెరుగని ధీమంతురాలు. గ్రామాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ తోటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కాలువల్లో పూడికలు తీయించడం మొదలుకొని బావులను క్లోరినేషన్ చేయించడం, వీధి దీపాలు సక్రమంగా వెలిగించడంతోపాటు పారిశుధ్య మెరుగుకు చేస్తున్న కృషికి ప్రజల నుంచే కాకుండా ప్రజా ప్రతినిధుల నుంచి కూడా అభినందనలు అందుకుంటున్నారు పి.లేవిడి సర్పంచ్ పత్తిక ఇందిర.

ఆదర్శం.. ఆమె సేవా మార్గం..

గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న పి.లేవిడి సర్పంచ్ ఇందిర

(కురుపాం రూరల్)

ప్రజాసేవకు వయసుతో పనిలేదని, అంకితభావం ఉంటే ఎంత కష్టమైనా ఇష్టంగా చేయవచ్చని నిరూపిస్తున్నారు పి.లేవిడి గ్రామ సర్పంచ్ పత్తిక ఇందిర. ఆమె 65 ఏళ్ల వయసులోనూ ఎంతో బాధ్యతాయుతంగా గ్రామ పంచాయతీ విధులను నిర్వహిస్తున్నారు. మహిళల్లో పొదుపు అలవాటును ప్రోత్సహించడం, సహాయార్థులను ఆదుకోవడం పలు సేవా కార్యక్రమాలతో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి రావడం, భర్త సహకారం ఇవ్వడంతో రాజకీయంగా ఇప్పటికే పలు పదవులను ఆమె అలంకరించారు. ఇందిర భర్త లక్ష్మయ్య శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో సూపరిం టెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నప్పుడు వీరు ఉండే 14 వార్డు షెడ్యూలు తెగలకు రిజర్వు కాబడింది.

రాజకీయాల్లో ఆసక్తి ఉన్న ఆమె పోటీ చేసి శ్రీకాకుళంలో 1987-92 మధ్య కాలంలో మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నుకోబడ్డారు. తన భర్త ఉద్యోగ విరమనానంతరం స్వగ్రా మం కురుపాం మండలం పి.లేవిడిలో స్థిరపడ్డారు. గత పాలకవర్గంలో చెముడు గూడ ఎంపీటీసీ సభ్యురాలిగా గెలుపొందారు. ప్రస్తుతం పి.లేవిడి సర్పంచ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు లేక పోవడం, కేవలం ప్రజాసేవ చేసేందుకే సర్పంచ్‌గా పోటీ చేసి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారు. అప్పట్లో ఇందిర బీఏ చదువుకున్నారు. మండలంలోని మిగిలిన అన్ని పంచాయతీల సర్పంచులు ఇందిరను ప్రత్యేక అభిమానంతో చూస్తారు. ఆమె రాజకీయ అనుభవాలు అడిగి తెలుసుకుంటారు. అంత వయస్సులోనూ ఆమెకు ఉండే దక్షతను అందరూ కొనియాడుతున్నారు.

కాలువలో పూడికలు తీయిస్తున్న సర్పంచ్ ఇందిర



రాజకీయ నేపథ్యం..

ఇందిర తండ్రి మండంగి కామయ్యరాయుడు రాయఘడ ఎమ్మెల్యేగా మూడుసార్లు ఎన్నుకోబడ్డారు. ప్రభుత్వ చీఫ్ విప్‌గా కూడా పని చేశారు. ఇందిర మరదలు వి.కళావతి ప్రస్తుతం పాలకొండ ఎమ్మెల్యేగా ఉన్నారు. మాజీ ఎంపీ వండవదొర ఇందిరకు దగ్గర బంధువు. రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన ఆమె సర్పంచ్‌గా తనదైన శైలిలో పాలన సాగిస్తున్నారు.

భక్తియే.. ముక్తికి మార్గం..

ఆధ్యాత్మికతను పెంపొందిస్తున్న విశ్రాంత రైల్వే ఉద్యోగి

భజనలు, భక్తి గీతాలతో ప్రజల్లో చైతన్యం

మధురగానంతో అలరిస్తున్న పోతురాజు

కొత్తవలస రూరల్:

రైల్వేశాఖలో వివిధ కేటగిరీల్లో విధులు నిర్వహించి డిప్యూటీ స్టేషన్ మాస్టార్‌గా ఉద్యోగ విరమణ చేసినా ఆయన, తన శేషజీవితాన్ని ఆధ్యాత్మిక చింతనలోనే గడుపుతున్నారు. భక్తియే ముక్తికి మార్గమని అందుకు పఠనం, కీర్తనం సులవైన మార్గాలని బోధిస్తున్నారు కొత్తవలసకు చెందిన మారేపల్లి పోతురాజు. ఏడుపదుల వయసులోనూ ప్రజల్ని భక్తిమార్గంవైపు మళ్ళించాలన్న ఆలోచనతో ముందుకు సాగుతున్నారు. కొత్తవలస, విజయనగరం, విశాఖపట్టణం, శ్రీకాకుళం ఇలా పలు పట్టణాల్లో జరిగే ఆధ్యాత్మిక, దార్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తనదైన శైలిలో భక్తి, భజనగీతాలు ఆలపిస్తూ భక్తులను ఆధ్యాత్మిక చింతనవైపు నడిపించేందుకు కృషి చేస్తున్నారు. అలాగే భగవద్గీత పారయణలు చేసి కృష్ణతత్వాని బోధిస్తున్నారు. గ్రామాల్లో జరిగే పాటల పోటీల్లో న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తూ, చిన్నారులకు సంగీత సాహిత్యంలో తనకు తెలిసిన మొళకువలను నేర్పుతూ పలువురి మొప్పును పొందుతున్నారు. రైల్వే విశ్రాంతి ఉద్యోగుల సంఘ కార్యదర్శిగా, రామకృష్ణ భజన మండలిలో సభ్యుడిగా సేవలందిస్తూ ఈ ప్రాంతంలో గుర్తింపు పొందారు. ఘంటసాల సేవాసంఘం, కళాభారతి కల్చరల్ అకాడమీ పెద్దలతో సత్కారాలను పొందారు.



కళాభారతి కల్చరల్ అకాడమీ వారి నుంచి సత్కారం పొందుతున్న పోతురాజు

ప్రశాంత జీవనానికే నా ప్రయత్నం..



ప్రజల్లో దైవ చింతన పెంపొందించాలన్న ఆలోచనతో వివిధ కార్యక్రమాల్లో సొంత ఖర్చులతోనే పాల్గొంటున్నాను. అందుకు సరిపడా ధనం పింఛను రూపంలో అందుతోంది. భగవంతుని చేరువయ్యేందుకు ప్రధానంగా ఉపకరించే భజన, పారాయణలు పదిమందికి వినిపిస్తూ సేవ చేస్తున్నాను. ప్రజలందరూ భక్తిమార్గంలో నడిచి ప్రశాంతమైన జీవనం సాగించాలన్నదే నా ఆకాంక్ష. అందుకు మరింత కృషి చేస్తాను.

పోతురాజు






ఆసుపత్రి వరండాలో సేదదీరుతున్న రోగులు, చిన్నారికి అరుగుపై వైద్యం.. విసనకర్రతో చిన్నారికి విసురుతున్న దృశ్యం

ఇదేమి చోద్యం..!

- సాలూరు సీహెచ్‌సీలో ఒక బెడ్‌పై ఇద్దరి, ముగ్గురు జ్వర పీడితులు
- గాలి, వెలుతురు లేక అవస్థలు

సాలూరు: పట్టణం, గ్రామాలు అన్నతేడా లేకుండా జ్వరాలు విజృంభిస్తున్నాయి. మూడురోజులుగా రోజుకి 350 మంది వరకు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఓపీ నమోదవుతోంది. 30 పడకల సామర్థ్యం గల ఈ ఆస్పత్రిలో ఒక్కో మంచానికి ఇద్దరు చొప్పున 60 మంది ఉంటున్నారు. ఇవి చాలక అరుగులు, బెంచీలపై మరో ముగ్గురు రోగులు వైద్యం పొందుతున్న దయనీయ పరిస్థితి నెలకొంది. పిల్లలు, పెద్దలు అన్న తేడాలేకుండా జ్వరాలతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. పట్టణంలోని పెదహరిజన పేట, కుమ్మరివీధి, కోటవీధి, మజ్జులపేట, మండలంలో నెలిపర్తి గ్రామం నుం చి ఎక్కువ సంఖ్యలో రోగులు ప్రభుత్వాసుపత్రిలో చేరారు. నెలిపర్తిలో ప్రతి ఇంట్లో ఒకరు చొప్పున జ్వరంతో బాధపడుతున్నారు. ఆ గ్రామానికి చెందిన బి. కీర్తన, వినయ్‌కుమార్, జ్యోత్స్న, కరుణ్‌కుమార్, స్వాతి, పి. కృష్ణవేణి, తేజ, ఎల్. అశోక్, ఆర్‌సీఎం స్కూల్ నుంచి అనిత, అనూరాధ, పెద్దవీధి నుంచి జి.గౌరి, కోటవీధి ఎల్. రమ్య, చిన్నవీధికి చెందిన ఎన్. సన్యాసమ్మ, ప్రమీల తదితరులు చికిత్స పొందుతున్నవారిలో ఉన్నారు. బెడ్‌లు చాలక తప్పనిసరి పరిస్థితిలో ఒకే మంచంపై ఇద్దరు రోగులు పడుకుంటున్నారు. ఉన్న వసతుల మేరకు పూర్తిస్థాయిలో వైద్యమందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.

ఫ్యాన్లు లేవు.. లైట్లు వెలగవు..

స్థానిక ఆసుపత్రిలోని రోగులకు గాలి, వెలుతురు కూడా కరువైంది. వార్డులలో ఫ్యాన్లు, లైట్లు పనిచేయడం లేదు. దాంతో రోగులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం.

అమలుకాని అధికారుల హామీలు

ఆస్పత్రి అవసరానికి తగిన మంచాలు లేవు. పూర్తిస్థాయిలో సిబ్బంది లేరు. ఫలితంగా రోగుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. జిల్లా వైద్యాధికారులు మాత్రం ఎప్పటికప్పుడు సందర్శించి ఆస్పత్రి సామర్థ్యం పెంచుతాం, సిబ్బంది కొరత తీరుస్తామని చెప్పటమే తప్ప ఈ మూడేళ్లలో ఒక్క సమస్య పరిష్కరించకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఇన్ని లోపాల మధ్య ఆస్పత్రికి వచ్చిన రోగులు తప్పనిసరి స్థితిలో ఊసూరుమంటూ వైద్యం పొందుతున్నారు.

త్రుటిలో తప్పిన పెనుప్రమాదం

- ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొన్న లారీ
- డ్రైవర్ నిర్లక్ష్యం

శృంగవరపుకోట రూరల్: మండలంలోని కొత్తూరు క్వారీలకు వెళ్లే రహదారిలో ఉన్న రైల్వే గేటు వద్ద పెనుప్రమాదం తప్పింది. బుధవారం మధ్యాహ్నం కొత్తూరు-మల్లిపూడి రోడ్డు పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌కు సంబంధించిన లారీని డ్రైవర్ రైల్వేగేటు వద్ద గేరులో ఆపి భోజనానికి వెళ్లిపోయాడు. డ్రైవర్ వెళ్లిన నిమిషాల వ్యవధిలో లారీ ఒక్కసారిగా వెనక్కి మళ్లింది. కొంత దూరం వెళ్లి మలుపులో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొని లారీ బోల్తాపడింది. అక్కడున్న సింగిల్‌పేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌తోవున్న స్తంభం ముక్కలయ్యాయి. వైర్లుతెగిపడ్డాయి. అయితే, ఈ సమయంలో ఎటువంటి రాకపోకలు లేకపోవడంతో ప్రాణపాయం తప్పింది. స్తంభం విరిగిపోవడంతో వెంకటరమణపేట గ్రామానికి విద్యుత్‌సరపరా నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న వెంటనే ట్రాన్స్‌కో ఏఈ సురేష్‌కుమార్, లైన్‌మెన్ అనిల్ సంఘటనా స్థలానికి చేరుకుని తాత్కాలికంగా విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. ఒక చిన్నపాటినిర్లక్ష్యం ఇంత ప్రమాదానికి కారణమైందని స్థానికులు ఆందోళన వ్యక్తంచేశారు.


బోల్తాపడిన లారీ

జ్వర పీడితులను ఆదుకోవాలి

- వ్యవసాయ, గిరిజన సంఘాల నేతలు

మెంటాడ: గ్రామాల్లో జ్వరాలతో బాధపడుతున్న రోగులు, వర్షాలతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాకోటి హరికృష్ణవేణి, జిల్లా సహాయ కార్యదర్శి రాములు, గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. సోములు డిమాండ్ చేశారు. బుధవారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడారు. మండలంలోని ఆంధ్ర, లోతుగెడ్డ, జీటీ పేట (పనుకువానివలస), గుర్ల, కొండలింగాలవలస తదితర గిరిజన గ్రామాల్లో విషజ్వరాలు సోకి బాధపడుతున్నారన్నారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గుర్లగెడ్డ, చంపావతి నదుల ఆవల ఉన్న పేదలకు నిత్యావసర సరుకుల అందక పస్తులుంటున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి వారికి తక్షణ సహాయం కింద 50 కేజీలు బియ్యం, పప్పులు అందజేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలోనూ దోమల నివారణ చర్యలకు చర్యలు తీసుకోవాలని కోరారు. బోరుబావులు, రక్షిత నీటి పథకాల ట్యాంకులలో క్లోరినేషన్ జరపాలని కోరారు. యుద్ధప్రాతిపదికన వైద్య సేవలందిస్తుండటంపై వారు వైద్యులను అభినందించార. ఆంధ్రను మలేరియా జోన్ గా ప్రకటించకపోవడం అన్యాయమన్నారు.

కుక్క దాడిలో బాలికకు గాయాలు



పార్వతీపురం టౌన్ : స్థానిక రాయగడ రోడ్డు తూర్పువీధికి చెందిన నాలుగేళ్ల బాలిక యడ్ల తుషిత బుధవారం కుక్క దాడిలో తీవ్రంగా తీవ్రపడింది. కుడి చేయిపై గాయం కావడంతో ఆమెను కుటుంబ సభ్యులు ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్సనందిస్తున్నారు. వారం రోజులుగా కుక్కల దాడిలో గాయాల పాలైన వారి సంఖ్య ఐదుకుచేరింది. మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కలను నివారించాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

గాయపడిన బాలిక తుషిత

చిల్లంగి పేరిట ఇద్దరిపై దాడి

పార్వతీపురం టౌన్: చిల్లంగి ఉందన్న నెపంతో చేసిన దాడిలో ఇద్దరికి గా యాలయ్యాయి. క్షతగాత్రుల బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొమరాడ మండలం విక్రమపురం పంచాయతీ డంగభద్ర చెందిన హిమరిక ఉర్మిళ, హిమరిక భాస్కరరావులపై అదే గ్రామానికి చెందిన హిమరిక రామారావు, గౌరమ్మ కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. వీరికి ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఔట్‌పోస్టు పోలీసులు వివరాలు సేకరించారు.


చికిత్స పొందుతున్న ఉర్మిళ, భాస్కరరావు

రూ. 85 వేల విలువైన ఖైనీ స్వాధీనం

రామభద్రపురం: సాలూరు నుంచి మెంటాడ మండలం పోరాంనకు తరలిస్తున్న సుమారు రూ. 85 వేల విలువైన ఖైనీ బస్తాలను ఎస్‌ఐ డీడీనాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పొట్ట గున్నేశ్వరరావు, నడిపిల్లి శ్రీనివాసరావును అదుపులోకి తీసుకున్నారు. రామభద్రపురం జాతీయ రహదారి మీదుగా ఆటోలో ఎస్‌ఆర్ కాలనీ మీదుగా అక్రమంగా ఖైనీ బస్తాలను తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడిచేసి నిందితులను పట్టుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. హెచ్‌సీ శ్రీనివాసరావు, బీవీ రమణ పాల్గొన్నారు.


స్వాధీనం చేసుకున్న ఖైనీ బస్తాలతో నిందితులు

విద్యార్థినులకు తట్టు, పొంగు టీకాలు

పార్వతీపురం టౌన్: స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో పాఠశాల విద్యా ర్థులకు తట్టు, పొంగు వ్యాధులు రాకుండా టీకాలు వేశారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి ఆసుపత్రిలోని పీపీ యూనిట్ విభాగం వద్ద విద్యార్థినులకు టీకాలు వేశారు. ప్రాణాంతకమైన తట్టు, పొంగు వ్యాధుల నివారణకు ప్రచారం నిర్వహించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.నాగభూషణరావు కోరారు.


టీకాలు వేసుకొనేందుకు వేచి ఉన్న విద్యార్థినులు

ఎక్కడి వాహనాలు అక్కడే


రాజీవ్ మార్గ్‌లో నిలిచిపోయిన వాహనాలు

పార్వతీపురం టౌన్: పట్టణంలోని రాజీవ్ మార్గ్‌లోని పాతబస్టాండ్ నుంచి దీప్తి లాడ్జింగ్ వరకు గల రహదారిలో బుధవారం రాకపోకలు నిలిచిపోయాయి. ఈ మార్గ్‌లో రహదారికి ఆనుకొని నిబంధనలకు విరుద్ధంగా ఆటోలు, కార్లు, వ్యాన్‌లు నిలిపి వేయడంతో భారీ వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి. ఉదయం 10 గంటల సమయంలో రహదారికి ఇరువైపులా వాహనాలు ఎక్కడవక్కడ ఆగిపోయాయి. స్థానికులు చొరవ తీసుకొని రహదారికి ఆనుకొని ఉన్న వాహనాలను తీయించారు. దీంతో వాహనాల రాకపోకలు సాగాయి. వారంలో మంగళ, బుధ, గురువారాల్లో రాజీవ్ మార్గ్‌లో వ్యాపార సముదాయాల ముందు ఎవరికి ఇష్టం వచ్చినట్టు వాహనాలు నిలుపుదల చేయడంతో భారీ వాహనాలతో పాటు పాదచారులకు ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

యాగాలతో లోకశాంతి

● బ్రహ్మశ్రీ వేమకోటి శివప్రసాద్‌శర్మ

పార్వతీపురం టౌన్: యాగాదులతో లోకశాంతి కలుగుతుందని శ్రీసర్వమంగళాదేవి పీఠాధిపతి మురపాక కాళిదాసుశర్మ అన్నారు. బుధవారం పట్టణంలో దుర్గగుడివీధిలో హోమ సహస్ర చండీయాగంలో భాగంగా అమ్మవారికి పూజలు నిర్వహించారు. యజ్ఞకర్త మలిచేటి రాజీవ్‌రెడ్డితో హోమ సహస్ర చండీయాగాన్ని చేయించారు. అమ్మవారి అభిషేకాలు, చండీ సప్తసతీ పారాయణాలు, సూర్యనమస్కారాలు, మన్యు సూక్త, సుదర్శన పారాయణాలు, చండీ హోమాల్లో ఆయన పాల్గొన్నారు. సాయంత్రం రుత్విలకు వేదమంత్రాల మధ్య అమ్మవారికి చండీ హోమాలు, సహస్ర లింగార్చన శతరుద్రీయం, రుద్ర, సుదర్శన హోమాలు, అష్టదిగ్భలి, నీరాజమంత్ర పుష్పాలు వంటి కార్యక్రమాలను నిర్వహించారు.


పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న శివప్రసాద్‌శర్మ, కాళిదాసుశర్మ

కల్యాణం.. కమనీయం

పార్వతీపురం టౌన్: పట్టణంలోని వేణుగోపాల్ థియేటర్ సమీపంలోని ప్రధాన రహదారికి ఆనుకొని గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీత్రిమూర్తి త్రిశక్తి సహిత మహా కైలాస గహ్వర ప్రమద గణపతి ఉత్సవ మందిరం వద్ద బుధవారం సిద్ధి, బుద్ధి సహిత వరసిద్ధి వినాయక కల్యాణం రుత్వికుల వేదమంత్రాల మధ్య వైభోపేతంగా నిర్వహించారు. ఉత్సవ నిర్వహణ దాత, రైల్వేబోర్డు మెంబర్ ద్వారపురెడ్డి శ్రీనివాసరావుతో పాటు గణేష్ యూత్ కమిటీ సభ్యులు కల్యాణంలో పాల్గొన్నారు. రుత్వికులు ఉమాకాంత్‌శర్మ ముందుగా సిద్ధి, బుద్ధితో పాటు వినాయకునికి పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి ఆధినాయకుని కల్యాణ ఘట్టం ప్రారంభమయ్యింది. అనంతరం కమిటీసభ్యులు,శ్రీనివాసరావులు పూజలో పాల్గొన్నారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.


వినాయకుని కల్యాణం చేస్తున్న దృశ్యం

ఆధ్యాత్మిక మార్గమే శరణ్యం

పార్వతీపురం టౌన్: మానవ జీవితాన్ని ప్రశాంతంగా గడపాలంటే ఆధ్యాత్మిక మార్గమే శరణ్యమని చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని 19వ వార్డు గౌడువీధిలో గణేష్ నిమజ్జనాన్ని పురష్కరించుకొని యువజన సంఘ సభ్యులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కోర్కేలు తీర్చే లక్ష్మీ గణపతిని ఆరాధించిన వారికి సకల సుఖాలు కలుగుతాయన్నారు.


పూజల్లో పాల్గొన్న భక్తులు

కష్టపడితే విజయం తథ్యం

పార్వతీపురం టౌన్: పోటీ పరీక్షలకు సిద్ధమైయ్యే యువతి, యువకులు కష్టపడితే విజయం తథ్యమని చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి అన్నారు. బుధవారం స్థానిక చర్చివీధిలోని మున్సిపల్ గ్రంథాలయంలో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3తో పాటు ఆర్‌ఆర్‌బీ, బ్యాంకు తదితర పోటీ పరీక్షలకు వెళ్లే యువతీ యువకులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువత పక్కా ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. భవిష్యత్‌లో మున్సిపల్ గ్రంథాలయంలో మరిన్ని పోటీ పరీక్షలకు పుస్తకాలు అందుబాటులో ఉంచనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణ, కౌన్సిలర్లు. జన్మభూమి కమిటీ సభ్యులు, మేనేజర్ అప్పలరాజు పాల్గొన్నారు.


పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

శ్రీనివాసుడి నామస్మరణతో పునీతులు కావచ్చు

● వాగ్గేయ వరదాయని కీర్తనల పుస్తకావిష్కరణ సభలో కాళిదాసుశర్మ

పార్వతీపురం టౌన్: కలియుగ దైవం శ్రీనివాసుని నామస్మరణతో మనమంతా పునీతులం కావచ్చని శ్రీసర్వమంగళాదేవి పీఠాధిపతి మురపాక కాళిదాసుశర్మ అన్నారు. బుధవారం స్థానిక వేంకటేశ్వర కళా మందిర్‌లో గాయత్రి, వాసవీ విద్యా సం స్థల కరస్పాండెంట్ పీవీ మణికుమార్ ముద్రించిన అన్నమయ్య వాగ్గేయ వర దాయని 505 కీర్తనల పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ కలియుగంలో వేంకటేశ్వర స్వామి కంటే మరొక దైవం లేదని బ్రహ్మండ పురాణంలో చెప్పబడిందన్నారు. కలియుగంలో ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపించేందుకు సాక్షత్తు వైకుంఠం నుంచి మహావిష్టువు దిగి వచ్చిన మనల్ని పునీతుల్ని చేసాడన్నారు. శ్రీనివాసుడ్ని స్తుతించడంలో అన్నమయ్యను మించిన వాగ్గేయ కారుడు లేడన్నారు. బ్రహ్మ మొక్కటే.. పరబ్రహ్మ మొక్కటే అన్న గొప్ప శ్రీనివాసుని భక్తుడు అన్నమయ్య అన్నారు. తిరుమల తిరుపతి వెంకన్న నామస్మరణ వింటే భక్తి పరవళ్ల తొక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రియ థాట్రాజ్, వాసవీ కళాశాల ప్రిన్సిపాల్ శర్మ పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కాళిదాసు శర్మ, మణికుమార్

ఇళ్ల పట్టాలు ఇవ్వండి

గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్‌పేట గ్రామాల్లోని పేద గిరిజనులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆదివాసీ చైతన్య సేవా సంస్థ ఆధ్వర్యంలో గిరిజనులు బుధవారం స్థానిక తహసీల్దార్ రమణ, ఎస్‌డీసీ కార్యాలయ డీటీ అప్పలరాజులకు వినతిపత్రాలు అందించారు. గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్‌పేట గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు, ఖాళీ స్థలాలు ఉన్నాయని, ఈ స్థలాలను పేద గిరిజనులకు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ చైతన్య సేవా సంస్థ నాయకులు ఆరిక సూర్యనారాయణ, త్రినాథ్, నిమ్మక ఎల్లారావు, గిరిజనులు పాల్గొన్నారు.

సామాజిక సేవకు ముందుకు రావాలి

పార్వతీపురం టౌన్: సామాజిక సేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రైల్వే బోర్డు మెంబర్ ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలోని బెలగాం బూరాడవీధిలో రైతు యువజన సంఘం ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా గుర్తుంచుకొని దాతలు ముందుకు రావాలన్నారు. గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వినాయకుని లడ్డూ వేలం ఉంటుందని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న యువజన సంఘ సభ్యులు

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బుధవారం వరకు బుక్ చేసుకున్న కొమరాడ మండలం, గుమ్మలక్ష్మీపురం మండలం, పార్వతీపురం మండలం బాలగొడబ, పట్టణ వినియోగదారులకు గురువారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయదలచిన వారు 9666023456 నెంర్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాల కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్‌లైన్ 08963- 221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్-- పైసావసూల్
పద్మశ్రీ -------- జయ జానకీ నాయక
సౌందర్య ------ నేనే రాజు నేనే మంత్రి

నిండుకుండల్లా సాగునీటి ప్రాజెక్టులు

పార్వతీపురం: పార్వతీపురం డివిజన్ పరిధిలో వట్టిగెడ్డ, పెద్దగెడ్డ, వెంగళరాయసాగర్ ప్రాజెక్టులు నిండుకుండల్లా నీటితో కళకళలాడు తున్నాయి. వీఆర్‌ఎస్ ప్రాజెక్టు పూర్తి లెవెల్ 161 మీటర్లు కాగా ప్రస్తుతం 156.79 మీటర్లు నిల్వ ఉంది. జియ్యమ్మవలస మండలంలోని వట్టిగెడ్డ రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 121.62 మీటర్లు కాగా 121.18 మీటర్ల నీరు నిల్వ ఉంది. దీని పరిధిలో 16,682 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీ రందించే లక్ష్యంగా అధికారులు నిర్ణయిం చారు. పాచిపెంట మండలంలో గల పెద్దగెడ్డ రిజర్వాయర్ లెవెల్ 213.80 కాగా, ప్రస్తుతం 206.66 మీటర్లు ఉంది. ఈ రిజర్వాయర్ పరి ధిలో 12 వేల ఎకరాలకు సాగునీరందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.


నిండుకుండలా ఉన్న వట్టిగెడ్డ జలాశయం

ముదురు నారుతో నాట్లు వేస్తే జాగ్రత్తలు పాటించాలి

పెదమరికి (పార్వతీపురం): ముదురు నాట్లు వేసే ముందు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పార్వతీపురం సహాయ వ్యవసాయ సంచాలకులు కె.తిరుపతిరావు అన్నారు. బుధవారం పెదమరికిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో ఎరువుల వినియోగంలో రైతులకు మెలకువలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.సత్యవతి, ఉప సర్పంచ్ సోమశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ


కృష్ణపల్లిలో వినాయకుడు,అన్నదానంలో పాల్గొన్న భక్తులు

కృష్ణపల్లిలో అన్నసమారాధన

కృష్ణపల్లి (పార్వతీపురం): కృష్ణపల్లిలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా అన్నదానం నిర్వహించారు. గణేష్ యూత్ ఆధ్వర్యంలో పెద్దవీధిలో ప్రతిష్టించిన వినాయకుని విగ్రహం వద్ద పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలి

• ఎమ్మెల్యే చిరంజీవులు

సీతానగరం: నియోజకవర్గ పరిధిలోని ప్రతి పంచాయతీలో డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు తెలిపారు. బుధవారం పెదబోగిలి పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ఘన, వ్యర్థ పదార్థాల కేంద్రం(చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం)లో శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. పంచాయతీ సర్పంచ్ కృష్ణవేణి అధ్యక్షతన ఏర్పాటైన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీలో డంపింగ్‌యార్డుకు రూ. 4 లక్షలు ఉపాధి హామీ నిధులు వినియోగించుకోవచ్చని తెలిపారు. గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సకాలంలో ఎన్‌టీఆర్ గృహాల లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. డీపీవో సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో 921 గ్రామపంచాయతీలు స్వచ్ఛ గ్రామాలగా తీర్చిదిద్దనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం, సీతానగరం మండలాల ఎంపీపీలు రామలక్ష్మి, శ్రీరాములు, హరిప్రియ థాట్రాజ్, సీతానగరం ఆనకట్ట సాగునీటి సంఘం అధ్యక్షుడు వెంకటప్పలనాయుడు, ఎంపీడీవోలు శంకరరావు, కృష్ణారావు, ఏపీవోలు హరినాథ్, నాగలక్ష్మి, ఈవోపీఆర్‌డీలు పార్థసారధి, రాధాకృష్ణ, టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరంజీవులు

యాజమాన్య పద్ధతులతో దిగుబడులు

కాశాపేట (సీతానగరం): వరిసాగులో యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ నిపుణులు జయలక్ష్మి తెలిపారు. బుధవారం చినబోగిలి, కాశాపేట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో వరి పొలాలను పరిశీలించారు. నత్రజని, భాస్వరం, ఎరువులను వ్యవసాయాధికారుల సూచనల మేరకు మాత్రమే వేయాలన్నారు. కార్యక్రమంలో ఏవో ఉమామహేశ్వరనాయుడు, ఏఈవోలు, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించండి

కొమరాడ: సంఘాలు ద్వారా మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని వెలుగు ఏపీఎం ఈదుబిల్లి వెంకటకిశోర్ అన్నారు. బుధవారం మహిళా సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి తీసుకుంటున్న స్త్రీనిధి, టీఎస్పీ రుణాలు లబ్ధిదారులు సకాలంలో చెల్లిస్తే రాయితీలు పొందే అవకాశంఉందని అన్నారు. డెయిరీల ఏర్పాటుకు ముందుకు వస్తే స్త్రీనిధి ద్వారా రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. గ్రామాల్లో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన చెప్పారు.


మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న ఏపీఎం

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

పెదపెంకి (బలిజిపేట): పెదపెంకి జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను మానవ సేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం రామారావు అధ్యక్షతన సన్మాన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు ఈర్ల సంజీవనాయుడు మాట్లాడుతూ ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడం బాధగా ఉందన్నారు. పాఠశాల నుంచి బదిలీ అయిన 9 మందిని సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆలీ, గణపతి, పరమేశ్వర్ పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సత్కరిస్తున్న మానవసేవా ఫౌండేషన్ సభ్యులు

ఉపాధి హామీ రికార్డుల పరిశీలన

బలిజిపేట: ఉపాధి హామీ పథకానికి సంబంధించిన రికార్డులను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పరిశీలించారు. త్వరలో కేంద్ర బృందం రానున్న నేపథ్యంలో ఏడు రకాల రికార్డులను డుమా కార్యాలయం సూపరింటెండెంట్ శివప్రసాద్ పరిశీలించారు. 24 పంచాయతీలకు సంబంధించిన రికార్డులను మూడు రోజుల పాటు ఆయన పరిశీలించనున్నారు. క్షేత్ర సహాయకులు 2015 నుంచి నిర్వహిస్తున్న సమావేశ రికార్డులు, పని డిమాండ్, ఎసెట్స్ గ్రామసభలతో పాటు వివిధ రికార్డులను చూస్తారు. ఈయన వెంట ఏపీవో ఈశ్వరమ్మ ఉన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

మాజీ ఎంపీపీ తల్లిదండ్రులకు పింఛన్లు

• నకిలీ ఆధార్, రేషన్ కార్డులతో నిర్వాకం: ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

కురుపాం: పేదలకు ఇవ్వవలసిన వృద్ధాప్య పింఛను తెలుగుదేశం నాయకులు వారి తల్లిదండ్రుల పేరుతో తీసుకోవడంపై ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ఎంపీడీవో జి.పైడితల్లిని నిలదీశారు. మాజీ ఎంపీపీ గుంటముక్కల రమణమూర్తి తల్లిదండ్రులు చినబాబు, పద్మావతి శ్రీకాకుళం జిల్లాలో నివాసం ఉంటున్నారు. వారికి కురుపాం పంచాయతీలో ఎన్నో ఏళ్లుగా పింఛన్ ఇవ్వడంపై ఎమ్మెల్యే ఆరా తీశారు. నకిలీ రేషన్ నెంబరు, ఆధార్ కార్డులు పెట్టి పింఛన్ ఇవ్వడంపై మండిపడ్డారు. తెలుగుదేశం నాయకులు ఇలా పింఛన్ తీసుకోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలకు బయోమెట్రిక్ కావడం లేదని తిప్పుతున్న అధికారులు తెలుగుదేశం నాయకుల తల్లిదండ్రులు లేకుండా పింఛన్ పొందడం విడ్డూరంగా ఉందని అన్నారు. నీతి వాక్యాలు చెప్పే టీడీపీ నాయకుల దీనికి ఏం సమాధానం చెబుతారని ఆమె అన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శెట్టి పద్మావతి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎంపీడీవోను నిలదీస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ప్రభుత్వ సాయం

జోగింపేట (సీతానగరం): జోగింపేటకి చెందిన పొట్నూరు ఆదిత్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 25 వేల చెక్కును ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు బుధవారం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ నిరుపేదలైన రోగులకు ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. నియోజకవర్గ పరిధిలో చాలా మందికి ప్రభుత్వ సాయం అందజేసినట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల వేతనాలు పెంచండి ధర్నాకు సన్నద్ధం

పార్వతీపురం టౌన్: గ్రామ రెవెన్యూ సహాయకులకు వెంటనే వేతనాలు పెంచాలని ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘ డివిజన్ అధ్యక్షుడు ఎం.ఆదినారాయణ, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జి.వెంకటరమణలు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో వచ్చే నెల 3న చలో విజయవాడ, 4న అమరావతి వద్ద ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లో వీఆర్‌ఏలకు న్యాయం చేస్తే, ఇక్కడ మాత్రం అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 10వ పీఆర్‌సీని అమలు చేసి డీఏ రూ. 500 ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.నిర్మల, డి.రాజు పాల్గొన్నారు.


కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు,

ఉద్యోగ నిర్వహణలో గాంధీ ఆదర్శం:ఎమ్మెల్యే చిరంజీవులు

పార్వతీపురం టౌన్: ఉద్యోగ నిర్వహణలో ప్రతి ఒక్కరికీ గాంధీ ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. బుధవారం స్థానిక లయన్స్ కల్యాణ మంటపంలో గుచ్చిమి ఏపీజీవీబీ మేనేజర్‌గా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన సవరపు గాంధీ సన్మాన సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యం నుంచి గాంధీతో సంబంధాలు ఉన్నాయన్నారు. గాంధీ సర్వీసులో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ సిబ్బంది, ఆసు పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దొగ్గ మోహన్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


గాంధీ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే చిరంజీవులు

రైతుబాజార్‌లో కూరల ధరలు

కిలో ఒక్కంటికి

టామాటాదేశవాళీ	రూ.43
వంకాయలు	రూ.26
బెండకాయలు	రూ.23
బీరకాయలు	రూ.22
దొండకాయలు	రూ.17
పొడవుచిక్కుడు	రూ.13/ 16
గోరు చిక్కుడు	రూ. 26
కేబిజి బుట్ట	రూ.20
నక్కదోశ	రూ. 26
కీరదోశ	రూ. 20
కంద	రూ. 20
చేమ	రూ. 26
పొట్ల కాయ	రూ.7
ముల్లంగి	రూ. 18
కేరెట్	రూ. 37
బీట్ రూట్	రూ. 34
ఫ్రెంచ్ బీన్స్	రూ. 64
క్యాప్సి కమ్	రూ. 58
పొటల్స్	రూ.32
ఆగాకర కాయలు	రూ. 65/90
ఉల్లిపాయలు	రూ. 24
బంగళాదుంపలు	రూ.11
అల్లం	రూ. 50/55
వెల్లుల్లి	రూ. 40/45
పచ్చిమిర్చి	రూ.36/40
మునగకాడ(ఒకటి)	రూ.5
కాకర కాయ(ఒకటి)	రూ.8
అరటికాయ (ఒకటి)	రూ.5
ఆకుకూరలు	రూ.8

ఒడిశా

నేడు స్థానిక స్వపరిపాలన దినోత్సవం

పర్లాకిమిడి: పట్టణంలో స్థానిక స్వపరిపాలన దినోత్సవం పురస్కరించుకొని గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ జంక్షన్‌లో వాహనాలు నిలిపే ప్రాంగణాన్ని చైర్మన్ లలిత ప్రారంభించనున్నారు. దీంతో పాటు వివిధ కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు పురపాలక కార్యాలయంలో పతాకాన్ని ఎగురవేయనున్నారు.



చైనా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

పర్లాకిమిడిలో చైనా దిష్టిబొమ్మ దహనం

పర్లాకిమిడి: పర్లాకిమిడిలో బీజేపీ, ఆర్ఎస్ ఎస్, విశ్వహిందూపరిషత్ కార్యకర్తలతో సహా పలు సంఘాలు, విద్యార్థులు చైనాకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మార్కెట్ కూడలి వద్ద చైనా దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం జగన్నాథాల యం వద్ద నిర్వహించిన సమావేశంలో గోపాలరావు, శ్యామ్‌పాణిగ్రాహి మాట్లాడుతూ చైనా వస్తువులను నిషేధిస్తే ఆర్థికంగా దెబ్బతీయవచ్చని తెలిపారు.

3న ఒంకోపూజ

పర్లాకిమిడి:పర్లాకిమిడి రాజుల ముఖ్య దైవం లక్ష్మీదేవి విగ్రహాన్ని రాజకోట నుంచి బయటకు తీసుకొచ్చి రామస్వామి ఆలయంలో బుధవారం భక్తుల సందర్శనార్థం ఉంచారు.తిరిగి 15 రోజుల అనంతరం తిరిగి కోటలోకి తీసుకువెళ్తామని నిర్వాహకులు తెలిపారు. రాజవంశీయులకు ముఖ్యమైన ఒంకో పూజను సెప్టెంబరు మూడో తేదీన ఒంకో వీధిలో కళ్యాణిగజపతి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు చెప్పారు.



సందర్శనార్థం ఉంచిన లక్ష్మీదేవి విగ్రహం



రాయగడ డీఆర్‌డీఏ సమావేశం మందిరంలో అధికారులతో సమీక్షిస్తున్న కేంద్ర గిరిజనశాఖ మంత్రి జుయల్ ఓరం

వరద బాధితులకు అండగా ఉంటాం

కేంద్రమంత్రి జుయల్‌ఓరం

రాయగడ:వరద బాధితులకు అండగా ఉండి వారిని అన్నివిధాల ఆదుకుంటామని కేంద్ర గిరిజన సంక్షేమశాఖమంత్రి జుయల్‌ఓరం స్పష్టంచేశారు. బుధవారం రాయగడలోని డీఆర్‌డీఏ సమావేశభవనంలో జిల్లా పాలనాధికారి పూనంగుహతాపస్‌కుమార్ అధ్యక్షతన అధికారులతో వరద బాధితుల గురించి సమీక్షించారు. వరదల వల్ల సర్వం కోల్పోయిన బాధితులకు అన్నివిధాలా ఆదుకోవాలని, బీపీ ఎల్ పరిధిలో లేకున్నా ఆహారపదార్థాలు అందజేయాలని తెలి పారు.నదీ పరివాహక ప్రాంతాల్లో నివాసముంటున్నవారు వేరేచోటుకు వెళ్తామంటే వారికి సురక్షితప్రాంతాల్లో నివాసం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

వరద బాధిత ప్రాంతాల్లో పర్యటన

రాయగడజిల్లాను గతనెలలో అతలాకుతలం చేసిన వరద బాధిత ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు. కె.సింగుపురం సమితిలో 156 మంది వరదబాధితులకు ఒక్కొక్కరికి రూ.లక్షాతొమ్మిదివేలు చొప్పున అందజేశారు. పలువురు ఇళ్లకోసం విన్నవించ డంతో అధికారులనుఉద్దేశించారు.అనంతరం జిల్లాలో ఆశ్రమపాఠశాలల్లో వసతులు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అందుకు తగిన నిధులను మంజూరు చేస్తున్నా రాష్ట్రప్రభుత్వం, ఆయాశాఖల అధికారులు సమగ్రంగా ఖర్చుచేయకపోవ డంతో వెనక్కి వెళ్లిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో రాయగడ శాసన సభ్యులు లాల్‌బిహారి హిమిరిక పాల్గొన్నారు.

దవిడిగాం రహదారి బురదమయం

పర్లాకిమిడి:కాశీనగర్ సమితి సీతాపూర్ పంచాయతీ దవిడిగాంలో ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి బురదమయమైంది. చినుకుపడితే రహదారి అధ్వానంగా మారుతుండడంతో అవస్థలుపడుతుండడంతో అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పక్కా రోడ్డు వేయాలని కోరుతున్నారు.



బురదమయమైన దవిడిగాం రహదారి

మహిళ మృతి కేసు దర్యాప్తులో తాత్సారం

● **పోలీస్ స్టేషన్ ముందు మృతురాలి బంధువులు, స్థానికుల ఆందోళన**

నెల్లిమర్ల: నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని అలబాన వీధిలో నాలుగు రోజుల క్రితం జరిగిన మహిళ మృతి సంఘటనపై పోలీసులు దర్యాప్తులో తాత్సారం చేస్తున్నారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ కేసులో ఇంతవరకు నిందితులను అరెస్టు చేయకపోవడంపై మృతురాలి బంధువులు, స్థానికులు పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తున్నారు. మృతురాలు కారుకొండ రాజేశ్వరి హత్యకు గురయిందని ఆమె బంధువులు ఆరోపిస్తున్నారు. పోలీసులు మాత్రం ఆత్మహత్య కోణంలో కేసు నమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. సంఘటన జరిగిన రోజే అత్తను, భర్తను అదుపులోనికి తీసుకున్న పోలీసులు ఇంతవరకు అరెస్టు చేయకపోవడంలో అంతర్యం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. పోలీసుల తీరుపై పలువురు మహిళలు, కుటుంబీకులు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద బుధవారం విజయనగరం-పాలకొండ రహదారిపై రాస్తారోకో చేశారు. దీంతో విషయం తెలుసుకున్న విజయనగరం డీఎస్పీ ఏవీ రమణ, సీఐ డి.లక్ష్మణరావు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ వారు శాంతించలేదు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, పోస్టుమార్టం నివేదిక వెల్లడయిన తర్వాత చర్యలు తీసుకుంటామని తెల్పి చెప్పారు. ఇప్పటికే సెక్షన్ 498, 306 కేసులను నమోదు చేసినట్టు ఆయన వివరించారు.

పోలీసుల తీరు దారుణం:

పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన ఆందోళన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు టి.జీవ పాల్గొన్నారు. మృతురాలి బంధువులకు సంఘీభావం తెలిపారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు.



రాస్తారోకో చేస్తున్న మృతురాలి బంధువులు, స్థానికులు

నిందితులపై చర్యలు తప్పవు:

కారుకొండ రాజేశ్వరి మృతి సంఘటనకు సంబంధించి నిందితులను వదిలి పెట్టేది లేదని డీఎస్పీ ఏవీ రమణ స్పష్టం చేశారు. రాజేశ్వరి మృతి సంఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని ఆయన తెలిపారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత వాస్తవాలు తెలిసే అవకాశం ఉందని అన్నారు.

'మినరల్స్' దరఖాస్తులను పరిష్కరించండి: కలెక్టర్

విజయనగరం కలెక్టరేట్: జిల్లాలో గత నెల రోజుల వ్యవధిలో 18కొత్త పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులు మంజూరుచేస్తూ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. రూ.339 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఈ పరిశ్రమల ద్వారా 489 మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు కలగనున్నాయి. జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. పరిశ్రమల ఏర్పాటు కోసం వచ్చిన దరఖాస్తుల్లో పెండింగ్‌లో ఉన్న 5 దరఖాస్తులు ఏయే కారణాలతో అనుమతులు ఇవ్వ లేదో తెలుసుకున్నారు. ఏకగవాక్ష విధానంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులు 21 రోజుల్లో మంజూరు చేయాలని ఆయా దరఖాస్తులు పూర్తి సమాచారంతో లేనట్లయితే వాటిని తిరస్కరించాలని స్పష్టం చేశారు. జిల్లాలో మినరల్స్ లైసెన్స్‌లకోసం వచ్చిన దరఖాస్తులన్నింటినీ వారం రోజులలోగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాజాపులోవ నుంచి విజయనగరం పట్టణం వరకు ఉన్న జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న లేఅవుట్లకు ఉడా ఆధ్వర్యంలో ఏ విధంగా అనుమతులు ఇచ్చారని ఉడా ప్రణాళిక విభాగం అధికారులను ప్రశ్నించారు. ఉడా ఆధ్వర్యంలో జాతీయ రహదారులు రాష్ట్ర రహదారులు వెంబడి అనుమతులు మంజూరు చేసిన లేఅవుట్ల వివరాలు జిల్లాల్లో అనుమతులు లేకుండా వెలసిన లేఅవుట్ల వివరాలను అందజేయాలని ఉడా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పాలిటెక్నిక్ కళాశాలల్లో చదువుతున్న ఆఖరు సంవత్సరం విద్యార్థులకు జిల్లాలోని వివిధ పరిశ్రమలు ఇతర సంస్థల్లో ప్రాక్టికల్ శిక్షణ పొందే అవకాశం కల్పిస్తామన్నారు. సమావేశంలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఉదయభాస్కర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ యతిరాజులు, ఆర్డీవోలు శ్రీనివాసమూర్తి, సుదర్శనదొర, జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణ, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సుదర్శనం, తహసీల్దార్లు పాల్గొన్నారు.

మురళీకృష్ణ హత్య కేసులో వీడని మిస్టరీ

పార్వతీపురం: పార్వతీపురం పట్టణంలో సంచలనం సృష్టించిన వ్యాపారి పట్నాన మురళీకృష్ణ హత్య కేసులో మిస్టరీ నేటికీ వీడలేదు. ఆర్థిక లావాదేవీలే మురళీకృష్ణ హత్యకు కారణమని ఎస్పీ పాలరాజు హత్య జరిగిన మరుసటి రోజున ప్రకటించారు. దీనికి సంబంధించి మురళీకృష్ణ వ్యాపార భాగస్వాములను అదుపులోకి తీసుకుని ప్రశ్నించినప్పటికీ ఎటువంటి ఫలితం కనిపించలేదు. మురళీకృష్ణ కుటుంబ సభ్యులు కూడా పోలీసుల దర్యాప్తునకు పెద్దగా సహకరించడం లేదని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. పోలీసులు ఈ హత్యకు సంబంధించి దుండగులను పట్టుకొనేందుకు దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

కుల దూషణపై విచారణ

బొండపల్లి: కులదూషణ కేసులో విజయనగరం ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ గురుమూర్తి బుధవారం విచారణ చేపట్టారు. వివరాలివి.. గంట్యాడ మండలం తామరాపల్లికి చెందిన రేగటి సంతోష్ కుమార్ ఆటోలో ఈనెల 21న ఎం.కొత్తవలస మీదుగా జె. గుమడాం గ్రామానికి కళాశాల విద్యార్థులను తరలిస్తున్నారు. బైక్‌పై వెనుక వస్తున్న ఎటూరు అప్పారావు, కొవ్వాడ అప్పలనాయుడులకు తాను దారి ఇవ్వలేదని దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆటో డ్రైవర్ ఫిర్యాదు చేశాడు. మరో ఐదుగురితో దాడి చేసి కులదూషణ చేసినట్లు ఆటో డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎస్.సుదర్శన్ కేసు నమోదు చేశారు. డీఎస్పీ దర్యాప్తు చేశారు. అలాగే, రోళ్లవాకలో ప్రభుత్వ స్థలంలో దళితులు నిర్మించుకున్న గృహాలస్థలంపై తనకు పూర్తి హక్కులు ఉన్నాయని ఓ వ్యక్తి ఫిర్యాదుపై దర్యాప్తు జరిపి విచారణ చేపట్టినట్టు డీఎస్పీ గురుమూర్తి తెలిపారు.

మరుగుదొడ్ల నిర్మాణంలో అక్రమాలపై విచారణ

కొమరాడ: పదివేల మరుగుదొడ్ల నిర్మాణంలో అక్రమాలపై దర్యాప్తు ఫైళ్లు కదులుతున్నాయి. ఇప్పటికే కొమరాడ ఎంపీడీవోను సస్పెండ్ చేశారు. కార్యాలయ సూపరింటెండెంట్ పి.శ్రీనివాసరావుకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించనున్నారు. ఎంపీడీవో ఒక్కరే కాకుండా ఉపాధి హామీ ఏపీవో, ఉలిపిరి, తొడుము సాంకేతిక సహాయకులు, ఇద్దరు క్షేత్ర సహాయకులు, ఉపాధి హామీ ఈసీలపై కూడా వేటు పడనున్నది. వీరికి సంబంధించి తీసుకున్న చర్యలపై కలెక్టర్ గురువారం అధికారికంగా ప్రకటించనున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ, ఎంపీవోపైన చర్యలు తీసుకోవాలని ఎస్ఈకి సూచించినట్లు సమాచారం.

ఊరట..!

● పిడుగుపాటు మృతుల కుటుంబాలకు పరిహారం
● జాతీయ, రాష్ట్ర విపత్తుల స్పందన నిధుల నుంచి రూ.4లక్షలు
● మూగ జీవాలకు రూ.3వేల నుంచి రూ.30 వేలు
● జిల్లాలో 29 కుటుంబాలకు చేకూరనున్న లబ్ధి
● వయస్సును బట్టి చంద్రన్న బీమా కూడా అమలు


జామి మండలం కలగాడలో పిడుగు పడి మృతిచెందిన రైతు, గేదె (ఫైల్)

పిడుగుపాటు బాధిత కుటుంబాలకు ఆర్థిక ఆసరా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. వీరికి పరిహారం ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఒక్కో కుటుంబానికి రూ.4లక్షలు అందివ్వనున్నారు. మూగజీవాలు మరణిస్తే వాటి యజమానులకు రూ.3 వేల నుంచి 30 వేల వరకు మంజూరు చేస్తారు. ప్రభుత్వ ఉత్తర్వులతో జిల్లాలో 29 కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. ఈ మేరకు వీరి వివరాలను వెంటనే తనకు నివేదించాలని కలెక్టర్ .. తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. ఒకట్రెండు రోజుల్లో ఈ పరిహారం బాధిత కుటుంబాలు అందే అవకాశం ఉంది.

(శృంగవరపుకోట)

పిడుగుపాటు మృతుల కుటుంబాలకు ప్రభుత్వ ఆర్థికసాయం లభించనుంది. పోషకుడు మరణించడంతో ఆ కుటుంబాలు వీధిన పడకుండా ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని నిర్ణయించింది. జాతీయ, రాష్ట్ర విపత్తుల స్పందన నిధుల నుంచి బాధిత కుటుంబాలకు రూ.4లక్షల వరకు మంజూరు చేయనున్నారు. జిల్లాలో 2015 నుంచి ఇంతవరకు 29 మంది పిడుగుపాటుకు మృతి చెందినట్టు అధికారులు చెబుతున్నారు. ఈ కుటుంబాలన్నింటికీ లబ్ధి చేకూరనుంది. మూగ జీవాల్లో మేకలు, గొర్రెలకు రూ.3వేలు, గేదెలు, ఆవులు, పోతులు, ఎద్దులకు రూ.30 వేలు నష్టపరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈమేరకు కలెక్టర్ వివేక్‌యాదవ్ బాధితుల వివరాలు పంపించాలని తహసీల్దార్లకు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆ పనిలో తహసీల్దార్లు నిమగ్నమయ్యారు. ఒకట్రెండు రోజుల్లో ప్రజా ప్రతినిధుల ద్వారా బాధిత కుటుంబాలకు డబ్బులు అందేలా కలెక్టర్ చర్యలు చేపడుతున్నారు.

మూడేళ్లుగా గాలిలో కలిసిపోతున్న ప్రాణాలు..

జిల్లాలో మూడేళ్లుగా వర్షాల సమయంలో పిడుగులు అధికంగా పడుతున్నాయి. ఆ సమయంలో పొలాల్లో ఉన్న రైతులు, కూలీల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మూగ జీవాలూ చనిపోతున్నాయి. యజమాని చనిపోవడంతో ఆయా కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ఇదిలా ఉంటే ఉత్తరాంధ్ర జిల్లాలను హుద్‌హుద్ తుఫాన్ అతలాకుతలం చేసిన సంగతి తెలిసిందే. దీని తాకిడికి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఈ విపత్తు తర్వాత బాధిత కుటుంబాలకు కొంతమేర‌కైనా ఉపశమనం కలిగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విపత్తుల స్పందన నిధులు అందించేందుకు జీవో నెంబర్15ను 2015 డిసెంబర్ 4న జారీ చేశాయి. 2015 ఏప్రిల్ 1 నుంచి వర్తించేలా నిర్ణయించారు. మరణానికి రూ.4లక్షలు, అంగవైకల్యాన్ని బట్టి రూ.59,000 నుంచి రూ.2లక్షల వరకు, ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు రూ.4,300 నుంచి రూ.12,700 వరకు, మూగ జీవాలు గొర్రెలు, మేకలు తదితర వాటికి రూ.3వేలు, గేదెలు, ఆవులు, పోతులు, ఎద్దులు వంటి వాటికి రూ.30వేలు ఇవ్వాలని ఉత్తర్వుల్లో పొందుపరిచారు. అయితే ఇంతవరకు ఈ జీవోను అమలు చేయలేదు. దీంతో మూడేళ్లు పిడుగుపాటుకు చాలామంది మృతి చెందుతున్నా నష్టపరిహారం ఇవ్వడం లేదు. జిల్లాలో ఈ నెలలో ఒకేరోజు వ్యవధిలో ఏడుగురు మృతి చెందారు. ఇలా ఈ నెలరోజుల్లో 14 మంది వరకు పిడుగుపాటుకు ప్రాణాలు వదిలారు. దీంతో జిల్లా కలెక్టర్ జాతీయ, రాష్ట్ర విపత్తుల స్పందన నిధుల నుంచి నష్టపరిహారం ఇచ్చేందుకు చర్యలు చేపట్టారు.

లబ్ధి చేకూరనున్న పిడుగుపాటు బాధితుల సంఖ్య

సంవత్సరం	మృతుల సంఖ్య
2015	6
2016	9
2017	14

చంద్రన్న బీమా వర్తింపు..

పిడుగుపాటు మృతుల కుటుంబాలకు చంద్రన్న బీమా పథకం వర్తింపజేయాలని నిర్ణయించారు. 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వరకు రూ.5లక్షలు, 60 ఏళ్ల నుంచి 70 ఏళ్ల రూ.4.25 లక్షలు ఈ బీమా కింద వస్తుంది. ఎల్ఐసీ నుంచి రూ.75వేలు, ఓరియంటల్ బీమా నుంచి రూ.4.25 లక్షలు మంజూరవుతాయి.

లక్షా 18 వేల హెక్టార్లలో వరి నాట్లు

● వ్యవసాయ శాఖ జేడీ లీలావతి

లక్కవరపుకోట: జిల్లాలో ప్రస్తుతం లక్షా 18 వేల హెక్టార్లలో వరి నాట్లు పూర్తయినట్టు వ్యవసాయ శాఖ జేడీ లీలావతి తెలిపారు. బుధవారం ఆమె లక్కవరపుకోట మండలంలోని నర్సిపురంలో విలేఖరులతో మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ పూర్తయ్యేనాటికి ప్రతి రైతుకు పంట రుణం అందేలా చర్యలు చేపట్టినట్టు చెప్పారు. ఈ ఏడాదిలో పంట రుణాలు రూ.1295 కోట్లకు రూ.610 కోట్లు అందజేశామన్నారు. మిగిలిన రైతులకు రుణాలు అందజేసేందుకు సంబంధిత బ్యాంక్ మేనేజర్స్, రెవెన్యూ అధికారులతో చర్చలు జరుపుతున్నట్టు తెలిపారు. ఉభాలకు సమయం మించిపోతే ప్రత్యామ్నాయంగా తేలికపాటి వరి విత్తనాలు అందుబాటులో ఉంచామన్నారు. ఆమె వెంట ఏడీ కె.మహరాజన్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న జేడీ లీలావతి

రేపటి నుంచి స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలు

● 15 రోజుల పాటు నిర్వహణ

సాలూరు: స్వచ్ఛభారత్ - స్వచ్ఛ విద్యాలయం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలు రేపటి నుంచి చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. 15 రోజుల పాటు ఏ ఏ కార్యక్రమాలను చేపట్టాలో పేర్కొంది.

పక్షోత్సవాలు ఇలా..

పక్షోత్సవాల్లో భాగంగా సెప్టెంబరు ఒకటి నుంచి 15వరకు విద్యార్థుల్లో చైతన్యం తెచ్చేలా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జిల్లాలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమాలు జరుగుతాయి.

● పాఠశాలలో జరిపే ప్రతి కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో పెట్టాలి.

● విద్యార్థులకు సురక్షిత, పరిశుభ్రత అలవాట్లు పెంచడం, వారి ప్రవర్తనలో మార్పునకు చర్యలు చేపట్టాలి.

రోజువారీ కార్యక్రమాలు ఇలా..

1న స్వచ్ఛతా శపథ్

స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబరు ఒకటిన స్వచ్ఛతపై విద్యార్థులతో శపథం చేయించనున్నారు. పాఠశాలల్లో, వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటిస్తామని ప్రమాణం చేయించాలి.

2న స్వచ్ఛ అవగాహన

స్కూల్ యాజమాన్య కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలల్లో సమావేశాలు నిర్వహిస్తారు. పరిశుభ్రతపై విద్యార్థులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలి. స్వచ్ఛతపై క్విజ్ పోటీలు నిర్వహించాలి.



3న శుభ్రత, మరమ్మతులు, ప్రణాళిక

పాఠశాలల్లో పారిశుధ్యాన్ని ఉపాధ్యాయులు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలి. చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలు రూపొందించాలి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సహకారంతో శుభ్రపరచాలి.

7న చేతుల పరిశుభ్రత

విద్యార్థులంతా భోజనం చేసేముందు తప్పనిసరిగా చేతులను పరిశుభ్రంగా కడుక్కునేలా అవగాహన కల్పించాలి. ఉపాధ్యాయులు స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులలో చైతన్యం తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలి.

8న పర్సనల్ హైజీన్ డే

పరిశుభ్రత పాటించడంలో విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు విజువల్ ప్రోగ్రామ్‌ను నిర్వహించాలి. పారిశుధ్యంపై రాసిన పుస్తకాలను విద్యార్థులకు అందించాలి. ఆరోగ్యంగా ఉండేలా పలు సూచనలు చేయాలి.

9న పరిశుభ్రతపై అవగాహన

టాయిలెట్స్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి. ప్రత్యేకంగా పాఠశాలల యాజమాన్యాలు వారికి వివరించాలి. నీటి వృథా, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ఉద్యానవనంపై చైతన్యం తీసుకురావాలి.

10న కమ్యూనిటీ అవగాహన

పాఠశాల యాజమాన్యాల ఆధ్వర్యంలో స్వచ్ఛత అభియాన్‌పై పరిసర ప్రాంతాల్లో అవగాహన కల్పించాలి. ర్యాలీలు నిర్వహించాలి. స్వచ్ఛత, పరిశుభ్రంపై నినాదాలు జరపాలి.

14న లేఖల రాత

పాఠశాలల్లో, మూత్రశాలలు, మరుగుదొడ్ల వినియోగంపై ప్రజా ప్రతినిధులు, పాఠశాల యాజమాన్య కమిటీల ఆధ్వర్యంలో లేఖలు రాయించాలి. ఈ లేఖలను డాక్యుమెంట్ చేయించాలి. కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కమిటీ సమావేశాలు నిర్వహిస్తారు.

15న గవర్నమెంట్ డే

స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాల్లో చేపట్టిన కార్యక్రమాలపై ప్రభుత్వం చర్చిస్తుంది.


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ లఠ్కర్

అక్టోబరు 1, 2 తేదీల్లో

విజయనగరం ఉత్సవాలు

● జేసీ లఠ్కర్
● నిర్వహణ కమిటీల ఏర్పాటు

కలెక్టరేట్ : విజయనగరం చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా అక్టోబరు 1, 2 తేదీల్లో ఉత్సవాలు నిర్వహిస్తామని జిల్లా జాయింట్ కలెక్టరు శ్రీకేష లఠ్కర్ తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్‌లో ఈ ఉత్సవాలపై సమావేశం నిర్వహించారు. విజయనగరం, పైడితల్లమ్మ ఉత్సవాలు ఒకేసారి జరగనుండడంతో పట్టణాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. చరిత్ర, సంస్కృతి ప్రాధాన్యం గల భవనాలు, ప్రాంతాలను మరింత సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ఉత్సవాలపై ఇంటర్నెట్‌లో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అయోధ్య మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలు, డ్వాక్రాబజారు, ఫుడ్ ఫెస్టివల్, డాగ్ షో నిర్వహించాలన్నారు. రెండురోజుల పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. సాంస్కృతిక బృందాలు, కళాకారులు, సాహిత్యవేతలు, జానపద సంగీతం, నృత్య రంగాల వారికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తెలుగమ్మాయి, వ్యాసరచన, చిత్రలేఖన, వంటలు, ముగ్గులు, రంగోళి పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా ప్రముఖులను గుర్తించి సత్కరించాలని, దేశ, విదేశాలలో ఉన్న ప్రముఖ వ్యక్తులను జిల్లాకు రప్పించి గౌరవించాలన్నారు. ప్రొటోకాల్ ఏర్పాటు పక్కాగా జరగాలన్నారు. ఇతర ప్రముఖులు, మంత్రులను ఆహ్వానించాలని చెప్పారు. పట్టణంలోని ఏడు వేదికలు ఏర్పాటు చేసి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఉత్సవ జీవితకాల సభ్యులుగా ఎం.శ్రీ రామభద్రరాజు, ఎస్ఎస్ఎస్ఎస్ రాజు, డాక్టరు వీఎస్ ప్రసాద్, బీవీకే విశ్వనాథం, సుధాకర్, పీవీ నర్సింహరాజు, కె.ప్రకాష్, మేకా విశ్వనాథం, కె.మురళీమోహన్‌ను నియమించినట్టు ప్రకటించారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, ఏఎస్పీ ఏవీ రమణ, జేసీ-2 నాగేశ్వరరావు, డీఆర్వో రాజకుమార్, పర్యాటక శాఖ అధికారి అనిత, విజయనగరం, పార్వతీపురం ఆర్డీవోలు శ్రీనివాసమూర్తి, సుదర్శనదొర, వ్యవసాయ, పశు సంవర్థక శాఖ జేడీలు లీలావతి, సింహాచలం, గృహనిర్మాణ శాఖ పీడీ రమణమూర్తి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సునీల్ రాజకుమార్, డ్వామా పీడీ రామచంద్రరావు, డీఎస్‌వో శాంతికుమారి, తదితరులు పాల్గొన్నారు.

వివాదాలు లేకుంటే అనుమతి

ప్రభుత్వ స్థలాల ఆక్రమణల రెగ్యులరైజేషన్‌పై ఉత్తర్వులు

మార్గదర్శకాలను విడుదల చేసిన ప్రభుత్వం

ఆక్రమణ దారుల్లో హర్షాతిరేకాలు

(కొత్తవలస)

అభ్యంతరం లేని ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నవారికి సంబంధించిన స్థలాలను రెగ్యులరైజేషన్ చేసేందుకు మార్గదర్శకాలను విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో నెంబరు 388ను ఈ నెల24న విడుదల చేసింది. అభ్యంతం లేని ప్రభుత్వ స్థలాలను పేదలు, మధ్యతరగతి వారు రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు ఇప్పటికే జీవో నెంబరు 188, 338, 135,299, 341లను విడుదల చేసినప్పటికీ రెగ్యులరైజేషన్ ఏవిధంగా చేసుకోవాలనే విషయమై స్పష్టమైన ఆదేశాలు రాకపోవడంతో ప్రక్రియ ముందుకు సాగలేదు. ఇందుకు సంబంధించి అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాల రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు అవసరమైన మార్గదర్శకాలను విడుదల చేస్తూ తాజాగా జీవో నెంబరు 388ను విడుదల చేయడంతో పేదలు ఆక్రమించిన స్థలాలను రెగ్యులరైజ్ చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

ఎవరు అర్హులు?

1 నుంచి 100 గజాల లోపు అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాన్ని దారిద్ర్యరేఖకు దిగువ నున్న కుటుంబాలు(బీపీఎల్) ఆక్రమించుకుంటే అలాంటి ఆక్రమణలను ఉచితంగా రెగ్యులరైజ్ చేయాలని స్పష్టం చేశారు. అలాగే దారిద్ర్యరేఖకు ఎగువ నున్న కుటుంబాలు (ఏపీఎల్)1 నుంచి 100 గజాల లోపు అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుంటే 2013 నాటి ఆక్రమిత ప్రాంతంలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ బేసిక్ ధర ప్రకారం ఎన్నిగజాలు ఆక్రమిస్తే అన్ని గజాలకు 7.5శాతం చొప్పున రుసుము వసూలు చేసి రెగ్యులరైజ్ చేయాలని పేర్కొన్నారు. అలాగే 101 నుంచి 250 గజాలకుపై బడిన అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాన్ని బీపీఎల్ కుటుంబాలు గాని, ఏపీఎల్ కుటుంబాలు గాని ఆక్రమించుకుని ఉంటే ఆ ప్రాంతానికి చెందిన 2013 నాటి బేసిక్ ధర ఎంత ఉంటే ఆ విలువపై 15 శాతం రుసుము వసూలు చేసి రెగ్యులరైజ్ చేయొచ్చునని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అదే విధంగా 251 నుంచి 500 గజాలలోపు అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాన్ని బీపీఎల్ గాని, ఏపీఎల్ గాని కుటుంబాలు ఆక్రమించుకుని ఉండి ఉంటే 2013కి బేసిక్ ధర ఎంత ఉంటే ఆధరపై 30 శాతం రుసుమును వసూలు చేసి రెగ్యులరైజ్ చేయాలని తెలిపింది. 500 గజాలు దాటిన స్థలాలు ఆక్రమణకు గురై ఉంటే వాటిని తొలగించడం గాని, లేదా వేలం పాటద్వారా పాటదారులకు ఇవ్వడం గాని చేయాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ రెగ్యులరైజేషన్ ప్రక్రియ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన పట్టణ, గ్రామీణప్రాంతాలకు వర్తిస్తుందని ఆదేశాలలో వివరించారు.

ఎప్పటి ఆక్రమణలకు వర్తిస్తుంది?

2014 సంవత్సరం జనవరి ఒకటో తేదీ ముందునాటికి ఆక్రమణ చేసుకున్నవారు మాత్రమే రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు అర్హులని జీవోలో స్పష్టం చేశారు. 2014 జనవరి తరువాత ఆక్రమణలకు పాల్పడితే అనర్హులుగా పేర్కొన్నారు. బీపీఎల్ కుటుంబాల వారు కచ్చితంగా తెలుపు రంగురేషన్ కార్డు కలిగి ఉండాలి. ఒక వేళ కార్డు లేకపోతే తహసీల్దార్ జారీ చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని కచ్చితంగా పొందుపర్చాల్సి. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుమును ప్రభుత్వ ఖజానాకు చలానా రూపేణా నాలుగు వాయిదాల్లో ఆరు నెలల్లోగా చెల్లించాల్సి ఉంటుంది. ఒకే కుటుంబంలో ఒకరికన్నా ఎక్కువమందికి రెగ్యులరైజేషన్ చేసే వీలు లేదు. రెగ్యులరైజేషన్ చేసుకునే వారు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డును పొందుపర్చాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన దరఖాస్తు ఫారం నమూనా కూడా జీవోలోనే ప్రభుత్వం పొందుపరిచింది. వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ అప్రూవల్ చేసిన తరువాత మాత్రమే రెగ్యులరైజేషన్ ప్రక్రియను ప్రారంభించి పూర్తి చేస్తారు.



ఇలాంటి ఆక్రమణలకు క్రమబద్ధీకరణ అవకాశం

నిమజ్జనం.. నింపాలి ఆనందం

● సంబరం...విషాదం కాకూడదు
● చెరువులు, నదుల్లో నిమజ్జనం వేళ జాగ్రత్తలు పాటించండి
● బాణసంచా, మద్యానికి దూరంగా ఉండండి



(గరుగుబిల్లి)

ఆది దేవుడు గణనాథుడి పండుగను అందరం ఘనంగా జరుపుకున్నాం. వివిధ రూపాల్లో బొజ్జ వినాయకుడిని మండపాల్లో కొలువు దీర్చుకున్నాం. మండపాలను విద్యుత్ కాంతులతో తళుక్కుమనే విధంగా అలంకరించుకున్నాం. అందరిలో ఒకటే భక్తి భావం... పెల్లుబికే ఉత్సాహంతో జై బోలో గణేష్ మహరాజ్ అని పిలిచినా, గణపతిబప్పా మోరియా అన్నా అది ఆ గణేషుడి మీద ఉన్న అపారమైన భక్తి, విశ్వాసం మాత్రమే. కానీ భక్తి ప్రతి వ్యక్తిలోను, కుటుంబంలోను ఆనందాన్ని నింపాలి తప్ప విషాదం కాకూడదు. గణపతి నవరాత్రులను నిర్వహించి ఆ తరువాత వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేయడం ఆనవాయితీ. నిమజ్జనం చేయాలంటే గణనాథుని విగ్రహాలను మేళతాళాల నడుమ, భాజా భజంత్రీలతో, యువత కేరింతలు కొడుతూ నృత్యాలు చేస్తూ గ్రామ సమీపంలో ఉన్న చెరువుకో, నదికో సాగనంపి విగ్రహాలను నిమజ్జనం చేస్తుంటారు. కానీ ఇంత వేడుకగా జరిగే వినాయక నిమజ్జనాలు ఎన్నో కుటుంబాలలో విషాదాన్ని నింపుతున్నాయి. ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. దీనికి కారణం ఎవరంటే... మనమే. భక్తి పారవశ్యంతో మునిగి తేలుతూ నిమజ్జన కార్యక్రమాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాటించని కారణంగా చెరువుల్లో, నదుల్లో పడి మృత్యువాత పడుతున్నారు. ప్రతి ఏటా రాష్ట్ర వ్యాప్తంగా వినాయక నిమజ్జనాల్లో ఎన్నో ప్రాంతాల్లో అపశ్రుతులు దొర్లి ఎందరో తమ ప్రాణాలను పోగొట్టుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు పండగ పూటా విషాదాన్ని మిగిల్చి మరిచిపోలేని శోకాన్ని మిగిల్చారు. గత అనుభవనాలను, జరిగిన గుణ పాఠాలను దృష్టిలో పెట్టుకుని అయినా నేటి యువత జాగ్రత్తలు తీసుకుంటున్నారా అంటే ప్రతి ఏటా జిల్లాలో ఇలాంటి మృత్యుకేకలు ఎక్కడో ఒకచోట వినిపిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా వినాయక నిమజ్జనాలలో చేస్తున్న చిన్న చిన్న పొరపాట్లకు విలువైన నిండు ప్రాణాలు బలైపోతున్నాయి. సంబరాల్లో ఉన్నామనే ఆనందమే తప్ప... ప్రమాదం పొంచి ఉందని గ్రహించకపోవడంతో దిద్దుకోలేని తప్పులు జరిగిపోతున్నాయి. ఇప్పటికైనా చైతన్యవంతులవుదాం. భక్తి భావనలో ప్రాణాలను పోగొట్టుకోకుండా జాగ్రత్త పడదాం. పండగ పూటా మనతో పాటు మన కుటుంబ సభ్యులను ఆనందంగా ఉంచుదాం. దీనికంతటికీ మనం చేయాల్సిందల్లా నిమజ్జన కార్యక్రమంలో కొన్ని జాగ్రత్తలు పాటించడమే



వినాయక నిమజ్జనోత్సవంలో కుర్రకారు కేరింతలు

తీసుకోవాల్సిన జాగ్రత్తలివీ...

- మద్యం సేవించి నిమజ్జనంలో పాల్గొవద్దు. దీనివలన మనం ఏం చేస్తున్నామో మనకే తెలియదు. ఘర్షణలు జరిగే అవకాశం ఎక్కువ.
- ఎట్టి పరిస్థితుల్లోనూ బాణసంచా కాల్చకుండా చూడాలి. ఇవి పేలిపోయి ప్రాణాలను పోగొట్టుకున్న వారి జీవితాలు మనకు గుణపాఠం కావాలి.
- విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లే సమయంలో జనం రద్దీ లేకుండా చూడాలి. ముఖ్యంగా చిన్న పిల్లలు జనం మధ్యకు వెళ్లి నృత్యాలు చేసే సాహసం చేయరాదు. తొక్కిసలాటలో ఇరుక్కుపోయే ప్రమాదం ఉంది.
- కిరోసిన్, పెట్రోల్, డీజిల్ వంటి వాటితో ప్రదర్శనలు చేయరాదు. దీనివలన అగ్ని ప్రమాదాలు జరిగి శరీరం కాలిపోయే అవకాశం ఉంది.
- అనధికార విద్యుత్ వాడరాదు. విద్యుత్‌ను వాడాల్సి వచ్చినా తీగలు నాణ్యమైనవై ఉండాలి. ఎక్కడా లీకులు లేకుండా జాగ్రత్త పడాలి.
- నిమజ్జనం ప్రారంభమైనప్పటి నుంచి ముగిసే వరకు కమిటీ సభ్యులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలి. ఎలాంటి గొడవలు, తొక్కిసలాటలు జరగకుండా చూడాలి.
- వీలైనంత వరకు నిమజ్జన కార్యక్రమాన్ని పగటి పూట ముగిసేలా ఏర్పాట్లు చేసుకోవాలి. చీకటి పడితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.
- ముఖ్యంగా నిమజ్జనం చేసే సమయంలో ఈత రాని వారిని, చిన్న పిల్లలను చెరువులు, నదుల్లోకి అనుమతించరాదు. ఈత రానివారే ప్రతి ఏటా ఎక్కువగా మృత్యు వు పాలవుతున్నారు.
- చెరువుల్లో, నదుల్లో వినాయకుడిని నిమజ్జనం చేసే సమయంలో అందుబాటులో ఈత తెలిసిన వారిని అందుబాటులో ఉండేలా జాగ్రత్త పడండి.
- చెరువుల్లో, నదుల్లో తిరుగుడు గుమ్ములు ఉంటాయి. కాబట్టి వీలైనంతగా ఒడ్డుకు సమీపంలో నిమజ్జనం చేయండి.
- నిమజ్జనానికి ఎంతమంది వెళ్లాలో ముందే నిర్ణయించుకుని వెళ్లండి. తిరిగి ఒడ్డు మీదకు వచ్చేక సరి చూసుకోండి.

ఎస్.కోటను ముంచేసింది!

● 9.56 సె.మీ. భారీ వర్షం ● నీట మునిగిన శ్రీనివాస కాలనీ ● జలమయమైన విశాఖ-అరకు రోడ్డు



ముంపునకు గురైన శ్రీనివాస కాలనీ



విశాఖ-అరకు రహదారి ఇలా





నిలిచిపోయిన ట్రాఫిక్

(శృంగవరపుకోట)

శృంగవరపుకోటలో బుధవారం కుండపోత వర్షం కురిసింది. పుణ్యగిరి గెడ్డ పొంగి పొర్లడంతో శ్రీనివాసకాలనీ నీట మునిగింది. ఇళ్లల్లోకి నీరు చేరింది. స్థానికులు నీటిని బయటకు తోడేందుకు పాట్లు పడ్డారు. మధ్యాహ్నం 4.30 గంటల నుంచి గంట సమయంలో ఏకంగా 9.56 సెంటీమీటర్ల భారీ వర్షం నమోదయింది. వెంకటేశ్వర థియేటర్‌కు అనుకుని వున్న శ్రీనివాసకాలనీ రోడ్డులో వరద నీరు నదీ ప్రవాహాన్ని తలపించింది. ఈ రోడ్డులోని సర్వేపల్లి విద్యానికేతన్,రామన్‌నికేతన్‌లోని తరగతి గదులు నీట మునిగాయి. పాఠశాల, కళాశాలలు వదిలే సమయంలో వర్షం పడడంతో విద్యార్థులు బయటకు రాలేకపోయారు. శ్రీనివాసకాలనీ రోడ్డు వరద గోదారిలా కనిపించడంతో బయటకు అడుగు పెట్టేందుకు సాహసించలేదు. వరద నీటితో పాటు సాయిబాబా దేవాలయం అనుకుని వున్న కుళ్లినకోనేరు నుంచి నీరు బయటకు వచ్చింది. దీంతో ఆర్టీసీ కాంప్లెక్స్ అవుట్ గేట్ నుంచి ఆకు డిపోవరకు విశాఖ-అరకు రోడ్డు జలమయమయింది. దీంతో ప్రధాన రహదారులన్నీ వాగులను తలపించాయి. మోకాళ్లలోతు నీరు రోడ్డుపై ప్రవహించడంతో వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. దీంతో సాయంత్రం 6.30 గంట ల వరకు తీవ్ర ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. ఇదే సమయంలో వచ్చిన అంబులెన్స్‌కు దారిలేక చాలా సమయం ఉండిపోయింది. స్థానికుల చొరవతో అంబులెన్స్‌ను పంపించారు. తాగునీటి పైపు లైన్లు వేసేందుకు తవ్విన తవ్వకాల సమయంలో కుళ్లికోనేరు నుంచి పొలాలకు సాగు నీరు వెళ్లేందుకు వున్న కాలువ పూడికపోయింది. దీనికితోడు ఇక్కడే తాగు నీటి పైపులు వేసేందుకు తవ్వకాలు చేస్తున్నారు. మట్టిని ఎక్కడబడితే అక్కడ వదిలేయడంతో వర్షపు నీరు సక్రమంగా బయటకు పోలేదు. ఇవన్నీ ప్రతిబంధకాలుగా మారడంతో రోడ్డు జలమయమయింది.

కుప్పకూలిన చెట్టు

విశాఖ-అరకు రహదారి పందిరప్పన్న జంక్షన్ సమీపంలో భారీ వృక్షం నేలకూలింది. దీంతో ఈ రహదారిలో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. భవానీ ఐటీఐ వద్ద వున్న మరో చెట్టు కూలిపోయింది. ఈచెట్టు పడే సమయంలో అక్కడే ఒక కారువుంది. అదృష్టవశాత్తు కారుపై చెట్టు పడకపోవడంతో నష్టం తప్పింది.

పరిశీలించిన ఎంపీపీ, అధికారులు

ఎంపీపీ రెడ్డి వెంకన్న ముంపునకు గురైన శ్రీనివాసకాలనీని సందర్శించారు. ఈవిషయం తెలుసుకున్న తహసీల్దార్ ఎం.అరుణ కుమారి హుటాహుటిన ఆర్.ఐ సన్యాసి నాయుడును పంపించారు. పంచాయతీ కార్య నిర్వాహక అధికారి ద్వారపురెడ్డి సత్యనారాయణ సిబ్బందితో కలిసి కాలనీ ముంపు ప్రాంతాలను పరిశీలించారు. సామాజిక ఆసుపత్రికి అనుకుని వున్న పలు పూరిళ్ల గోడలు వరద నీటి ప్రవాహానికి పడిపోయాయి. పుణ్యగిరి గెడ్డకు అనుకుని ఇరువైపులా వున్న నివాసాల్లోకి నీరు చేరింది.



వరద పరిస్థితిని పరిశీలిస్తున్న ఎంపీపీ



శ్రీనివాస కాలనీ నుంచి ఉబికి వస్తున్న వరద నీరు



ఇంట్లోకి చేరిన నీటిని తోడుతున్న బాలుడు

జలమయమైన విశాఖ రహదారి



అంతమెక్కడ?

(విజయనగరం క్రైం)

ఎక్కడ స్త్రీ గౌరవింపబడుతుందో?.. అక్కడ దేవతలుంటారంటారు.. కానీ ప్రస్తుత సమాజంలో స్త్రీ ఎక్కడికక్కడ అవమానానికి గురవుతూనే ఉంది.. ఏటా మహిళలపై అత్యాచారాలు పెరుగుతూనే వున్నాయి.. ఈ దారుణాలకు పాల్పడేవారిపై ఎన్నో కఠిన చట్టాలున్నప్పటికీ మరింత కఠినంగా, తాజాగా నిర్భయ చట్టాన్ని తీసుకువచ్చారు.. ఎన్ని చట్టాలున్నాయన్నది ప్రశ్న కాకపోయినా, ఆయా చట్టాలు మహిళలకు ఎంతగా ఉపయోగపడుతున్నాయి? వాటివల్ల మహిళలకు ఎంత రక్షణ కలుగుతుందనేది ప్రశ్న.. విజయనగరం జిల్లాలో ప్రతి యేటా అత్యాచారాలు పెరుగుతున్నాయి.. కామాంధులు, మతిస్థిమితం లేని వారిని సైతం వదలని పరిస్థితి.. పోలీసు భద్రత వున్నా.. నైట్ రౌండ్స్ అవుతున్నా.. ఇవన్నీ ఒక వైపు ఉండగా, మరోవైపు అత్యాచారాలకు అంతం వుండడం లేదు.. నిర్భయ చట్టం వచ్చింది.. ఈ చట్టం ప్రకారం అత్యాచారం చేసేవారికి కఠిన శిక్షలు వుంటాయనుకున్నా.. చట్టం తనపని తాను చేసుకుపోతుంటే.. కామాంధులు తమ పని తాము చేసుకుపోతున్నారు. వెనుకబడిన ప్రాంతమైన విజయనగరం జిల్లాలో పేద, మధ్యతరగతి వారు ఎక్కువే.. పేదరికాన్ని అసరాగా తీసుకుని చాలా మంది ఉద్యోగాలిప్పిస్తామని.. మోసం చేసి అత్యాచారాలు చేస్తున్న సంఘటనలు కోకొల్లలు.. మహిళా సంఘాలు, మహిళా కమిషన్ సభ్యులు ఎప్పటికప్పుడు స్పందిస్తున్నా, గొంతెత్తి అరుస్తున్నా, జిల్లాలో అత్యాచార కేసులు తగ్గడం లేదు.. జిల్లా ఎస్పీ జి. పాలరాజు ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు యంత్రాంగం అత్యాచారాలపై ప్రత్యేక దృష్టి సారించినప్పటికీ, ఫలితం అంతంతమాత్రంగా వుంది.. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పోలీసులు అత్యాచారానికి పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటున్నా, మారుమూల ప్రాంతాల్లో జరుగుతున్నవి వెలుగులోకి రాని పరిస్థితి.. వెలుగులోకి తీసుకురావాలంటే భయం.. స్థానిక పెద్దల వద్ద పంచాయతీ పెట్టి కొన్ని అత్యాచార ఘటనలు బయటకు రాని పరిస్థితి.

విజయనగరం పట్టణ పరిధిలోని బీసీ కాలనీలో కొద్ది రోజుల కిందట మానసిన స్థితి సరిగ్గాలేని బాలికపై కామాంధులు అత్యాచారం చేశారు.. ఇలా గిరిజన ప్రాంతాల్లో కూడా బయటకు రానివి ఎన్నో.. వీటిని నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులదే.. వీరికి ప్రజలు సహకరించాల్సిన బాధ్యత ప్రజలదీ.. ప్రజాప్రతినిధులదీ..

కేసుల పరిస్థితి ఇదీ..

జిల్లాలో 2015లో అత్యాచారాలకు సంబంధించి 34 కేసులు నమోదు కాగా, 28 విచారణలో వుండగా, కేవలం ఒకరికి శిక్ష పడింది.. సరైన సాక్ష్యాధారాలు లేక నాలుగు కేసులు కొట్టేశారు. ఒక కేసు విచారణ కొనసాగుతోంది.. 2016కి సంబంధించి 33 కేసులు నమోదు కాగా, ఒకటి కొట్టివేశారు. 26 కేసులవిచారణ కొనసాగుతోంది.. ఆరు విచారణకు సిద్ధంగా వున్నాయి.. ఒక్కరికీ శిక్ష పడలేదు. 2017కి సంబంధించి ఆగస్టు 30 నాటికి 28 కేసులు నమోదయ్యాయి. రెండేళ్లతో పోలిస్తే ఆగస్టు నెలాఖరుకి 28 కేసులు నమోదయ్యాయంటే.. పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోంది. ఈ కేసులన్నీ విచారణలో వున్నాయి.. శిక్షలు ఎవరికీ పడలేదు.

మానవ మృగాలపై కఠిన చర్యలు

మహిళల భావజాలాలను దెబ్బతీసే మానవ మృగాలపై కఠినంగా వ్యవహరిస్తాం. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు పడేలా చేస్తాం. రెండు నెలల్లో జైల్‌లో ఉన్నప్పుడే చార్జిషీట్ వేస్తే త్వరితగతిన శిక్షలు పడే అవకాశం ఉంటుంది. తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు జాగ్రత్తలు చెప్పాలి. కుటుంబాల్లో పిల్లలకు బయట సమాజంలో మానవమృగాలు ప్రదర్శించే తీరుపై అవగాహన కల్పిస్తే ఇటువంటివి తగ్గుముఖం పడతాయి. ఎన్జీవో, చైల్డ్‌లైన్ ప్రతినిధులతో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే నిర్భయ చట్టంతో మానవమృగాలకు కఠినాత్మకమైన శిక్షలు అమలు జరుగుతున్నాయి.

\- పాలరాజు, ఎస్పీ, విజయనగరం



సృజనాత్మకత దిశగా...

● వృత్తిశిక్షణలోనూ రాణిస్తున్న కస్తూర్బా విద్యార్థినులు
● ప్రోత్సాహమిస్తున్న ప్రత్యేకాధికారిణి ● ప్రత్యేక యాప్ డౌన్‌లోడ్
● ఆకట్టుకుంటున్న రకరకాల వస్తువులు



శిక్షకురాలు లేకపోయినా సెల్‌ఫోన్ ద్వారా వృత్తివిద్యకు సంబంధించిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసి శిక్షణ పొందుతూ ఆకర్షణీయమైన వస్తువులు తయారుచేసి శభాష్ అనిపించుకుంటున్నారు... భోగాపురం కస్తూర్బా గాంధీ విద్యాలయం బాలికలు. ఒకవైపు చదువుతో పాటు వృత్తివిద్యలోనూ రాణిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. సృజనాత్మకతను జోడించి నూతన ఆవిష్కరణలు చేస్తూ ముందుకుసాగుతున్నారు.

భోగాపురం: భోగాపురంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 6 నుంచి పదో తరగతి వరకు 180 మంది విద్యార్థినులు చదువుతున్నారు. వీరికి చదువుతో పాటు వృత్తి విద్యలోనూ శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించి, శిక్షకురాలిని సైతం నియమించింది. మొదట్లో విద్యార్థినులకు బాగానే శిక్షణ అందేది. ఏమైందోగాని మూడేళ్ల నుంచి శిక్షకురాలిని నియమించలేదు. దీంతో వృత్తివిద్య సగంలోనే నిలిచిపోయింది. విద్యార్థినులకు కూడా ఈ విద్యపై అంతగా ప్రోత్సాహం చూపలేదు. ప్రభుత్వం సదుద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ ఉపయోగం లేకుండా పోయింది. విద్యార్థినులకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్న మంచి ఉద్దేశంతో విద్యాలయం ప్రత్యేకాధికారి షేక్ నజియా, హిందీ ఉపాధ్యాయురాలు రమామణిలు ఒకడుగు ముందుకువేశారు. స్వయం ఉపాధి పొందేందుకు వృత్తి విద్య ఎంతో అవసరమని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఉత్సాహవంతులైన విద్యార్థినులకు వృత్తివిద్యపై శిక్షణ ఇస్తున్నారు. ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్ ద్వారా వృత్తివిద్యకు సంబంధించి యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, పలు రకాల వస్తువుల తయారీపై వివరిస్తున్నారు. ఐస్‌క్రీం పుల్లలు, ఎదురుబొంగులు, పాడైన టైర్లు, న్యూస్‌పేపర్లు, ప్లాస్టిక్ స్ట్రాలు, కాగితపు అట్టలు, సిల్కుదారంతో ఆకరణీయమైన వస్తువులు తయారీ చేయిస్తున్నారు. తయారీ చేసిన వాటికి మార్కెటింగ్ ఎలా చేసుకోవాలన్న దానిపై కూడా విద్యార్థినులకు తెలియజేస్తున్నారు. విద్యార్థినులు కూడా ఈ విద్యపై ఆసక్తి చూపుతూ రాణిస్తున్నారు.





విద్యార్థినులు తయారు చేసిన పలు రకాల వస్తువులు, బొకేలు

యాప్ డౌన్‌లోడ్ చేశాం



బాలికలకు స్వయం ఉపాధికి సంబంధించి శిక్షకురాలిని ప్రభుత్వం నియమించలేదు. బాలికలకు ఈ రంగంలో ప్రోత్సహిస్తే మున్ముందు ఎంతో ఉపయోగపడుతుంది. ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేశాం. పలు రకాల మోడల్స్‌ను డౌన్‌లోడ్ చేసి వాటి తయారీపై శిక్షణ ఇస్తున్నాం. విద్యార్థినులు శ్రద్ధ చూపుతున్నారు.

- షేక్ నజియా, కస్తూర్బా ప్రత్యేకాధికారి

ఆసక్తి కనబరుస్తున్నారు



వృత్తివిద్యపై విద్యార్థినులు ఆసక్తి కనబరుస్తున్నారు. శిక్షకురాలిని ప్రభుత్వం నియమించకోవడంతో ప్రత్యేకాధికారి ప్రోత్సాహం మేరకు శిక్షణ ఇస్తున్నా. అందుబాటులో ఉండే వస్తువులు ఉపయోగించి ఆకర్షణీయంగా వస్తువులు తయారీ చేసేలా చూస్తున్నాం. చదువుతో పాటు వృత్తివిద్యలోనూ రాణిస్తున్నారు.

- రమామణి, హిందీ ఉపాధ్యాయురాలు

11వ పీఆర్‌సీకి కమిషన్ వేయండి

● ఏపీ పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు 'గంట'

పాచిపెంట: 11వ పీఆర్‌సీ నిమిత్తం ప్రభుత్వం కమిషన్ వేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు గంట వెంకటరావు డిమాండ్ చేశారు. బుధవారం పాచిపెంటలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరు నెలల ముందుగా పీఆర్‌సీకి కమిషన్ వేయాల్సివుండగా ఇప్పటి వరకు వేయలేదన్నారు. దీంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులతో సమానంగా అప్పట్లో 43 శాతం పీఆర్‌సీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. 2013 జూలై నుంచి 2014 వరకు గల 11 నెలల బకాయిలు ఇవ్వలేమని ప్రభుత్వం తేల్చి చెప్పిందని తెలిపారు. 2014 జూన్ నుంచి 2017 మార్చి వరకు పీఆర్‌సీ ఇస్తామని చెప్పారని, అది కూడా పీఎఫ్‌లో జమచేస్తామని ఉత్తర్వులు వెలువడ్డాయన్నారు. పదవ పీఆర్‌సీకి సంబంధించి ఇప్పటికి నిధులు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదీలా ఉండగా 2016 నుంచి రావాల్సిన డీఏ కూడా ఇప్పటికి ఇవ్వలేదని తెలిపారు. పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులు సమన్వయం పాటిస్తూ ప్రభుత్వానికి సహకరిస్తున్నామని తెలిపారు. ధరలు నియంత్రిస్తే డీఏ పెంచాల్సిన అవసరం లేదన్నారు. సకాలంలో కరువు భత్యాలు విడుదల చేయాలని అధ్యక్షుడు గంట వెంకటరావు ప్రభుత్వాన్ని కోరారు.

సమాచారం

రేపటి నుంచి కాంట్రాక్టు కార్మికుల సమ్మె

దాసన్నపేట: కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలని, తెలంగాణా ప్రభుత్వం మాదిరిగా విద్యుత్ సంస్థలలో కాంట్రాక్టు కార్మికులను విలీనం చేయాలని, తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నుంచి సమ్మె చేస్తున్నామని విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘ గౌరవ అధ్యక్షుడు జి. అప్పలసూరి బుధవారం తెలిపారు. ఈవిషయమై సూపరింటెండెంట్ ఇంజినీర్‌కు సమ్మె నోటీసు ఇవ్వనున్నామన్నారు. ఈనెల 6న విజయవాడలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించామని, అన్ని సంఘాల రాష్ట్ర నాయకులు హాజరై సమ్మె పిలుపుకు మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈనెల 16వతేదీన ట్రాన్స్‌కో, జెన్‌కో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్లకు సమ్మె నోటీసు ఇచ్చారన్నారు. 23 న ఏపీఈపీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్లకు సైతం విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘాలు సమ్మె నోటీసు ఇచ్చారని తెలిపారు. కార్యక్రమానికి విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులందరూ హాజరై సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

ఉపకార వేతనాల దరఖాస్తుకు గడువు పెంపు

రింగురోడ్డు: భారత ప్రభుత్వం ద్వారా ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైన్లు, పారసీ విద్యార్థులకు ప్రీమెట్రిక్, పోస్టు మెట్రిక్ మెరిట్ కంమిన్స్, ఉపకారవేతనాలకు సెప్టెంబరు నెలాఖరు వరకు గడువు పొడిగించినట్టు మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకుడు ఎండి షంషుద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెన్యూవల్ విద్యార్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు ఈనెల31వరకు పొడిగించామన్నారు. అభ్యర్థుల సంవత్సర ఆదాయం రూ.2లక్షలకు మించి ఉండరాదన్నారు. ఆన్‌లైన్ చేసిన దరఖాస్తులను ప్రింట్ తీసి సంబంధిత పాఠశాలలో సమర్పించాలని తెలిపారు. మైనార్టీ జిల్లా కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. 50శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలని అన్నారు. పూర్తి వివరాలకు 08922 230250, 9849901160 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

రేపు మిలియన్ మార్చ్

దాసన్నపేట:సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం విజయవాడలో తలపెట్టిన మిలియన్ మార్చ్‌కు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సీపీఎస్ విధానం రద్దుచేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని చెప్పారు.

హక్కుల పరిరక్షణకు నిరంతర కృషి

● ట్రాయ్ అధికారులు మురళీధర్, మూర్తి

రింగురోడ్డు:వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా నిరంతరం కృషి చేస్తుందని సంస్థ అడ్వైజర్ జి. మురళీధర్, సీనియర్ రీసెర్చ్ అధికారి పి.ఎస్.ఆర్. మూర్తి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఒక హోటల్‌లో జరిగిన వినియోగదారుల అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. సాంకేతిక మార్పులకు అనుగుణంగా వినియోగదారులకు ఇబ్బంది లేకుండా వివిధ సర్వీస్ ప్రొవైడర్లు అందించే సేవలను రెగ్యులేట్ చేస్తూ తగు సూచనలు జారీ చేస్తున్నామన్నారు. కొన్ని సర్వీస్ ప్రొవైడర్లు సేవలు సక్రమంగా లేవన్న ఫిర్యాదులు మేరకు మొబైల్ నెంబర్ పోర్టబులిటీ కల్పించామని తెలిపారు. వినియోగదారులకు అవాంఛనీయమైన కాల్స్, మెసేజ్‌ల నుంచి తప్పించుకోవడానికి డిఎన్‌డి 1909 లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. అవసరమైన జోకులు, పాటలు మొదలైనవి ఏక్టివేట్, డీఏక్టివేట్ చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ 155223ను వాడుకోవచ్చన్నారు. డేటా సర్వీసుల కోసం 1925కు డయల్ చేయవచ్చన్నారు. కొన్ని సందర్భాలలో కొంతమంది ప్రొవైడర్లు ప్రకటించే ఆఫర్లు మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి ఉంటాయని తెలిపారు. టీవీ సెట్‌టాప్ బాక్సులకు, ప్రతినెలా చెల్లించే కేబుల్ కనెక్షన్ ఛార్జీలకు సంబంధిత ఎంఎస్‌ఓలు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాల్సిందేనన్నారు. దీనికి సంబంధించిన ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి జిల్లాలో సంయుక్త కలెక్టర్ నోడల్ అధికారి వ్యవహరిస్తారని వారికి ఫిర్యాదు చేయవచ్చన్నారు. సర్వీస్ ప్రొవైడర్లెవరూ క్రెడిట్, డెబిట్ కార్డుల వివరాలు బ్యాంకు ఖాతా వివరాలు అడగకూడదని చెప్పారు. ఆన్‌లైన్ మోసాలపై పలు ఫిర్యాదులు ట్రాయ్ దృష్టికి వస్తున్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. అవగాహన సదస్సులో బీఎస్‌ఎన్‌ఎల్, ఎయిర్‌టెల్, ఐడియా, రిలయన్స్, వోడాఫోన్, టాటా తదితర సర్వీస్ ప్రొవైడర్ల ప్రతినిధులు, వివిధ ఎంఎస్‌ఓల ప్రతినిధులు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.





సదస్సులో మాట్లాడుతున్న ట్రాయ్ అధికారులు, హాజరైన టెలికం సంస్థల ప్రతినిధులు, ఎంఎస్‌వోలు

లాటరీ మెసేజ్‌లకు స్పందించొద్దు

లాటరీ గెలుచుకున్నట్లు వచ్చిన మెసేజ్‌లకు స్పందించవద్దని సూచించారు. ల్యాండ్‌లైన్‌కు సంబంధించి 3నుంచి 7 రోజులు ఫోన్ పని చేయకపోతే వారం రోజుల రెంటల్ చార్జీలు, 7 నుంచి 15రోజులు పనిచేయకపోతే 15 రోజుల రెంటల్ చార్జీలు, 15 నుంచి నెల రోజులు పనిచేయకపోతే నెల రోజుల రెంటల్ చార్జీలను వినియోగదారులకు డిస్కౌంట్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

రూ.95లక్షలతో గోదాం నిర్మాణం



● మార్కెటింగ్ శాఖ ఏడీ శ్రీనివాస్

విజయనగరం రూరల్:జిల్లాలోని ఉన్న అన్ని మార్కెట్‌యార్డులను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వ ఆదేశాలతో ముందుకుసాగుతున్నామని మార్కెటింగ్ శాఖ ఏడీ బి.శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. రామభద్రపురంలోని 10ఎకరాల విస్తీర్ణ స్థలంలో రూ.95లక్షలతో హోల్‌సేల్ కాయగూరల మార్కెట్‌కు గోదామును నిర్మిస్తామని తెలిపారు. ఎస్డీపీ నిధులతో జిల్లాలో ఐదు చోట్ల రిఫైనింగ్ చాంబర్లు ఆయా యార్డుల్లో నిర్మాణాలు చేస్తున్నామన్నారు. గజపతినగరం మార్కెట్ యార్డులో గత ఆరునెలలుగా హోల్‌సేల్ కూరగాయలు అమ్మకాలు చేయిస్తున్నామని, ఇందుకు ప్రత్యేకమైన షెడ్లను నిర్మిస్తుమని తెలిపారు. గంట్యాడలోని రైతు బజారు ఏర్పాటుకు అవసరమైన అన్ని పనులు పూర్తిచేయడం జరిగిందని, త్వర లోనే బజారును ప్రారంభిస్తామని తెలిపారు. రైతు బంధు పథకంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. జిల్లాలోని మార్కెట్‌యార్డులకు సంబంధించి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తన దృష్టికి రైతులు నేరుగా తీసుకురావచ్చన్నారు.

‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత ఎవరు?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. ‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)

2. చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్(డెన్మార్క్)

3. పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)

4. ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)

5. ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?
ఎ) హార్వీ బి) చార్లీ సి) కోర్సస్ డి) కార్లా

6. భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్

7. ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన ‘నంగ్‌తాంగ్ తంపక్’ గ్రామం ఏ రాష్ట్రంలోనిది?
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అసోం డి) మణిపూర్

8. తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?
ఎ) కుప్వారా బి) కథువా సి) కార్గిల్ డి) రాజౌరి

9. అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్

10. రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?



ఎ) మై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా

11. జాతీయ క్రీడా దినోత్సవం?
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30

12. ఇటీవల మరణించిన టోని డెబ్రమ్‌కి సంబంధించి సరైనది?
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ

13. 101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనంద సేన్ గుప్తా ఎవరు?
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత

14. ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్

15. ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తూల్

16. దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై

17. ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ భంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి

18. ‘గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు’గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణ్‌బీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి

20. దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ ‘విస్తారా’తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కోర్సికా(ఫ్రాన్స్)

21. రైల్వే బోర్డు నూతన చైర్మన్?
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్థితి నారాయణ్ కాకరే డి) అశ్వని లోహాని

22. ఒడిశా ప్రభుత్వం అందించే ‘బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్’ని 2016కి గాను పొందింది?
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్‌రావు

23. తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?
ఎ) టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి

24. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన ‘స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్’ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అసోం)

25. ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి) సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)

26. ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ

27. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్

28. జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్

29. లింగ సమానత్వం కోసం ‘జండర్’ ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా

30. భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి ‘విదేశీభవన్’ను ఏ నగరంలో ప్రారంభించారు?
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు

31. ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా

32. స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన ‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత?



ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియ

33. ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?
ఎ) ఫిజి బి) నేరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు

34. 2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ

35. నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?
ఎ) మోచి నది బి) తముర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది

36. షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?
ఎ) ఫోర్ట్‌లెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హంగ్జౌ(చైనా)
డి) జొహన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)

37. 2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్

38. బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్

39. ‘జార్’లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. 2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

1) సి	7) డి	13) బి	20) ఎ	27) బి	34) బి
2) డి	8) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
3) బి	9) ఎ	15) బి	22) బి	29) డి	36) డి
4) ఎ	10) బి	16) బి	23) బి	30) ఎ	37) సి
5) ఎ	11) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
6) బి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) డి
		19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్‌స్క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టుకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14
సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29
దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మన్/ మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్‌కు ప్రాధాన్యం ఉంటుంది.
గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి
ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్
అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి
ఇమెయిల్: recruitment@iiits.in
వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్‌టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్- **మెడికల్ కన్సల్టెంట్స్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 5
పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇఎన్‌టి 1, ఆర్థోపెడిక్స్ 1)
కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబిబిఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబిబిఎస్ (జిడిఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న
వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.
ఇ-మెయిల్: adhocrstps@ntpc.co.in

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం

2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారసిస్
సి) స్టెనోసిస్ డి) అస్మోసిస్

3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంభన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్

4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం

5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్

6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్

7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ

8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిక్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపౌడర్ డి) ఏదీకాదు

9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు

10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం

11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2

12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్

13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్

14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్

15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ ఫెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్

16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ

17. ఆర్ద్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్

18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా

19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు

20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది

21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది

23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) భాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కందెనగా మారడం వల్ల

24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు భాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల భేదం

25. థర్మో ఫ్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ఫ్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి

26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు

27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే

28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్

29. ఘనీభవించిన సరస్సులో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు

30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం

31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C

32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు

33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం

34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం

35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%

36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం

37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6

38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6

39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16

40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు

41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని

42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత

43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి

44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్

45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

		15) సి	23) బి	31) ఎ	39) ఎ
		16) డి	24) సి	32) సి	40) ఎ
1) బి	8) బి	17) సి	25) డి	33) ఎ	41) డి
2) బి	9) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
3) సి	10) ఎ	19) సి	27) డి	35) ఎ	43) సి
4) ఎ	11) ఎ	20) బి	28) బి	36) ఎ	44) డి
5) డి	12) సి	21) ఎ	29) బి	37) డి	45) సి
6) సి	13) ఎ	22) సి	30) సి	38) ఎ	
7) సి	14) బి				

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఎపిటి), హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బిసిఎస్‌ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.

విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.

ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజ్‌లు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఎపిటి) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బిసిఎస్‌ఇ) నిర్వహిస్తుంది.

స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్‌ఎస్‌ఇఎ), బయాలజీ (ఎన్‌ఎస్‌ఇబి), కెమిస్ట్రీ(ఎన్‌ఎస్‌ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్‌ఎస్‌ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్‌ఎస్‌ఇపి)
పరీక్ష తేదీలు: ఎన్‌ఎస్‌ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌నకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్‌ఎఒ, ఐఎన్‌బిఒ, ఐఎన్‌సిహెచ్‌ఒ, ఐఎన్‌జెఎస్‌ఒ, ఐఎన్‌పిహెచ్‌ఒ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్‌ఐఇఎల్‌ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్‌ఐఇఎల్‌ఐటి)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పీజీ డిప్లొమా**

విభాగాలు: క్లవుడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

- **బిగ్ డేటా అనలిటిక్స్**

కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి

- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**

కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

24 గంటల పీహెచ్‌సీగా దుడ్డుఖల్లు..?

గుమ్మలక్ష్మీపురం: లోవముగా పరిధిలో గల దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటలు తెరిచే పీహెచ్‌సీగా మార్చాలని వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించింది. ఇటీవల రాష్ట్ర మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు దుడ్డుఖల్లు పీహెచ్‌సీని పరిశీలించారు. ఈ సందర్భంగా లోవముగా ప్రజలు సకాలంలో వైద్యం అందక బాధపడుతున్న విషయం ఆంధ్రజ్యోతి ఆయన దృష్టికి తీసుకువచ్చింది. దీనిపై స్పందించి మంత్రి రంగారావు వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ నేపథ్యంలో దుడ్డుఖల్లు పీహెచ్‌సీ 24 గంటల పీహెచ్‌సీగా మార్చడానికి సాధ్యాసాధ్యాలు తెలుసుకొని నివేదిక పంపవలసిందిగా ఉత్తర్వులు వచ్చాయి. అనంతరం ఈ పీహెచ్‌సీని 24 గంటల పీహెచ్‌సీగా మార్చనున్నారు.

తెరుచుకోని జీడి పిక్కల పరిశ్రమ

• లక్షలు వృథా • పట్టించుకోని ప్రభుత్వం • గిరిజన యువత నిరాశ



నిరుపయోగంగా ఉన్న జీడి ప్రాసెసింగ్ యూనిట్

గుమ్మలక్ష్మీపురం: మండలంలో ఏర్పాటు చేసిన రెండు మినీ జీడి ప్రాసెసింగ్ యూనిట్లు గత మూడేళ్లుగా మూతపడి ఉన్నాయి. లక్షలాది రూపాయలు ఖర్చుతో నిర్మించిన భవనాలు, యంత్ర సామగ్రి నిరుపయోగమయ్యాయి. ఏడేళ్ల క్రితం అప్పటి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సువర్ణ పండాదాస్ గుమ్మలక్ష్మీపురం మండలం జేకే పాడు, ఇరిడి గ్రామాల్లో జీడి పరిశ్రమలు ఏర్పాటు చేశారు. వీటి భవన నిర్మాణాలు, యంత్రాలు, శిక్షణ కోసం సుమారు రూ. 23 లక్షలు వరకు ఖర్చు చేశారు. ఈ ప్రాసెసింగ్ యూనిట్లను నడపటానికి జీడి పరిశ్రమ సహకార సంఘాలను ఏర్పాటు చేసి వారికి గోవా, పూణే, తదితర ప్రాంతాల్లో శిక్షణలు ఇచ్చారు. అనంతరం జేకే పాడు యూనిట్ కొంత కాలం పనిచేసింది. సువర్ణ పండాదాస్ బదిలీ తరువాత మూత పడింది. ఆ తరువాత వచ్చిన ఐటీడీఏ పీవోలు రజత్‌కుమార్ సైనీ, శ్రీకేశ్.బి లఠ్కర్, లక్ష్మీశలు కూడా ఈ యూనిట్లను తెరిపించి నిర్వహణలోకి తీసుకురావడానికి ప్రయత్నించారు. అయినా ఫలితం కానరాలేదు. ఈ పరిస్థితుల్లో ఈ రెండు యూనిట్లను నిర్వహించడానికి ఆసక్తి గల గిరిజన యువకులను అప్పగించి వీరికి రుణాలు అందిస్తే మంచి ఫలితం వస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు.

ఔత్సాహికులకు అప్పగించాలి



జేకే పాడు, ఇరిడి జీడి ప్రాసెసింగ్ యూనిట్లు నిర్వహించడానికి ఆసక్తి గల గిరిజన యువకులకు అవగాహన కల్పించి అప్పగించాలి. అవసరం బట్టి వీరికి రాయితీతో కూడిన రుణాలు అందించాలి. అప్పుడు ఈ యూనిట్లు ఉపయోగంలోకి వస్తాయి.

ఎ.భాస్కరరావు, జడ్పీటీసీ, గుమ్మలక్ష్మీపురం

ఉపాధ్యాయులకు సమయ పాలన ముఖ్యం

కురుపాం: ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని కురుపాం ఎంఈవో ఎన్.సత్యనారాయణ సూచించారు. బుధవారం కురుపాం మండలంలో గల అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా చేరిన విద్యార్థుల వివరాలు వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. పాఠశాల ఆవరణలో పారిశుధ్యం మెరుగుకు కృషి చేయాలన్నారు.

సమస్యలపై వినతి

ఉపాధ్యాయుల సర్వీసుకు సంబంధించి సమస్యలు పరిష్కరించాలని మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు ఎం.భాస్కరరావు, సభ్యులు ఎంఈవో సత్యనారాయణను కోరారు. బుధవారం ఉపాధ్యాయుల సమస్యలపై మండల విద్యాశాఖాధికారి పీఆర్‌టీయూ నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న విజయవాడలో మిలియన్ మార్చ్‌ని ఉపాధ్యాయులు, ఉద్యోగులు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగంనాయుడు, జయంత్‌రావు, కాంతారావు, సింహాచలం, మాధవరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో సత్యనారాయణ

తగ్గు ముఖం పట్టని వర్షాలు

కొమరాడ: గత నాలుగైదు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట పొలాలు నీటితో నిండి చెరువుల వలే తలపిస్తున్నాయి. కొన్ని చోట్ల పంట పొలాల గట్లు గండ్లు పడ్డాయి. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఇదిలాఉండగా వర్షాలకు గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపిస్తుంది. వర్షాలు కారణంగా గుంటల్లో నీరు నిల్వ ఉండి పోతుంది. గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



వీధుల్లో నిల్వ ఉన్న నీరు

అంకిత భావంతో గుర్తింపు

• ఉపాధ్యాయుల ఆత్మీయ వీడ్కోలు సభలో వక్తలు

చినమేరంగి (జియ్యమ్మవలస): మనం చేసే పనిలో అంకిత భావమే గుర్తింపునిస్తుందని పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి అమరాపు సూర్యనారాయణ అన్నారు. బుధవారం చినమేరంగి జడ్పీహెచ్ పాఠశాలలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రెడ్డి జగన్మోహనరావు అధ్యక్షతన బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన వారిలో హెచ్ఎంగా పనిచేసిన ఎస్.విమలమ్మ గజపతినగరం ఎంఈవోగా వెళ్లారు. ఉపాధ్యాయులు ఎంపీఎస్ బోస్, బి.శ్రీరాములు, కె.అప్పలరాజు, జి.సింహాచలం, కె.ప్రమీల, బి.కృష్ణమూర్తి ఉన్నారు. వీరందరికీ పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఎంపీఎస్ బోస్ తండ్రి జ్ఞాపకార్థం 10వ తరగతిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థికి రూ. 2 వేలు, ద్వితీయ స్థానం, ప్రథమ స్థానంలో నిలిచిన బాలికకు, సైన్స్‌లో అత్యధిక ప్రతిభ కనపర్చిన వారికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొపున నగదు బహుమతి ఇస్తానని ప్రకటించారు. దీనిపై పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.



బదిలీపై వెళ్లిన వారిని సన్మానిస్తున్న దృశ్యం

నిలకడగా నాగావళి ప్రవాహం

తోటపల్లి (గరుగుబిల్లి): తోటపల్లి ప్రాజెక్టు పరిధిలోని నాగావళి వరద ప్రవాహం నిలకడగా ఉంది. బుధవారం నాటికి పైప్రాంతం నుంచి 6,500 క్యూసెక్కుల వరద ప్రవాహం రాగా, రెండు గేట్లు నుంచి నది దిగువ ప్రాంతాలకు 10 వేల క్యూసెక్కుల మేర విడుదల చేస్తున్నారు. నదిలో 105 మీటర్ల నిల్వకు ప్రస్తుతం 103.75 మీటర్ల నిల్వ ఉంచామని ప్రాజెక్టు డీఈ ఎస్.పాండు తెలిపారు. వర్షాలు కురుస్తున్న దృష్ట్యా కాలువల నుంచి సాగునీరు సరఫరా కొంతమేర తగ్గించామన్నారు. కుడి ప్రధాన కాలువ నుంచి 500 క్యూసెక్కులు, ఎడమ కాలువ నుంచి 50 క్యూసెక్కులు, పాత కుడి పిల్ల కాలువ నుంచి 30 క్యూసెక్కుల నీరు అందిస్తున్నామన్నారు. వరద ప్రవాహంపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తున్నామన్నారు.



రెండు గేట్లు ద్వారా దిగువకు విడుదల చేస్తున్న వరద ప్రవాహం

నీరు-ప్రగతిలో అవినీతిపై చర్య తీసుకోండి

అప్పన్నదొరవలస (జియ్యమ్మవలస): మండలంలో నీరు-ప్రగతి పనుల అవినీతిపై దృష్టి సారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు కె.గంగునాయుడు, కె.సీతారాం డిమాండ్ చేశారు. వట్టిగెడ్డ రిజర్వాయర్ ఎడమ ప్రధాన కాలువకు అప్పన్నదొరవలస వద్ద నారాయణపురం బొడ్డయ్య మడి వద్ద నిర్మించిన యూటీ కొట్టుకుపోయి కాలువకు భారీ గండి పడిందన్నారు. దీంతో దిగువన 2,500 ఎకరాల భూమికి సాగునీరు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. నాశిరకం నిర్మాణాలతో పనుల్లో భారీ అవినీతి చోటుచేసుకుందన్నారు. రూ. 9 లక్షలతో నిర్మించాల్సిన ఈ యూటీ కేవలం రూ. 2 లక్షలు కూడా ఖర్చు చెయ్యలేదన్నారు. రైతు ప్రభుత్వమని నీతులు చెప్పే నాయకులు రైతుల పొట్టకొట్టి జేబులు నింపుకున్నారని దుయ్యబట్టారు.



కొట్టుకుపోయిన యూటీని పరిశీలిస్తున్న నాయకులు

ప్రమాద హెచ్చరిక బోర్డులు

కొమరాడ: నాగావళి తీర ప్రాంతంలో ప్రమాదం పొంచి ఉన్న చోట కొమరాడ పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. నదిలో ఈతకు దిగడం, స్నానాలు చేయడం ప్రమాదకరమని హెచ్చరిక బోర్డుల్లో పేర్కొన్నారు. ఇటీవల నాగావళి నదికి వరద రావడంతో నదిలో గోతులు ఏర్పడి ప్రమాదభరితంగా ఉన్నాయి. కొత్తవారు తెలియక నదిలో దిగే అవకాశం ఉన్న కారణంగా ఈ బోర్డులు పెట్టినట్టు ఎస్ఐ దినకర్ చెప్పారు.



హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్న ఎస్ఐ

ఘనంగా గణేష్ నిమజ్జనం

సుంకి (గరుగుబిల్లి): సుంకిలో ఘనంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించారు. ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి నాగావళిలో బుధవారం నిమజ్జనం చేశారు. ముగింపు సందర్భంగా భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



ఊరేగిస్తున్న దృశ్యం

సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

కురుపాం: ఉద్యోగుల కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్)ను ప్రభుత్వం రద్దు చేసే వరకు పోరాడాలని కురుపాం ఎన్జీవో సంఘం తాలూకా యూనిట్ అధ్యక్షుడు ఎస్ఎస్ ప్రకాష్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. బుధవారం కురుపాంలో సీపీఎస్ విధానం రద్దుపై ఎన్జీవో సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుకోసం సెప్టెంబర్ 1న విజయవాడలో మహా ధర్నా ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఉందన్నారు. ఈ ధర్నాలో ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాష్

లబ్ధిదారుల గుర్తింపులో కార్యదర్శులు

కొమరాడ: మూడో విడత మరుగుదొడ్ల నిర్మాణానికి అర్హుల జాబితాను తయారు చేయడంలో పంచాయతీ కార్యదర్శులు బిజీగా ఉన్నారు. గ్రామాల్లో మరుగుదొడ్డు లేనివారి ఆధార్, రేషన్ కార్డులు సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. వీటితో పాటు లబ్ధిదారుని వ్యక్తిగత బ్యాంకు ఖాతా నెంబర్‌ను కార్యదర్శులు సేకరిస్తున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మొదటి పేజీ తరువాయి

'స్వచ్ఛ'పథం

వాడనున్నారు. విజయనగరం మున్సిపాల్టీకి 550 గ్రీన్, 550 బ్లూకలర్ బుట్టలు సరఫరా చేయగా, పార్వతీపురానికి 140-139, బొబ్బిలికి 132-132, సాలూరుకు 72-72, నెల్లిమర్లకు 18-18 చొప్పున డస్ట్‌బిన్‌లను ప్రభుత్వం సరఫరా చేసింది. గతంలో మున్సిపాల్టీలకు అవసరమైన సామగ్రిని స్థానికంగా టెండర్ల ద్వారా కొనుగోలు చేసేవారు. ఆ పద్ధతిలో అవినీతికి ఆస్కారం ఉందని భావించిన ప్రభుత్వం నేరుగా అన్ని మున్సిపాల్టీలకు అవసరమైన సామగ్రిని బల్క్ పద్ధతిలో సరఫరా చేస్తోంది. ఇంటింటి నుంచి చెత్తను సేకరించేందుకు పారిశుధ్య కార్మికులు డస్ట్‌బిన్‌లను పుష్‌కార్టులతో నెట్టుకుని వార్డులకు వెళతారు. ఎన్నో ఏళ్ల కిందట ఇచ్చిన పుష్‌కార్టులు పూర్తిగా పాడయ్యాయి. చక్రాలు విరిగిపోగా, ఇరుసులు తుప్పుపట్టిపోయాయి. దీంతో బండి నడపటమే కష్టంగా ఉంటోంది. చెత్త వేసిన తర్వాత బరువుతో పుష్‌కార్టులను నెట్టుకు రావడం ఎంతో కష్టంగా ఉంటోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే తడి పొడి చెత్తతో పాటు, ప్లాస్టిక్, ఇనుప చువ్వలు వంటివి సేకరించేటప్పుడు గాయాలపాలౌతున్నారు. రెండేళ్లుగా కార్మికులకు చేతి గ్లౌసులు పంపిణీ చేయడం లేదు. కేవలం యూనిఫాం, సబ్బులు, నూనెలను మాత్రమే అందిస్తోంది. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని పుష్‌కార్టులకు మరమ్మతులు చేపట్టి, గ్లౌస్‌లు పంపిణీ చేస్తే బాగుంటుందని వారు అభిప్రాయపడుతున్నారు.



చంద్రన్న బీమా..మరింత ధీమా

- గంటలోనే బీమా సొమ్ము చెల్లింపు
- నిరుపేదలకు ఆసరాగా పథకం
- ప్రమాదంలో మరణిస్తే రూ. 5 లక్షలు, సహజ మరణానికి రూ. 2 లక్షలు
- అక్టోబర్ 2 నుంచి కొత్త నిబంధనలు వర్తింపు
- గత ఏడాది జిల్లాలో 11 లక్షల 40వేల 682 మంది నమోదు
- ఈ సంఖ్య పెరిగే అవకాశం

(కొమరాడ)

పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకొనేది చంద్రన్న బీమా. ఇంటిలో సంపాదించే వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబం రోడ్డుపాలు కాకుండా చంద్రన్న బీమా పథకం ఆదుకుంటుంది. అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులకు వరంగా మారిన ఈ పథకం ప్రీమియం కూడా చాలా తక్కువ. ప్రమాదంలో మరణిస్తే రూ.5 లక్షలు అందజేస్తుండగా, సహజ మరణానికి ప్రస్తుతం రూ. 30 వేలు అందిస్తున్నారు. దీనిని రూ. 2 లక్షలకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అక్టోబర్ 2 నుంచి లబ్ధిదారులకు రూ.2 లక్షలు చొప్పున పరిహారం ఇచ్చేందుకు ఉత్తర్వులు వెలువడ్డాయి. 18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల వయసు ఉన్న వారు సాధారణ మరణం సంభవిస్తే రూ.2లక్షలు, 51 నుంచి 60 సంవత్సరాల వయసు మధ్య రూ.30 వేలు ఇవ్వనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 18 ఏళ్ల నుంచి 69 ఏళ్ల వయసు మధ్య ఉన్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనుంది. పాక్షిక అంగవైకల్యం పొందితే రూ.2.60 లక్షలు, శాశ్వత అంగవైకల్యం కలిగితే రూ.5 లక్షలు పరిహారం ఇవ్వనున్నట్లు కొత్తగా వచ్చిన నిబంధనల్లో పేర్కొన్నారు. తాజా నిర్ణయంపై ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. మన రాష్ట్రంలో అసంఘటిత కార్మికులు చాలా ఎక్కువ. జనాభాలో 40 శాతానికి పైగా అసంఘటిత కార్మికులు ఉన్నారు. వ్యవసాయ కూలీలు, ముఠా కూలీలు, హమాలీలు, ట్రాక్టర్, కారు, లారీ, వ్యాన్, ఇతరాత్ర వాహన డ్రైవర్లు భవన నిర్మాణ రంగ కార్మికులు చేతి వృత్తుల వారితో ఇతరులు అసంఘటిత కార్మికుల జాబితాలోకి వస్తారు. వీరికి భద్రత తక్కువ. కొన్ని పనులు నిర్వహించే సమయంలో రిస్క్ ఎక్కువగా ఉంటుంది. అనుకోని పరిస్థితిలో ప్రమాదం జరిగి సంపాదించే కుటుంబ యజమాని ప్రాణాలు కోల్పోతే బాధిత కుటుంబ సభ్యులు రోడ్డున పడకుండా ఆర్థికంగా అండ కల్పించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదే చంద్రన్న బీమా పథకం. 2016 అక్టోబర్ 2 నుంచి ఈ పథకం అమల్లోకి వచ్చింది.

అర్హతలివే..

18 నుంచి 70 ఏళ్ల వయసు లోబడి ఉన్న కార్మికులు (తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారు) ఈ పథకంలో చేరడానికి అర్హులు. ఈ పథకం ఆధార్ నెంబర్‌తో అనుసంధానమై ఉంటుంది. రేషన్‌కార్డుతో పాటు బ్యాంకు పాస్ పుస్తకం అవసరం. ఏడాదికి రూ. 15లు చెల్లించి ప్రీమియం పొందవచ్చు.

విద్యార్థులకు ఉపకార వేతనం

ఈ పథకంలో చేరిన కార్మికుల పిల్లల విద్యకు ఉపకార వేతనం అందజేస్తారు. 9 నుంచి ఇంటర్ లేదా ఐటీఐ వరకు ప్రతి ఏడాది రూ. 1200లు ఇస్తారు. ఈ ఉపకార వేతనాలు గరిష్ఠంగా కుటుంబంలో ఇద్దరు పిల్లలకు అందజేస్తారు.

రూ. 5 లక్షలు సాయం

చంద్రన్న బీమాలో చేరిన వారు ప్రమాదంలో మరణిస్తే రూ.5 లక్షలు అందిస్తారు. పాక్షిక అంగవైకల్యానికి గురైతే రూ.2.60 లక్షలు, పూర్తి అంగవైకల్యం అయితే రూ. 5 లక్షలు అందిస్తారు.



సహజ మరణం కూడా సాయం అందిస్తున్నారు. 18 ఏళ్ల నుంచి 59 సంవత్సరాలలోపు వారు సహజ మరణమైతే రూ. 2 లక్షలు అందజేస్తారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులను విడుదల చేసింది. అక్టోబర్ 1 నుంచి లబ్ధిదారులకు వెలుగు సిబ్బంది చంద్రన్న బీమా పత్రాలను లబ్ధిదారులకు అందించనున్నారు. ఈ పథకాన్ని గాంధీజయంతి రోజు ముఖ్యమంత్రి లాంచనంగా ప్రారంభించనున్నారు.

బీమా పొందడం సులువు

ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినట్లయితే గంటలోగా చంద్రన్న బీమా పథకం కాల్‌సెంటర్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలి. కాల్‌సెంటర్‌కు అందిన సమాచారంతో బీమా మిత్ర దహన కార్యక్రమాలకు తక్షణమే రూ. 5 వేలు అందజేస్తారు. బీమా సొమ్మును క్లయిమ్ చేసేందుకు మరణ ధ్రువపత్రం, నామినీ ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం కావాల్సి ఉంటుంది. ప్రమాదవశాత్తు మరణిస్తే మరణ ధ్రువపత్రం, నామినీ ఆధార్ కార్డు, పోలీస్ వారి ఎఫ్ఐఆర్, పోస్టుమార్టం రిపోర్టు, బ్యాంకు పాస్ పుస్తకం, కుటుంబ సభ్యుల ధ్రువపత్రం (లీగల్ ఎయిర్) ఉండాలి. వీటిని బీమా మిత్రకు గాని, వెలుగు కార్యాలయంలో ఏపీఎం, సిబ్బందికి అందజేయాలి. అందించిన నెలలోగా బీమా సొమ్ము నామినీ బ్యాంకు ఖాతాకు జమ అవుతుంది.

- ఈదుబిల్లి వెంకటకిశోర్, ఏపీఎం, వెలుగు

పేదలకు వరం

ఎలాంటి ఆధారం లేకుండా కూలీ చేసుకుంటూ బతుకుతున్న పేదలకు చంద్రన్న బీమా ఒక వరం లాంటిది. కేవలం రూ. 15లు ప్రీమియం చెల్లిస్తే ఆ కుటుంబానికి అండగా ఉంటుంది ముఖ్యమంత్రి ఈ పథకాన్ని పెట్టారు. సహజ మరణానికి కూడా రూ. 2 లక్షలు చెల్లింపునకు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం హర్షనీయం. ప్రతీ పేదవాడి కుటుంబానికి ప్రభుత్వం మరింత భరోసా ఇస్తుంది. కుటుంబ యజమాని ప్రమాదశాత్తు మృతి చెందితే రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం ఇచ్చి ఆదుకోవడం చిన్న విషయం కాదు. తెలుపు రేషన్‌కార్డు (బీపీఎల్) ఉన్న ప్రజలంతా ఈ పథకంలోకి చేరాలి.

- వి.లావణ్యలత, ఎంపీటీసీ, చినఖేర్జిల

శానిటరీ నాప్‌కిన్స్‌పై జీఎస్టీ రద్దు చేయాలి

యూటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు నిర్మల

దాసన్నపేట : శానీటరీ నాప్‌కిన్స్‌పై జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని యూటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు జి. నిర్మల డిమాండ్ చేశారు. బుధవారం ఆర్ఎంబి సమీపంలోని యూటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన జీఎస్టీ బిల్లు అన్ని రంగాలపై ఏ స్థాయిలో ప్రభావం పడుతోందో గమనిస్తున్నామన్నారు. ఈ బిల్లు వల్ల విద్యారంగంలో కాగితాలపై పెన్నుల పై కూడా భారం తీవ్రంగా ఉందన్నారు. 16నెలలుగా పాఠశాలలకు అలాగే సంక్షేమ వసతి గృహాలకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నాపికిన్స్ సరఫరా నిలిపివేసిందని, గత రెండు సంవత్సరాలుగా వీటి కోసం బడ్జెటు కేటాయింపులు లేవని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసగా దేశ వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు గురువారం జాతీయ ఉమెన్స్ టీచర్స్‌ఫోరం పిలుపు మేరకు జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల

చికెన్ ధరలు

	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	92	83
విత్‌స్కిన్	154	137
స్కిన్‌లెస్	164	162

కోడి గుడ్లు (నెక్)

విశాఖపట్నం	రూ.360
విజయనగరం	రూ.364
శ్రీకాకుళం	రూ.364



మీకు తెలుసా?
వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!
మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి
అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే.. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేలపైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీ.పూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటిపైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500
(పునరుజ్జీవన కాలం)



18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్జ్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1950



1970

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1960



మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

ప్రస్తుతం

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

పదాలు కనుక్కోండి

L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K

YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY


చెప్పగలరా?

ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా?: ఉత్సాహం
జంతర్‌మంతర్: 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సౌభాగ్యం 4. మురిపెం

రంగులు వేయండి



టంగ్ ట్విస్టర్స్

1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాప్యం ▸ ....
4. రుపుమె ▸ ....

నార్త్ జోన్.. టోర్నీ ప్రారంభం



నాలుగు మైదానాల్లో తలపడిన జట్లు
హోరాహోరీగా సాగిన క్రికెట్ మ్యాచ్‌లు

విజయనగరం రూరల్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28నుంచి వచ్చేనెల 18వర కూ నిర్వహించాల్సిన నార్త్‌జోన్ క్రికెట్ పోటీలు బుధవారం రెండురోజుల ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. 28న సోమ వారం కేంద్ర మంత్రి పూసపాటి అశోక్‌గజపతి ప్రారంభం చే సినప్పటికీ వాతావరణం అనుకూలించకపోవడంతో ఎట్టకేలకు క్రికెట్ పోటీలు మొదలయ్యాయి. ఒకేసారి నాలుగు మైదానాల్లో క్రికెట్ పోటీలు ప్రారంభమవడంతో క్రీడాభిమానుల్లో సందడి నెలకొంది. ప్రధానంగా డెంకాడలోని క్రికెట్ అకాడమీ మైదానంలో ఐ.ఓ.సీ, ఆంధ్రా-11టీంలు హోరాహోరీగా తలపడ్డాయి. జిల్లా కేంద్రంలోని బాబామెట్టలోని విజ్జీ మైదానంలో కెన్యాదేశం నుంచి నెరోబాటీం, బరోడా టీంలు తలపడ్డాయి. చింతలవలస ఎంవీజీఆర్ కళాశాల మైదానంలో ఓఎంజీసీ టీంతో ఏపీఎం టీం తలపడింది. విశాఖపట్నంలోని వీడి సీఏ మైదానంలో హిమాచల్‌ప్రదేశ్, హెచ్‌పీసీ జ ట్లు తలపడ్డాయి. అయితే... నాలుగు మైదానాల్లో తలపడ్డ ఎనిమిది జట్లు మధ్య ఆట ఉత్కంఠగా సాగింది.తొలిరోజు జరిగిన మ్యాచ్‌లలో క్రీడాకా రులంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి భాపాటవాలను ప్రదర్శిం చారు. ఆంధ్రా, వర్సస్ ఐఓసీ జట్ల మధ్య జరిగిన క్రికెట్‌లో ఆంధ్రా టీమ్ కు చెందిన కెఎస్ భరత్ 49 పరుగులు చేసి నా టౌట్‌గా నిలిచాడు. ఎంవీజీఆర్ కళాశాల మైదానం లో జరిగిన ఆంధ్రా ప్రెసిడెంట్స్ వర్సెస్ ఓఎన్‌జీ ఎస్ టీంల మధ్య ఆట ఉత్కంఠతగా సాగింది. ఆంధ్రా టీంకు చెందిన బ్యాట్స్‌మెన్ అశ్విన్‌హెబ్బా ర్ 99 పరుగులు సాధించి చివరి క్షణంలో ఔట్ అయ్యాడు. అదే టీంకు చెందిన జయవర్ధన్ 85 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. 30నుంచి సెప్టెంబర్ 2వరకూ తొలి లీగ్‌మ్యాచ్ జరగ్గా, సెప్టెంబర్ 3నుంచి 6వరకూ రెండోమ్యాచ్, 9నుంచి 12 వరకూ మూడో మ్యాచ్ జరుగుతాయని వీటిల్లో అగ్రస్థానంలో నిలిచిన జట్లు ఫైనల్ మ్యాచ్‌లలో తలపడనున్నాయని నార్త్‌జోన్ క్రికెట్ పరిపాలనాధికారి త్రినాథ్ రెడ్డి తెలిపారు.



టాస్ వేస్తున్న అంపైర్లు



ఆంధ్ర, ఇండియన్ ఆయిల్ జట్ల మధ్య హోరాహోరీగా సాగుతున్న మ్యాచ్



వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో మాట్లాడుతున్న పుణేఠా

ఇళ్ల పట్టాల పంపిణీని..

వేగవంతం చేయండి

● భూపరిపాలన శాఖ ముఖ్య కమిషనర్ పుణేఠా

విజయనగరం కలెక్టరేట్:రాష్ట్రంలో అర్హులందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ వేగవంతం చేయాలని రాష్ట్ర భూపరిపాలనశాఖ ముఖ్య కమిషనర్ అనిల్‌చంద్ర పుణేఠా రెవెన్యూ అధికారులను ఆదేశించా రు. ఈమేరకు బుధవారం విజయవాడ నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్, డీఆర్వో, ఆర్డీవోలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాల వారీగా అ ర్హులైన వారికి పట్టాల పంపిణీ చేయడంతో పాటు... జీవో నెంబరు 135, 299 ప్రాప్తికి ఆక్రమణలను 2014 జనవరి 1ని కటాఫ్ డేట్‌గా పరిగణించి క్రమబద్ధీకరించాలని సూచించారు. పరాధీనంలో ఉన్న భూముల కేసులను త్వరితగతిన పరిష్కరించి సంబంధిత వ్యక్తు లకు అప్పగించాలని ఆదేశించారు. అలాగే రైతులకు రుణ అర్హత పత్రాలను జారీ చేయాలన్నారు. భూములను ఎఫ్ఎంబీ డిజిటలై జేషన్ చేయడంతో పాటు డిజిటలైజేషన్‌లో లోపాలు లేకుండా చూ డాలన్నారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ శ్రీకేశ్‌లఠ్కర్ మా ట్లాడుతూ.. బీపీఎల్‌కు చెందిన 825 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని వివరించారు. అలాగే.. 755 మంది రైతులకు రుణ పత్రాల మంజూరు... విద్యార్థుల సేవలో రెవెన్యూ శాఖ కార్య క్రమానికి 87,595 దరఖాస్తులు శతశాతం పరిష్కరించామ న్నారు. వీడియో కాన్ఫరెన్సులో డీఆర్వో ఆర్ఎస్ రాజకుమార్, ఆర్డీవో శ్రీని వాస మూర్తి, సర్వేశాఖ సహాయ సంచాలకుడు ఎం.గోపాలరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి రమణమూర్తి ఉన్నారు.

సమష్టిగా.. సాగండి!

● మొక్కలు నాటి సంరక్షించుకుందాం
● మరుగుదొడ్ల లక్ష్యాలను చేరుకోవాల్సిందే..
● ఎన్టీఆర్ ఇళ్ల బిల్లులు వేగవంతం చేయండి
● అధికారులకు కలెక్టర్ వివేక్‌యాదవ్ ఆదేశం



ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

శృంగవరపుకోట రూరల్: సమష్టిగా ముందుకు సాగితే ప్రతిపనిలో విజయం సాధించవచ్చునని కలెక్టర్ వివేక్‌యాద్‌వ్ అ న్నారు. ఈమేరకు బుధవారం బొడ్డవర పం చాయతీ లచ్చుందొరపాలెం గిరిజన గ్రామం లో ఆయన పర్యటించారు. సర్పంచ్ తిరుమల రాజు పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో తొలుత గ్రామంలో అమలవుతున్న ఎ వెన్యూ ప్లాంటేషన్, ఎన్టీఆర్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలుచోట్ల మొక్కలు నాటారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ.. మొక్కల సంరక్షణ బాధ్యత అం దరూ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 727 కిలోమీటర్ల పరిధిలో ఎవెన్యూ ప్లాంటేషన్ లక్ష్యం నిర్దేశించడం జరిగింద న్నారు. జిల్లాకు 10,900 ఎన్టీఆర్ గృహాలను ప్రభుత్వం మం జూరు చేసిందనీ.. ఇందులో 2,200 నిర్మాణాలు ఇంకా ప్రారంభం కావాల్సి ఉందన్నారు.ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న వారికి బిల్లులు చెల్లించాలని ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్మా ణంలో నిర్ధేశిత లక్ష్యాలు అధికారులు పూర్తిచే యకుంటే.. శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మరో 30 ఇసుకరేవులు..

అలాగే..జిల్లాలో ఇసుక కొరత తీర్చేందుకు ఇ ప్ప టికే ఉన్న35 రేవులతో పాటుమరో 30 రేవులకు అను మతిఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

● గ్రామాల విలీనానికి ఏర్పాట్లు

ఎస్.కోటలోని పలు గిరిజన ప్రాంతాలను ఐటీడీఏలో విలీనం చేసేందుకు యోచిస్తున్న ట్లు కలెక్టర్ వివరించారు. మండలంలోని గిరి శిఖర గ్రామాలు పార్వతీపురం ఐటీడీఏ పరిధి లో లేనందున ఇక్కడ గిరిజనులకు నష్టం జ రుగుతుందని కలెక్టర్ దృష్టికి విలేఖరులు తీసు కెళ్లగా ఆయన స్పందించారు.

అటవీశాఖ అధికారులతో చర్చించి చంద్ర న్న బాటలో భాగంగా ఇక్కడ రహదా రులు వేసేందుకు చర్యలు చేపట్టాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్-2 నాగేశ్వరరావు, డీఆర్‌డీఏ ఏపీడీ మురళీ, ఎంపీపీ రెడ్డి వెంకన్న, కొ త్తవలస మార్కెటింగ్ కమిటీ వైస్ ఛైర్మన్ ఇందుకూరి సావిత్రమ్మ, మండల ప్రత్యేకాధి కారి రమణమూర్తి, హౌసింగ్ డీఈ గౌరీ శంకర్, తహసీల్దార్ ఎం.అరుణకుమారి, ఎంపీడీవో జె.మన్మథరావు, ఏఈ రామచంద్ర రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సత్యకిశోర్, ఇరిగే షన్ ఏఈ హనుమంతురావు, పీఆర్ జెఇ అ ప్పారావు. ఏపీవో బొత్స చినప్పయ్య, ఏపీఎం అప్పలనాయుడు, ఆర్ఐ సన్యాసినాయుడు, టీ డీపీ నాయకులు తిరుమలరాజు సాంబ్రాజు, ఇందుకూరి శ్రీనువాసరావు, ఆడారి సూరప్ప రావు తదితరులు ఉన్నారు.

ఇసుక కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

లక్కవరపుకోట : ఇసుకను కృత్రిమ కొర త సృష్టిస్తే చర్యలు తప్పవని ఎస్‌కోట మండ లం గోపాలపల్లి ఇసుకరీచ్ నిర్వహణపై జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశా రు. గొల్జాం, మార్లాపల్లి గ్రామాల్లో ఆయన బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా గొల్జాం గ్రామం శ్మశానవాటిక, కళ్లేంపూడి ర హదారి వెంబడి మొక్కలను నాటారు. అనం తరం మార్లాపల్లి గ్రామంలో ఎన్‌టీఆర్ గృహ నిర్మాణాలు తీరును పరిశీలించారు .ఎస్‌కోట సమీపంలోని ఇసుకరీచ్‌ల నుంచి అధిక మొత్తం వసూళ్లు చేసి ఇసుకను అందజేస్తు న్నారనీ.. ట్రాక్టర్‌లను అనుమతించడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక ధరలను ని యంత్రించి అడిగిన వారికి ఇసుకను అందిం చే చర్యలు తీసుకోవాలని ఏజేసీ నాగేశ్వర రా వుకు సూచించారు.

జాతీయ పోటీలకు 'నవోదయ' విద్యార్థి

శృంగవరపుకోట రూరల్ : కీల్తంపాలెం నవోదయ విద్యాలయానికి చెందిన ఎని మిదో తరగతికి విద్యార్థి ఎస్‌పీ లోకేష్ నాయుడు జాతీయస్థాయి పోటీలకు ఎంపి కయ్యాడు. ఇటీవల గుంటూరు, పశ్చిమ గోదా వరిల్లో జరిగిన ఐసీటీ ప్రాజెక్ట్‌ల ప్రదర్శనలో ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ దామ అంజయ్య తెలి పారు. ఈమేరకు బుధవారం ఆయన మాట్లా డుతూ... తమ విద్యార్థి లోకేష్‌నాయుడు ఎ ఆర్ఇన్ (ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇన్ ఎడ్యు కేషన్) ప్రాజెక్ట్‌ను ప్రదర్శించాడన్నారు. దీన్ని ఉత్తమ ప్రాజెక్ట్‌గా గుర్తించి జాతీయ పోటీలకు ఎంపిక చేశారని వివరించారు. ఈ సంద ర్భంగా విద్యార్థిని ప్రోత్సహించిన బయాలాజీ అధ్యాపకుడు రాఘవేంద్రను ప్రిన్సిపాల్ అభి నందించారు.



అవార్డు అందుకుంటున్న లోకేష్‌నాయుడు

హ్యాండ్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు బొడ్డవలస విద్యార్థులు

సాలూరు రూరల్: రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు బొడ్డవలస సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ము గ్గురు ఎంపికయ్యినట్టు ప్రిన్సిపాల్ కేఎంపీ నా రాయణరావు తెలిపారు. ఈమేరకు బుధవా రం ఆయన విలేఖరులతో మాట్లాడారు. రా ష్ట్రస్థాయి ఎంపికలకు విజయనగరం రాజీవ్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి పో టీల్లో అండర్ 14, అండర్ 17 విభాగాల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీల్లో చోటు దక్కించుకున్నారన్నారు. అండర్ 14 విభాగం హ్యాండ్‌బాల్ పోటీల్లో ఎనిమిదో తరగతికి చెందిన జి.నరేంద్ర, అం డర్ 17 విభాగంలో పదో తరగతికి చెందిన కె.క్రాంతి, కె.ఉదయ్‌కుమార్ రాష్ట్రస్థాయి పో టీలకు ఎంపికయ్యారన్నారు. రాష్ట్రస్థాయి పో టీలకు ఎంపికైన విద్యార్థులను ఆయనతో పా టు వైస్ ప్రిన్సిపాల్ మూడడ్ల తిరుపతిరావు, పీడీ రాంబార్కి ఆదినారాయణ, పీఈటీ సీహె చ్ నగిరేష్ నాయుడు అభినందించారు.



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ తదితరులు

'మిలియన్ మార్చ్‌కి తరలి రండి'

నెల్లిమర్ల: కాంట్రిబ్యూటరీ పింఛను విధానం (సీపీఎస్)ను రద్దు చేయాలని డిమాండ్‌చేస్తూ సెప్టెంబరు ఒకటిన విజయవాడలో జరపతలపెట్టిన మిలియన్ మార్చ్‌లో ప్రభుత్వ ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఏపీఎన్జీవో అసోసియేషన్ నెల్లిమర్ల తాలూకా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌వీఆర్ కృష్ణారావు, గునాన పాపినాయుడు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. 2014 తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఈ విధానం గుదిబండలా తయారయిందని వారు పేర్కొన్నారు. ఉద్యోగులకు భద్రత కరువయిందని, ఈ విషయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని అన్నారు. ప్రభుత్వాన్ని కదిలించేలా ఉద్యోగులు ఉద్యమంలో పాల్గొనాలని కోరారు.

వేదా కాలుష్యంపై గ్రామస్థుల ఆగ్రహం

● యాజమాన్యాన్ని నిలదీసిన నడిపల్లి వాసులు ● పోలీసుల చొరవతో సద్దుమణిగిన వివాదం

నడిపల్లి(పూసపాటిరేగ): వేదాబయోప్యూయల్ పరిశ్రమ కాలుష్యంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమ నుంచి వెలువడే వ్యర్థాల కారణంగా తమ పంటపొలాలు పాడవుతున్నాయని, ఇదే కొనసాగితే భూగర్భజలాలు కాలుష్యమవుతాయని యాజమాన్యాన్ని నిలదీశారు. పరిశ్రమ వద్దకు చేరుకుని, లోపలికి అనుమతించాలని, తమ సమస్యపై చర్చిస్తామన్నారు. యాజమాన్యం అనుమతించకపోవటంతో పరిశ్రమలోకి చొచ్చుకుపోయే ప్రయత్నం చేశారు. దీంతో యాజమాన్యం గేటువద్దకు రావటంతో ఘర్షణ నెలకొంది. మహిళలు, స్థానిక నేత లంకలపల్లి శ్రీనివాసరావు పెద్దఎత్తున ఘర్షణకు దిగారు. అనంతరం పరిశ్రమలోకి వెళ్లిన గ్రామస్థులు వ్యర్థాలను బయటకు వదిలివేస్తున్న ప్రాంతానికి యాజమాన్యాన్ని తీసుకువెళ్లి చూపించారు. భారీగా వ్యర్థజలాలు పొలాల్లోకి వదలడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పొలాలు పాడవుతున్నాయన్నారు. పరిశ్రమపై స్థానికులు దాడి చేస్తున్నారంటూ పోలీసులకు యాజమాన్యం ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ కళాధర్‌తోపాటు, భోగాపురానికి చెందిన ఇద్దరు ఎస్ఐలు పోలీసులు చేరుకొన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమ వ్యర్థాలను గ్రామస్థులు సీఐ నరసింహారావుకు చూపించారు. దీనిపై సీఐ మాట్లాడుతూ కంపెనీ వ్యర్థాలను వెంటనే అదుపు చేయాలని, అందుకు తగ్గ చర్యలు తీసుకోవాలని యాజమాన్యానికి సూచించారు. 15 రోజుల్లో చర్యలు తీసుకుంటామని యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా స్థానిక నేత శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటికే కంపెనీకి కాలుష్య నియంత్రణ మండలి నోటీసులు అందజేసిందని, అయినప్పటికీ ప్రయోజనం లేదని, వ్యర్థాలతో తమ పొలాలు, ఆరోగ్యాలు నాశనమైతే బాధ్యులెవరని ప్రశ్నించారు. దీంతో వ్యర్థాల విడుదలను వెంటనే అరికట్టాలని సీఐ యాజమాన్యానికి గట్టిగా చెప్పడంతో స్థానికులు ఆందోళన విరమించి తిరుగుముఖం పట్టారు.



వ్యర్థాలను యాజమాన్యానికి చూపిస్తున్న నడిపల్లి గ్రామస్థులు



యాజమాన్యంతో చర్చిస్తున్న పోలీసులు

ఆయుర్వేద వైద్యానికి ప్రత్యేకత

నెల్లిమర్ల: వైద్య రంగంలో ఆయుర్వేదానికి ఎంతో ప్రత్యేకత ఉందని ప్రముఖ ఆయుర్వేద నిపుణులు డాక్టర్ రవివర్మ అన్నారు. సారిపల్లిలో ఆయుర్వేద మొక్కల పెంపకం చేపట్టి, వైద్యం అందిస్తున్న ఆయన స్థానిక ఆదిత్య పబ్లిక్ స్కూల్‌లో బుధవారం ఆయుర్వేద మొక్కలు - వాటి గుణాలు, ఆయుర్వేద వైద్యం తదితర అంశాలపై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లోపతి కన్నా ఆయుర్వేద వైద్యమే మేలన్నారు. ఆయుర్వేద వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి మొక్కలోనూ మనిషి ఆరోగ్యాన్ని మెరుగుపరచే గుణం ఉందన్నారు. సారిపల్లి కి సమీపంలో 1500 ఆయుర్వేద మొక్కలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పలు వ్యాధులకు ఏయేమొక్కలతో ఆయుర్వేద వైద్యం చేయవచ్చో వివరించారు. కరస్పాండెంట్ వి.సూరిబాబు, ప్రధానోపాధ్యాయిని అమృత పాల్గొన్నారు.

ఒమ్మిలో అన్న సమారాధన



అన్న సమారాధనలో పాల్గొన్న భక్తులు

నెల్లిమర్ల: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఒమ్మిలో హనుమాన్ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో బుధవారం భారీ అన్న సమారాధన జరిగింది. ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభిస్తోందని, ఈ ఏడాది 2 వేల మందికి అన్న సంతర్పణ చేశామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేస్తామన్నారు. నిమజ్జనం రోజున లడ్డూ వేలం నిర్వహిస్తామని గ్రామస్థులంతా పాల్గొనాలని కోరారు.

మహిళా సంఘాలు బలోపేతం కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ లక్ష్మణనాయుడు

నెల్లిమర్ల: పట్టణ మహిళా సంఘాలు బలోపేతం కావాలని మెప్మా పీడీ ఎం.లక్ష్మణనాయుడు సూచించారు. నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘాలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకు రుణాల ద్వారా స్వయం ఉపాధి కార్యక్రమాలు నిర్వహించి ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. కమిషనర్ టి.జయరామ్, సీవో గేదెల రాము తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే రోజా మాట్లాడే భాష మారాలి'

నెల్లిమర్ల: వైసీపీ ఎమ్మెల్యే రోజా తన భాషను మార్చుకోవాలని టీడీపీ దళిత విభాగం జిల్లా నాయకురాలు కింతాడ కళావతి అన్నారు. నెల్లిమర్లలో బుధవారం మాట్లాడారు. రోజా ఒక ప్రజా ప్రతినిధిన్న విషయం ఎప్పటికప్పుడు మరిచిపోతోందన్నారు. అసెంబ్లీలో ఆమె వ్యాఖ్యలకు ఇప్పటికే ఏడాది పాటు సస్పెన్షన్‌కు గురయిందని, అయినా ఆమె తీరులో గాని, భాషలో గాని మార్పు కనబడలేదని కళావతి ఎద్దేవా చేశారు. నంద్యాల ఎన్నికల్లో ఆమె తప్పుడు కూతలు విన్న ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని , ఈ విషయాన్ని రోజా తెలుసుకోవాలన్నారు.

యాజమాన్య పద్ధతులతో దిగుబడులు

సీతానగరం: వరిసాగులో యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ నిపుణులు జయలక్ష్మి తెలిపారు.

బర్లపేట రోడ్డుపై నడకా యాతనే!

● తేలిన రాళ్లు ● అడుగడుగునా గుంతలు

నెల్లిమర్ల: మండలంలోని గుషిణి పంచాయతీ మధుర బర్లపేట గ్రామం రోడ్డు అధ్వానంగా ఉంది. ఒక పక్క తేలిపోయిన రాళ్లు, మరో పక్క గుంతలతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. గ్రామం నుంచి గుషిణి రావాలన్నా, గుషిణి నుంచి తిరిగి వెళ్లాలన్నా అష్ట కష్టాలు పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. గుషిణి నుంచి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామానికి మట్టి రోడ్డుంది. సుమారు పదేళ్ల కిందట గ్రావెల్ వేసినా ఇపుడు ఆది కానరాలేదు. వర్షాకాలం వస్తే గ్రామస్థులు తీరని కష్టాలు పడుతున్నారు. గ్రామానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు వెళ్లాలన్నా నరకం అనుభవిస్తున్నారు. అసలే శివారు గ్రామం కావడం, అన్ని రంగాల్లో వెనుకబడి ఉండడంతో రహదారి గురించి పట్టించుకునే వారే లేరని వాపోతున్నారు. ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేసి రోడ్డును బాగు చేయాలని గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు జమ్ము సత్యరామ్మూర్తి డిమాండ్ చేశారు. తారు రోడ్డు మంజూరు చేయకపోయినా, కనీసం మెటల్ రోడ్డుకైనా నిధులివ్వాలని ఆయన డిమాండ్ చేశారు.



అధ్వానంగా మారిన బర్లపేట రోడ్డు



ప్రధానోపాధ్యాయురాలితో ఎంపికైన విద్యార్థులు

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

నెల్లిమర్ల: కొండవెలగాడకి చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి కుస్తీ, వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారు. అండర్ -17 విభాగంలో వెయిట్ లిఫ్టింగ్‌లో రెల్లి రాంబాబు, విజినిగిరి రాము, చుక్కా లక్ష్మి, అలాగే కుస్తీ పోటీలకు సాడి ఎల్లయ్యరెడ్డి, మొయిద అప్పయ్యమ్మ, ఆర్.సందీప్ ఎంపికయ్యారు. పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు విక్టోరియా రాణి అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిరాకిల్‌లో క్రీడా పోటీలు

భోగాపురం: ముక్కాం మిరాకిల్ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా బుధవారం పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ అర్జునరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. మంచి ప్రతిభ కనబరిచి పేరు తెచ్చుకోవాలన్నారు. అనంతరం వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించి గెలు పొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



చెస్ ఆడుతున్న విద్యార్థులు

మద్యం సీసాలు స్వాధీనం

భోగాపురం: మండలంలోని గుడివాడ గ్రామంలో అక్రమంగా మద్యం అమ్మకాలు చేయిస్తున్న ఓ వ్యక్తిని స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. గ్రామంలో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు సమాచారం రావడంతో స్థానిక ఎస్ఐలు తారకేశ్వరరావు, మహేష్ సిబ్బందితో కలిసి బుధవారం తనిఖీలు నిర్వహించారు. మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే గ్రామాల్లో ఎక్కడైనా అక్రమంగా మద్యం అమ్మకాలు చేసినా, బహిరంగంగా మద్యం సేవించినా చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్ఐలు హెచ్చరించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

సినిమాలు

నెల్లిమర్ల

సాయిసుభద్ర :	ఆనందో బ్రహ్మ
శ్రీనివాస :	జయ జానకి నాయక

పూసపాటిరేగ

శ్రీసాయికృష్ణ : ఫిదా, నేనేరాజు నేనేమంత్రి

భోగాపురం

శ్రీగోపాలకృష్ణ: జయ జానకి నాయక, నేనే రాజు నేనే మంత్రి

నాలుగు గ్రామాలకు విద్యుత్ అంతరాయం నేడు

బాడంగి: మండలంలో గురువారం నాలుగు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ ఇస్మాయిల్ ఆలీ తెలిపారు. ఈమేరకు గురువారం ఉదయం 6 నుంచి సాయంకాలం 5 గంటల వరకు బాడంగి, గొల్లాది, కామన్నవలస, లక్ష్మీపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. గజరాయనివలసలో 144 కేవీ విద్యుత్‌సబ్‌స్టేషన్ లైన్‌లో రైల్వే హెచ్‌టీ లైన్ నిర్మాణ పనులు జరుగుతున్న సందర్భంగా నాలుగు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

‘రహదారి విస్తరణకు సహకరించండి’



పట్టణంలో ఆర్డీవో సుదర్శనదొర పర్యటన

బొబ్బిలి: బొబ్బిలి-బలిజిపేట రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించాలి. పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పార్వతీపురం ఆర్డీవో ఎస్.సుదర్శనదొర కోరారు. ఈమేరకు బుధవారం రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోతున్న యజమానులను ఆయన మున్సిపల్ ఛైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి, వైస్ ఛైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడులను తోడ్కొని ఇంటింటికీ వెళ్లారు. ఈ సందర్భంగా ఆర్డీవో సుదర్శనదొర మాట్లాడుతూ.. జిల్లాలోని పలు పట్టణాలో రోడ్డు విస్తరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయని ఆయా ప్రాంతాల ప్రజలు రోడ్డు విస్తరణకు అనుకూలంగా స్పందిస్తున్నారని గుర్తుచేశారు. వారిని ఆదర్శంగా తీసుకుని బొబ్బిలి ప్రజలు సహకరించాలని కోరారు. బొబ్బిలి.. విద్య, పారిశ్రామిక రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిందనీ.. అనేక విద్యాసంస్థలు ఉండడం వల్ల బొబ్బిలికి ట్రాఫిక్ పెరిగిందన్నారు. ఈనేపథ్యంలో రోడ్డు విస్తరణ తప్పనిసరి అన్నారు. పేదలు, తెల్లకార్డు దారులు నష్టపోతే వారికి ప్రభుత్వం నుంచి పక్కా గృహాలు నిర్మించి ఇస్తామని భరోసా ఇచ్చారు. దీనిపై జిల్లా కలెక్టర్ కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని రాష్ట్ర మంత్రి సుజయకృష్ణరంగారావు కూడా అంగీకరించడంతో పేదలకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామన్నారు.

● టీడీఆర్ బాండ్లు దేనికీ పనికిరావు..

బొబ్బిలి పురపాలక సంఘం రోడ్డు విస్తరణలో నష్టపోయిన బాధితులకు ఇస్తామన్న టీడీఆర్ బాండ్లు దేనికీ పనికిరావని బలిజిపేటరోడ్డులోని బాధితుడు ఎం.సూర్యనారాయణ అధికారులతో వాగ్వాదానికి దిగాడు. ఆర్డీవో, ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్‌లు ఆయనకు ఒప్పించేందుకు యత్నం చేశారు. ఇంతలో ఆర్డీవో సుదర్శనదొరకు ఫోన్ రావడంతో ఆయన బయటకు వెళ్తున్న సమయంలో సూర్యనారాయణ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్మన్ ఎదుట ఆర్డీవోని అసభ్యక పదజాలాలతో దూషించాడు. దీనిపై.. వైస్ ఛైర్మన్ స్పందిస్తూ.. ఇలా దుర్భషాలాడడం సరికాదన్నారు. పట్టణాభివృద్ధిలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఆర్డీవో వెంట మున్సిపల్ కమిషనర్ శంకరరావు, రోడ్లు, భవనాలు, రెవెన్యూ శాఖాధికారులు పాల్గొన్నారు.

● నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత..

బొబ్బిలి, బలిజిపేట రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా బొబ్బిలి కోర్టు సెంటర్ నుంచి రాణిమల్లమ్మపేట పార్కు వరకు విద్యుత్ స్తంభాలు మార్పు చేస్తుండటం వల్ల గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పట్టణ ట్రాన్స్‌కో ఏఈ చక్రవర్తి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

ఘనంగా వినాయక నిమజ్జనం



పురవీధుల్లో వినాయకుడి ఊరేగింపు

బొబ్బిలి రూరల్: కృష్ణాపురంలో ఏర్పాటైన వినాయక మండపంలోని గణనాథుడికి బుధవారం ఘనంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. గురువారం సాయంత్రం ప్రత్యేక పూజల అనంతరం వినాయకుడిని ఊరేగించారు. కార్యక్రమంలో యువత అధిక సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.

అన్న అమృతహస్తం సద్వినియోగం చేసుకోండి

జగన్నాథపురం (బొబ్బిలి రూరల్): అన్న అమృతహస్తం పథకాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని సెక్టార్ సూపర్‌వైజర్ లీలావతి తెలిపారు. జగన్నాథపురంలో ఈ పథకానికి సంబంధించిన వంటపాత్రలను బుధవారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అన్న అమృత హస్తం పథకాన్ని సక్రమంగా అమ లు చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంకాలం 4 గంటల వరకు విధిగా అంగన్‌వాడీ కేంద్రాలను తెర వాలని ఆదేశించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రాధ ఉన్నారు.

‘నిరుద్యోగులకు భృతి ఇవ్వండి’

రామభద్రపురం: నిరుద్యోగులకు భృతి ఇవ్వాలని సీపీఎం బొబ్బిలి డివిజన్ కార్యదర్శి రెడ్డి వేణు డిమాండ్ చేశారు. ఈమేరకు స్థానిక ఆర్టీసీ కాంపెక్స్ ఎదుట బుధవారం నిరుద్యోగులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ... టీడీపీ ఎన్నికల సమయంలో ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీ అమలు చేయలేదని విమర్శించారు.. నిరుద్యోగులకు భృతి చెల్లించడానికి బడ్జెట్‌లో రూ. 500 కోట్లు కేటాయిం చినప్పటికి భృతి అందించడానికి విధి విధానాలు రూపొందించలేదన్నారు. నిరుద్యోగులకు రూ.5వేలు చొప్పున భృతి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బలస శ్రీను, ధర్మారావు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: ఎన్నికల ముందు టీడీపీ, బీజేపీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి రెడ్డి వేణు కోరారు. ఈమేరకు బుధవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పట్టణాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను తీసుకుంటుందని దీని వలన అనేక వర్గాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే పరిశ్రమలు మూతపడుతున్నాయనిఆరోపించారు. కార్యక్రమంలో పి.శంకరరావు, వి.శేషగిరి, వి.శ్రీనివాసరావు, వి.ఇందిర, ఎస్.గోపాలం, పుణ్యవతి పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

బొబ్బిలి: పట్టణంలోని చైతన్య విద్యానికేతన్ పాఠశాల్లో బొబ్బిలి అగ్నిమాపకాధికారి పక్కి చంద్రమౌళి ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బం దితో పాటు పాఠశాల నిర్వాహకుడు ఎస్.గౌరీశంకర్, ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

411 మంది కొత్త ఓటర్ల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు

బాడంగి: ఓటు కోసం దరఖాస్తులు చేసుకున్న 411 మంది వివరాలు ఆన్‌లెన్‌లో పూర్తిచేసినట్లు తహసీల్దార్ జనార్దనరావు తెలిపారు. వీరందరికి త్వరలో ఓటరు ఐడీ కార్డులు వస్తాయని పేర్కొఆన్నారు. 310 మందిని ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నట్లు, 144 మంది పేరు మార్పులు, తప్పులు సవరణలు చేసినట్లు ఈ సందర్భంగా వివరించారు.

ముగడలో సదస్సు నేడు

బాడంగి: రైతుసేవలో రెవెన్యూ శాఖ సదస్సు గురువారం ముగడలో నిర్వహస్తున్నట్లు ఆర్ఐ చంద్రశేఖర్ తెలిపారు. భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు ఇదో చక్కని వేదిక అని వివరించారు. దీన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు.

వీఆర్ఏకు వీఆర్వోగా పదోన్నతి

బాడంగి: కోడూరు వీఆర్ఏగా పని చేస్తున్న జి.గణపతికి వీఆర్వోగా పదోన్నతి పొందినట్లు డీటీ ధనం తెలిపారు. గణపతి వీఆర్వోగా మొరకముడిదాం మండలం సోమలింగాపురంలో విధుల్లో చేరుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.

గ్యాస్ సమాచారం

ఈ నెల 27న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 28న బుక్ చేసిన బొబ్బిలి పట్టణ వినియోగదారులకు గురువారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- ఆనందో బ్రహ్మ
శ్రీవాసవి	- జయ జానకి నాయక
వెంకటకృష్ణ	- ఫిదా
వెంకటేష్	- అనుక్షణం
శ్రీలక్ష్మి	- అర్జున్ రెడ్డి

పైపులైన్ పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న ఛైర్‌పర్సన్ అచ్యుతవల్లి

బొబ్బిలి: బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలోని ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు అధిగమించేందుకు రూ. 10 లక్షలతో కొత్తగా వేస్తున్న పైపులైన్ పనులను బుధవారం ఛైర్‌పర్సన్ అచ్యుతవల్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రిజర్వాయర్ పైకప్పు కూలిపోయిన కారణంగా పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా యుద్ధప్రాతిపదికన కొత్త పైపులైన్‌లు వేసి నేరుగా హెడ్ వాటర్ వర్క్స్ నుంచి 10 వార్డులకు తాగునీటి సరఫరా చేసేందుకు ఈ పనులు చేపడుతున్నామన్నారు.ఈమె వెంట వైస్ ఛైర్మన్ రమేష్ నాయుడు, కమిషనర్ శంకరరావు, కౌన్సిలర్ ప ట్టణ టీడీపీ అధ్యక్షుడు రాంబార్కి శరత్ పాల్గొన్నారు.

‘మిలీనియం మార్చ్ విజయవంతం చేయండి’

బొబ్బిలి రూరల్: సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహించనున్న మిలీనియం మార్చ్ విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెసీ రాజు తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ ఆవరణలో బుధవారం సీపీఎస్ రద్దు చేయాలని కోరు తూ ఏపీటీఎఫ్ శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాజశేఖర్, బలరాంనాయుడు పోలినాయుడు, సాయి, చంద్రశేఖర్, రామినాయుడు ఉన్నారు.

వరుస నాట్లతో వరిలో దిగుబడులు



నాట్లు విధానాన్ని పరిశీలిస్తున్న ఏవో

ఆరికతోట(రామభద్రపురం): వరిలో వరుస నాట్లు విధానాన్ని అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయాధికారి అనురాధ పండా సూచించారు. ఈమేరకు బుధవారం జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా ఆరికతోట గ్రామానికి చెందిన రైతులకు వరిలో అధిక దిగుబడి సాధించే విధానంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల వ్యవసాయ క్షేత్రాలను స్వయంగా పరిశీలించి ఆధునిక వ్యవసాయ విధానాలను వివరించారు. ఈ ఏడాది వరినాట్లు సమయానికి మించి ఉభాలకు సిద్ధం చేయడంతో ఆశించిన దిగుబడులు సాధించలేకపోవచ్చునని అన్నారు. అయితే... వరుసనాట్లు విధానాన్ని అవలంబిస్తే అధిక దిగుబడులు సాధ్యపడతాయన్నారు. వరిలో కలుపు నివారణకు సాదీ కలుపు నివారణ మందును లీటరు నీటికి 80 గ్రాములు కలిపి 20 కేజీల ఇసుకలో కలిపి వేయాలని సూచించారు. వందశాతం రాయితీపై జింకు సల్ఫేట్ పంపిణీకి సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏఈవో సురేష్, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

లింగాకర్షక బుట్టలపై అవగాహన

జీఎస్‌పురం(బొబ్బిలి రూరల్): జీఎస్‌పురంలో బుధవారం లింగాకర్షక బుట్టలపై ఏవో ఎం.శ్యాంసుందరరావు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాకర్షక బుట్టలు వరినారుమడుల్లో వేలాడదీస్తే రెక్కల పురుగులు లింగాకర్షక బుట్టలకు ఆకర్షిస్తాయన్నారు. పంటకు ఆకుముడత తెగుళ్లు, అగ్గి తెగుళ్లు సోకవన్నారు. కార్యక్రమంలో ఏఈవో ఎన్.జోగినాయుడు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థులు



ఎంపికైన విద్యార్థినులతో ప్రత్యేక అధికారి

బొబ్బిలి: విజయనగరంలో ఈనెల 28న జరిగిన జిల్లాస్థాయి స్కూల్‌గేమ్స్ తైక్వాండో పోటీల్లో అండర్-17 విభాగంలో పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ బంకురు ప్రసాద్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... త్వరలో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఇక్కడి విద్యార్థినులు బి.అఖిల, ఎం.ఈశ్వరి, ఆర్.కుసుమ ఎంపికైనట్లు వివరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు విద్యాలయం ప్రత్యేకాధికారి ఎన్.ఛాయాదేవి, వ్యాయామ ఉపాధ్యాయిని గౌరీమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ అదాలత్‌కు వినతులు వెల్లువ

రింగురోడ్డు: దాసన్నపేటలోని విద్యుత్ భవనంలో బుధవారం విద్యుత్ అదాలత్ ఏర్పాటు చేశారు. ఎస్‌ఈ గంగాధరరావు విద్యుత్ వినియోగదారుల నుంచి వినతులు స్వీకరించారు. గుర్ల మండలం జమ్ము ప్రాంతంలో ఏజీఎల్ సర్వీసుకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లు పని చేయడం లేదని, ద్వారపూడి గ్రామంలో ప్రైవేటు భూమిలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ వేరేచోటికి తరలించాలని ఫిర్యాదులు అందాయి. అలాగే అధిక బిల్లులు, వేలాడుతున్న వైర్లు, తదితర సమస్యలపై ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. వీటిని పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఎస్‌ఈ చెప్పారు.


వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులతో పాఠశాల హెచ్‌ఎం, సిబ్బంది

'నారాయణ'లో ఎల్లో డే వేడుకలు

దాసన్నపేట: రింగురోడ్డులోని నారాయణ పాఠశాలలో బుధవారం ఎల్లో డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఎస్.చంద్రమౌళి మాట్లాడుతూ పసుపురంగు సానుకూల దృక్పథాన్ని కలిగిస్తుందన్నారు. విజ్ఞానానికి, మేధస్సుకు చిహ్నంగా పసుపు రంగును వర్ణించవచ్చని చెప్పారు. విద్యార్థులకు కొత్తకొత్త విషయాలు తెలియజేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు పసుపు రంగు దుస్తులు వేసుకుని సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.గిరిజా ప్రసన్న, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్యాస్ డీలర్లపై చర్యలు తీసుకోండి

రింగురోడ్డు: పట్టణంలోని గ్యాస్ డీలర్లు డెలివరీ బాయ్స్‌కు కనీస వేతనాలు ఇవ్వడం లేదని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆహార సలహా సంఘ సభ్యుడు ఎస్.అచ్చిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ డీలర్లు రోజువారీ కూలీలతో గ్యాస్‌ను ఇంటింటికీ సరఫరా చేయిస్తున్నారన్నారు. వినియోగదారుల నుంచి రూ.35 నుంచి రూ.60లు వరకు అధికంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. సిలిండర్లు తూకం వేయకుండానే పంపిణీ చేస్తున్నారన్నారు. ఈవిషయమై తహసీల్దార్ దృష్టికి సైతం తీసుకువెళ్లామని, అయినా పట్టించుకోవడం లేదని తెలిపారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, డీలర్ల అరాచకాలపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళతామని చెప్పారు.

గుర్తింపు కార్డుల పంపిణీ


గుర్తింపు కార్డులతో విద్యార్థులు

రింగురోడ్డు: దేశ భవిష్యత్ విద్యార్థులపైనే ఆధారపడి ఉందని పోలీసు హెల్ప్ డెస్క్ ఏఎస్‌ఐ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం నాగోజిపేటలోని లార్డుకిచనర్ మెమోరియల్ పురపాలక ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులకు గుర్తింపు కార్డులను ఆయన పంపిణీ చేశారు. లిఫ్టింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈకార్డులను హిమానీ కిడ్స్ ప్రీస్కూల్ కరస్పాండెంట్ సతీష్ సమకూర్చారు. ఈ సందర్భంగా ఏఎస్‌ఐ మాట్లాడుతూ విద్యార్థులకు నైతిక విలువలపై బోధించాలన్నారు. కార్యక్రమంలో కంది గౌరీకుమార్, సంస్థ ఉపాధ్యక్షుడు ఎస్.అచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి భోగరాజు సూర్యలక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారాన్ని అందించండి

దాసన్నపేట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన ఆహారపదార్థాలు అందించాలని జిల్లా ఆహార విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు ముద్దాడ మధు అన్నారు. బుధవారం సాకేటివారి వీధిలోని మున్సిపల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ పాఠశాలల్లో మెనూ ప్రకారం వండాలన్నారు. కాంట్రాక్టర్లు పాఠశాలకు చిన్నచిన్న గుడ్లను అందిస్తున్నారని తెలిపారు. వాటి స్థానంలో పెద్దవి సరఫరా అయ్యేలా చూడాలన్నారు

నెల రోజులే గడువు!



ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

● జోరందుకున్న రోడ్డు విస్తరణ పనులు ● ఆక్రమణల తొలగింపు దాదాపు పూర్తి ● సెప్టెంబరు 20 నాటికి పనులు పూర్తికష్టమే

విజయనగరం టౌన్/క్రైం: పైడిమాంబ సిరిమానోత్సవం సమీపిస్తోంది. ఇంకా నెల రోజులే గడువు ఉంది. ఈలోగా ప్రధాన రహదారుల విస్తరణ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. సెప్టెంబరు నెలాఖరు నాటికి నాలుగు రోడ్ల విస్తరణ పూర్తి చేసేందుకు నడుం బిగించారు. రింగురోడ్డు రైతుబజారు నుంచి కొత్తపేట నీళ్ల ట్యాంకు రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. 100అడుగుల రోడ్డు కావడంతో నిర్దేశించిన గడువులోగా పూర్తయ్యే పరిస్థితి కన్పించడం లేదు. ఇక కోట జంక్షన్ నుంచి సింహాచలం మేడ, అంబేద్కర్ జంక్షన్ (పాత బాలాజీ జంక్షన్) నుంచి సింహాచలం మేడ, సింహాచలం మేడ జంక్షన్ నుంచి ధర్మపురి ఐస్ ఫ్యాక్టరీ రోడ్డునకు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ వచ్చేనెల 20 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో మున్సిపల్ అధికారులు ఉన్నారు. కోట నుంచి సింహాచలం మేడ రోడ్డునకు సంబంధించి గత రెండు రోజులుగా పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. కోట ముందు వున్న ఒక గదిని కూడా కేంద్రమంత్రి అశోక్ గజపతి రాజు అనుమతితో తొలగించారు. మిగతా ఆక్రమణల తొలగింపు కార్యక్రమం శరవేగంగా జరుగుతోంది.. మరో వైపు ఆక్రమణల తొలగింపు, డెబ్రిస్‌ను తీసుకువెళ్లడం, కాలువల నిర్మాణం కూడా చేపడుతున్నారు. అంబేద్కర్ జంక్షన్ నుంచి సింహాచలం మేడ, సింహాచలం మేడ నుంచి ధర్మపురి ఐస్ ఫ్యాక్టరీ రోడ్లకు సంబంధించి కాలువలు ఏర్పాటు పూర్తి కావడంతో రోడ్ల పనులను ప్రారంభించారు. ఇప్పటి వరకు 50శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి.

ఆక్రమణల తొలగింపు


ఆక్రమణలు పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

గంటస్తంభం నుంచి కన్యకాపరమేశ్వరీ ఆలయం రోడ్డులో ఆక్రమణల తొలగింపు కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ రోడ్డు పనులను ఎప్పుడు ప్రారంభించాలన్న దానిపై స్పష్టత లేదు. ఇప్పటికే పట్టణంలోని అంబటి సత్తర్వు జంక్షన్ నుంచి కొత్తపేట నీళ్లట్యాంకు రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయి. అమ్మవారి పండుగలోగా ఈ రోడ్డును పూర్తి చేయాలనుకున్న ఆ రోడ్డు పని అలాగే వుండిపోయింది. ఇక తాజాగా గంటస్తంభం నుంచి కన్యకాపరమేశ్వరీ ఆలయం రోడ్డును ప్రారంభిస్తే, పండుగలోగా పూర్తి చేయకపోతే, పట్టణ ప్రజల నుంచి ఛీత్కారాలు ఎదుర్కొవలసి వస్తుందన్న అభిప్రాయం అటు పాలకుల్లోనూ, ఇటు అధికార యంత్రాంగంలో ఉంది.

స్వచ్ఛందంగా సహకరించండి

పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఒకటైన గంటస్తంభం-కన్యకాపరమేశ్వరి ఆలయం రోడ్డును విస్తరించే క్రమంలో ఆక్రమణల తొలగింపు చేపట్టాం. ఈరోడ్డులో ట్రాఫిక్‌కు నిరంతరం అంతరాయం కలుగుతోంది. తొలగింపులకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకురావాలి. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఐలాండ్స్‌ను ఏర్పాటు చేస్తాం.

– ఎల్.రాజేశ్వరరావు, ట్రాఫిక్ డీఎస్పీ

కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వాలు

● రేపు సామ్రాజ్యవాద వ్యతిరేక ర్యాలీ

● సీపీఎం డివిజన్ కార్యదర్శి శంకరరావు

దాసన్నపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేదలకు దోచేస్తున్నాయని సీపీఎం డివిజన్ కార్యదర్శి రెడ్డి శంకరరావు అన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదం నేడు ప్రపంచాన్ని పీక్కు తింటుందని, దీనిని నిరసిస్తూ శుక్రవారం సామ్రాజ్య వ్యతిరేక ర్యాలీని నిర్వహించనున్నామని తెలిపారు. బుధవారం ఎల్‌బీజీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విదేశీ పెట్టుబడిదారులను భారత్‌లో అనుమతించడం తగదన్నారు. వాల్‌మార్ట్, అమోజాన్, ఫ్లిప్‌కార్డు వంటి సంస్థలు భారత్‌లో వ్యాపారం చేసుకుని లక్షల కోట్లు దోచుకుంటున్నారని తెలిపారు. భారతదేశానికి మూలస్తంభాల్లాంటి రైల్వే, టెలికాం, పోస్టల్, ఎయిర్‌ఇండియా, ఎయిర్‌లైన్స్ వంటి సంస్థలతో పాటు బ్యాంకింగ్ రంగాల్లో విదేశీ పెట్టుబడులు ఎంతవరకు సమంజసమని చెప్పారు. ఈ నేపథ్యంలో దేశ రక్షణకోసం 1న దేశవ్యాప్తంగా సామ్రాజ్యవాద వ్యతిరేకంగా సీపీఎం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా కోట నుంచి ర్యాలీ నిర్వహిస్తున్నామని, పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. సమావేశంలో సీపీఎం నాయకుడు బి.రమణ, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

ప్రభుత్వ స్థలాల్లో మొక్కల పెంపకం

విజయనగరం రూరల్: పురపాలక, మండల పరిధిలో ఖాళీ స్థలాల్లో మొక్కలను నాటేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లా అటవీశాఖ అధికారి వేణుగోపాల్ అన్నారు. బుధవారం పురపాలక చైర్‌పర్సన్ ప్రసాదుల రామకృష్ణతో కలిసి కొండకరకాం గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో అటవీశాఖ అధికారులు పెంచుతున్న జామ, బొప్పాయి, వేప, నిమ్మ, టేకు మొక్కలను పరిశీలించారు. త్వరలోనే ఖాళీ స్థలాలను గుర్తించి జాబితాను అటవీశాఖ అధికారులకు అందజేస్తామని, వాటిలో వేలాది మొక్కలు పెంచాలని డీఎఫ్‌వోను ప్రసాదుల రామకృష్ణ కోరారు. అనంతరం 30వ వార్డులో చెరువులు, ఖాళీ స్థలాలను పరిశీలించారు.


స్థల పరిశీలన చేస్తున్న చైర్మన్, డీఎఫ్‌వో

అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపల్ కమిషనర్	9849905791
మున్సిపల్ ఇంజనీరు	9849906481
టౌన్ ప్లానింగ్ అధికారి	9849908119
మున్సిపల్ హెల్త్‌ఆఫీసర్	9849907018
టౌన్ సర్వేయర్	9849906486
మున్సిపల్ మేనేజరు	9849906951

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	44-00
టమోటా(హైబ్రిడ్)	42-00
వంకాయలు	27-00
బీరకాయలు	22-00
బెండకాయలు	24-00
కాకర కాయలు	22-00
క్యాబేజీ	18-00
గోరు చిక్కుడు	22-00
దొండకాయలు	30-00
క్యారెట్	34-00
బీట్‌రూట్	25-00
ఉల్లిపాయలు	23-00
బంగాళదుంపలు	10-00
అల్లం	58-00
పచ్చిమిర్చి	45-00
క్యాప్సికమ్	50-00
కీర దోస	20-00

బంగారం ధరలు

24క్యారెట్లు (10 గ్రాములు)	29,720-00
22 క్యారెట్లు	27,780-00
వెండి కిలో	40,000-00

దోచుకునేందుకే జీఎస్టీ

పాచిపెంట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేవారంగం పేరుతో జీఎస్టీని అమలు చేసి ప్రజలను దోచుకునేందుకు చూస్తున్నాయని సీపీఎం మండల కార్యదర్శి కోరాడ ఈశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఈమేరకు వ్యాపారులు, కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. చిన్న వ్యాపారులను దెబ్బతీసి కార్పొరేట్ శక్తులకు కాసులు కురిపించేలా ఉన్న జీఎస్టీని వ్యతిరేకించాలని ఆయన అన్నారు. వ్యాపారులు బొడ్డ సూర్యారావు, నాగేశ్వరరావు, బూర త్రినాధ, వ్యవసాయ కార్మిక, గిరిజన సంఘం నేతలున్నారు.


రాస్తారోకోలో కార్మికులు, వ్యాపారులు

158 మందికి నేత్ర వైద్య పరీక్షలు


నేత్ర పరీక్షలు చేస్తున్న డాక్టర్

సాలూరు: పట్టణ చినబజారు ఆర్యవైశ్య ధర్మశాలలో బుధవారం ఆర్యవైశ్య, యువజన సంఘాల ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 158 మంది రోగులకు శంకర్ ఫౌండేషన్ డాక్టర్ తేజస్విని వైద్య పరీక్షలు చేశారు. వారిలో 60మందికి ఆపరేషన్లకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు గంటా వెంకటరాజు, ఐ.నారాయణరావు, సభ్యులు రోగులకు సేవలందించారు. శంకర్ ఫౌండేషన్ సిబ్బంది తులసి, కేంప్ కో ఆర్డినేటర్ జోగారావులున్నారు.

మాతృభాషపై మక్కువ చూపాలి

● విశ్రాంత తెలుగుశాఖ రీడర్ గోపాలరావు


సాహితీ వేత్తలను సత్కరిస్తున్న సాహితీ మిత్ర బృందం సభ్యులు

సాలూరు: మాతృభాషపై ప్రతి ఒక్కరూ మక్కువ చూపాలని విశ్రాంత తెలుగు శాఖ రీడర్ డాక్టర్ ఎ. గోపాలరావు అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక ఆర్యవైశ్య ధర్మశాలలో సాహితీ మిత్ర బృందం ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. గతంలో శతకాలు నేర్పేవారని దానివలన నూతన పదాల పరిచయమయ్యేవని ఆత్రయం సంస్థ వ్యవస్థాపకుడు జర్జాపు ఈశ్వరరావు అన్నారు. సభకు జిల్లా రచయితల సంఘ అధ్యక్షుడు బీఎస్ఎన్ మూర్తి అధ్యక్షత వహించారు. సాహితీ వేత్తలంతా గోపాలరావుకు సాహితీపురస్కారాన్ని అందించి సత్కరించారు. మిత్రబృందం కార్యదర్శి కె. దాలినాయుడు, దవళ సర్వేశ్వరరావు, జేబీ తిరుమలాచార్యులు, శేషాద్రి సోమయాజులు, రావాడ కృష్ణ కుమారి, పువ్వలసిరి గోపి, కె. సత్యనారాయణ, సాబెరా బేగం పాల్గొన్నారు.

40కేవీ డీటీఆర్‌లు ఏర్పాటు


డీటీఆర్‌లను ప్రారంభిస్తున్న ఏడీ అప్పారావు

సాలూరు: పట్టణంలో లోఓల్టేజీ సమస్యతో ఉన్న కొంకివీధి, ముత్రాసువీధుల్లో కొత్తగా ఏర్పాటుచేసిన రెండు 40కేవీ డీటీఆర్‌లను బుధవారం ఏడీ వెంకట అప్పారావు ప్రారంభించారు. ఐపీడీఎస్ పథకం ద్వారా కొత్త ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణంలో ఎక్కడా విద్యుత్ లో, హైఓల్టేజీ సమస్య రాకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. పట్టణ వినియోగదారుల మండలి కార్యదర్శి జె. సీతారాం, ఏఈ పెద్దినాయుడు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహం అభివృద్ధికి కృషి: ఎస్ఐ

పాచిపెంట: వేటగానివలస గిరిజన ఆశ్రమ పాఠశాలకు మౌలిక సదుపాయాల కల్పిస్తామని పాచిపెంట ఎస్ఐ ఎ. సన్యాసినాయుడు అన్నారు. బుధవారం ఎస్ఐ దత్తత తీసుకున్న ఆశ్రమ పాఠశాలకు నాలుగు ఫ్యాన్‌లు, పది ట్యూబ్‌లైట్లను ఆయన అందించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు సదుపాయాలు కల్పించేందుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల అధికారులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

● వ్యవసాయ శాఖ ఏడీ వెంకటయ్య

పాచిపెంట: పంట దిగుబడికి యాజమాన్య పద్ధతులతో పాటు అధికారులు సూచించిన మెలకువలు పాటించాలని వ్యవసాయ శాఖ ఏడీ వి.వెంకటయ్య అన్నారు. బుధవారం మండలంలోని కొత్తవలసలో రైతు క్షేత్ర పాఠశాల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేస్తున్న సబ్సీడీపై వ్యవసాయ పరికరాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉభాలు, కోతలకు సంబంధిచిన యంత్రాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఒక్కో యూనిట్ ఖరీదు రూ. 2.50 లక్షలు అని తెలిపారు. ఎస్టీలకు 70 శాతం, ఇతరులకు 50 శాతం చొప్పున ప్రభుత్వం రాయితీ ఇస్తోందని చెప్పారు. పంట పొలాల్లో పసుపు పాలిథిన్ కవర్లు వేలాడదీయడం వల్ల తెల్లదోమ నివారించవచ్చునని తెలిపారు. విజయనగరానికి చెందిన రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ కె.ప్రకాశ్ జీవన ఎరువుల గురించి వివరించారు. ఏవో బి.గోవిందరావు, ఆత్మ డీపీఎం సతీష్, ఏపీఎం పద్మ, ఎంపీఈవో కె.విజయకుమార్, రైతులు మతల బలరాం, కె.పోలినాయుడు, గంట కృష్ణమూర్తి పాల్గొన్నారు.



వ్యవసాయ శాఖ ఏడీ వెంకటయ్య, రైతులకు సూచలిస్తున్న ఏడీఏ విజయ

సొంత విత్తనోత్పత్తితో ఫలితాలు

సాలూరు రూరల్: రైతులు సొంతంగా విత్తనోత్పత్తి చేసుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చునని విజయనగరం రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ కె. విజయ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలో బాగువలస,దత్తివలస, ఖరాసవలసల్లో విత్తనోత్పత్తిపై రైతులతో సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు విత్తనోత్పత్తి చేసుకునే విధానాలు వివరించారు.

ఈ సమావేశాలకు రైతులు అతి స్వల్పంగా హాజరయ్యారు. సాలూరు వ్యవసాయశాఖ ఏడీఏ వెంకటయ్య పాచిపెంట మండలం కొత్తవలసకు వెళ్లారు. ఆయన లేకపోవడంతో ఎఫ్‌టీసీ ఏడీఏ వచ్చిన సాలూరు వ్యవసాయశాఖ సిబ్బంది రైతులను సమీకరించడంలో విఫలం కావడంపై ఏడీఏ అసంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలిసింది.

లింగాకర్షక బుట్టలతో తెగుళ్లు దూరం

కవిరిపల్లి (సాలూరు రూరల్): ప్రకృతి సాగులో భాగంగా పంట చేలో లింగాకర్షక బుట్టలు పెడితే చీడపీడల బాధ తగ్గుతుందని మక్కువ ఏవో కొల్లి తిరుపతిరావు అన్నారు. బుధవారం కవిరిపల్లిలో పొలం పిలుస్తోందిలో ఆయన మాట్లాడారు. లింగాకర్షక బుట్టల వల్ల దానిలో ఉన్న ఎర మగ పురుగులను ఆకర్షిస్తుందన్నారు. దీని వల్ల కాండం తొలిచే పురుగుల ఉధృతి తగ్గుతుందన్నారు. రైతు పెంట తిరుపతి పొలంలోవీటితోపాటు పక్షి స్థావరాలను ఏర్పాటు చేశామన్నారు. ఎంపీఈవో వంశీ, సీఆర్పీలు పాల్గొన్నారు.


లింగాకర్షక బుట్టలు

పాడి రైతులకు రూ. 30 కోట్ల వడ్డీలేని రుణాలు

● విశాఖ డెయిరీ మేనేజర్ ప్రసాదరావు

సాలూరు రూరల్: విశాఖ డెయిరీ పాడిరైతులకు జిల్లాలో రూ.30 కోట్లు వడ్డీ లేని రుణాలందించనున్నట్లు డెయిరీ రామభద్రపురం మేనేజర్ రెడ్డి వరప్రసాదరావు తెలిపారు. బుధవారం శివరాం పురంలో సొసైటీ అధ్యక్షుడు రామ్మి సూర్యనారాయణ కలసి ఆయన విలేఖరులతో మాట్లాడారు. పాడి పశువు కొనుగోలుకు యూనిట్ విలువ రూ.30 వేలుగా నిర్ణయించారన్నారు. రైతులు వచ్చే నెల ఒకటి నుంచి దర ఖాస్తు చేసుకోవాలన్నారు. శివరాంపురంలో కల్యాణ మంటపం నిర్మాణం పూర్తయ్యిందన్నారు.

రామభద్రపురం యూనిట్ ఫస్ట్

ఉత్తరాంధ్రతోపాటు ఉభయ గోదావరి జిల్లాలో పాల సేకరణలో రామభద్రపురం యూనిట్ ప్రథమంగా నిలిచిందన్నారు. పాల నాణ్యతలో శివరాంపురం ప్రథమంగా నిలిచిందన్నారు. మంజూరైన పశు బీమా పరిహారాన్ని గంటా రాము, వేమల వెంకటరావు, బలిజిరెడ్డిలకు అందజేశారు. సూపర్‌వైజర్లు రవి, దుర్గారావు, కార్యదర్శి చింతల తిరుపతిరావు పాల్గొన్నారు.


పాడిరైతులకు బీమా చెక్కులనందిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు సత్కారం


సన్మాన సభలో ఉపాధ్యాయులు

ఎ.వెంకంపేట (సాలూరు): మక్కువ మండలం ఎ. వెంకంపేట హైస్కూల్‌లో బదిలీ ఉపాధ్యాయులకు బుధవారం హెచ్ఎం గొట్టాపు వాసు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు కె. జగన్నాథరావు, శ్రీనివాసరావు, జి.ప్రసాదరావు, సీహెచ్ అప్పయ్య, ఎస్. శ్రీ నివాసరావు, విజయనిర్మలను విద్యార్థులు సత్కరించిన వారిలో ఉన్నారు.

మహిళా రిజర్వేషన్ల చట్టం చేయాలి

● ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి


సదస్సులో మాట్లాడుతున్న ఐద్వా నేత లక్ష్మి

సాలూరు రూరల్: చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు వర్తించే విధంగా చట్టాన్ని తక్షణమే ఆమోదించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి వి. లక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం కరకవలసలో ఆమె ఆధ్వర్యంలో మహిళా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా మహిళలకు న్యాయం జరగడం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టం చేస్తామని బీజేపీ హామీనిచ్చి తుంగలో తొక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్‌వై నాయుడు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 24న గ్యాస్ బుక్ చేసుకున్న సాలూరు పట్టణం, శివరాంపురం, రొంపల్లి, బాగువలస, మక్కువ వినియోగదారులకు నేడు గ్యాస్ సరఫరా చేస్తారు.

సినిమాలు

సాలూరు

లక్ష్మి..	నేనే రాజు నేనే మంత్రి
శ్రీలక్ష్మి..	ఆనందో బ్రహ్మ
శ్రీరామ ..	జయ జానకి నాయక
వెంకటేశ్వర..	ఫిదా
సూర్యమహల్ ...	ప్రతిక్షణం



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

గరివిడి: కొండలక్ష్మీపురం ఆదర్శపాఠశాలలో 'నేను మెచ్చే ఉపాధ్యాయుడు' అంశంపై బుధవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు జరిగాయి. ఆశయ యూత్ అసోసియేషన్, భారత్ అసోసియేషన్ సంయుక్తంగా పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్.కె.ఎ. కుమార్, ఉపాధ్యాయులు ఎం.సురేష్, సుబ్బనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'రాయితీలను సద్వినియోగం చేసుకోండి'

చీపురుపల్లి రూరల్: ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చీపురుపల్లి వ్యవసాయ సబ్ డివిజన్ ఏడీ ఎన్. వి.వేణుగోపాల్ సూచించారు. ఈమేరకు బుధవారం పైలపేటలో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉత్తమ యాజమాన్య పద్ధతులు అవలంబించడం వల్ల మొక్క జొన్నలో మేలైన దిగుబడులు సాధించవచ్చునన్నారు. ప్రస్తుత సీజన్‌లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలను ఆశిస్తున్న తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా సూక్ష్మ పోషకాలను వినియోగించాలన్నారు. దీనికోసం వంద శాతం రాయితీపై అందిస్తున్న పోషకాలను రైతులు వినియోగించి, మంచి ఫలితాలను సాధించాలని ఆయన కోరారు. పచ్చిరొట్ట, పప్పు జాతి, పంటలతో పంటల మార్పిడి, మినుము, పెసరలో పల్లాకు తెగులు నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం చంద్రన్న రైతు క్షేత్రాలు పథకంలో భాగంగా ఎంపిక చేసిన రైతులకు జింక్, జిప్సమ్, బోరాన్, ఎరువులు రైతులకు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఏఓ ఎస్. రవీంద్రనాథ్, పైల త్రినాథ్, గవిడి అప్పలనాయుడుతో పాటు రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏడీ వేణుగోపాల్

భోజన పథకానికి రూ.లక్ష వితరణ



రూ. లక్ష చెక్కు అందజేస్తున్న సూర్యనారాయణ

గరివిడి: గరివిడిలోని ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెంటర్‌లో ప్రత్యేక అవసరాల పిల్లల భోజన పథకానికి బుధవారం లయన్స్ క్లబ్ రీజనల్ ఛైర్మన్ జి. సూర్య నారాయణ రూ.లక్ష వితరణగా ఇచ్చారు. ఈమేరకు ఫేకర్ సీఈఎం ఎస్ఎస్ శర్మకు రూ.లక్ష చెక్కు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ రీజనల్ ఛైర్మన్ టి.కమలాకరరావు, డిస్ట్రిక్ట్ గవర్నర్ పీఎస్ఎస్ వర్మ ఉన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గరివిడి : కొండపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం గరివిడి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సీమకుర్తి వెంకటరావు సావిత్రి దంపతులు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఇందుకోసం తమ సొంత నిధులను వెచ్చించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.బంగారాజు పాల్గొన్నారు.

ఘనంగా కుంకుమ పూజలు



కుంకుమ పూజల్లో మహిళలు

చీపురుపల్లి రూరల్: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని పుర్రేయవలసలో ఏర్పాటైన గణపతి మండపంలో బుధవారం కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. వరసిద్ధి వినాయక సేవాసంఘం ఆధ్వర్యంలో జరిగినకార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కంది పాపినాయుడు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో మెరుగైన ఫలితాలు



సేవలు అందిస్తున్న డాక్టర్ హిమబిందు

మెరకముడిదాం: ప్రత్యేకావసరాల పిల్లలకు ఫిజియోథెరపీతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని వైద్యాధికారి డి.హిమబిందు తెలిపారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం ఫిజియోథెరపీ వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో ఎనిమిది మంది ప్రత్యేకావసరాల పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించి సాధన చేయించారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి గర్భాపు సంజీవరావు, ఐఈఆర్టీ ఎం. సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

అధ్వానంగా చీపురుపల్లి రహదారి



గోతులుగా మారిన ప్రధాన రహదారి

చీపురుపల్లి: చీపురుపల్లి- పాలకొండ ప్రధాన రహదారి అధ్వానంగా ఉంది. గులివిందాడ అగ్రహారం వంతెన దాటిన తర్వాత రహదారిపై గోతులు ఏర్పడటంతో రాకపోకలకు అసౌకర్యం కలుగుతోంది. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి పాడై చాన్నాళ్ల కావస్తున్నా.. అధికారులు కనీస మరమ్మతులు చేపట్టడంలేదు. వర్షం పడితే గోతులు కనిపించే పరిస్థితి లేదనీ.. అసలే దిగువ ప్రాంతం కావడంతో వాహనాలు వేగంగా వెళ్తున్నప్పుడు అదుపు తప్పే ప్రమాదం ఉందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మతు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

మోహనరావుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



చీపురుపల్లి: పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్జీటీగా పని చేస్తున్న వావిలపల్లి మోహనరావు ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికయ్యారు. ఈమేరకు తూర్పుగోదావరి జిల్లా ర్యాలీ పట్టణానికి చెందిన భారతీ టాలెంట్ అసోసియేషన్ ఈ అవార్డుని ప్రకటించింది. మోహనరావు ఉపాధ్యాయుడుగా బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తూ.. వివిధ రంగాలపై ప్రజలకు యువతకు చైతన్యం కలిగిస్తున్న తీరును అసోసియేషన్ గుర్తించింది. వచ్చేనెల 3న తూర్పుగోదావరి జిల్లాలో నిర్వహించనున్న కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా మోహనరావుని పలువురు అభినందించారు.

'ఉపాధ్యాయ వృత్తిని పవిత్రంగా భావించండి'

చీపురుపల్లి రూరల్: ఉపాధ్యాయులు తమ వృత్తిని విత్తంగా భావించాలని ఎంఈవో జమ్ము మహలక్ష్మునాయుడు సూచించారు. రెల్లిపేట పాఠశాల ఉపాధ్యాయుడు బంకురు మోహనరావుకు బదిలీ అయిన నేపథ్యంలో బుధవారం ఆయనకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో నాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో ఏ ప్రభుత్వ ఉద్యోగికీ దక్కని గౌరవం ఉపాధ్యాయునికి ఉందని గుర్తుచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మీసాల కాశమ్మ, స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ బలగ పాపినాయుడు, హెచ్ఎం. వెంకటరమణ, ఉపాధ్యాయులు ఎన్. శంకరనారాయణ, సీఆర్పీ పి. వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడికి సన్మానం చేస్తున్న దృశ్యం

రేపటి నుంచి ఎరువుల విక్రయం

గరివిడి : ఎరువులు విక్రయాలను మండలంలో శుక్రవారం నుంచి చేపట్టనున్నట్లు వ్యవసాయాధికారి కె. ఉమామహేశ్వరి తెలిపారు. మండలంలో నాలుగు సొసైటీల ద్వారా ఎరువుల విక్రయాలు చేపట్టనున్నామనీ.. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

411 మంది కొత్త ఓటర్ల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు

బాడంగి: ఓటు కోసం దరఖాస్తులు చేసుకున్న 411 మంది వివరాలు ఆన్‌లైన్‌లో పూర్తిచేసినట్లు తహసీల్దార్ జనార్దనరావు తెలిపారు. వీరందరికి త్వరలో ఓటరు ఐడీ కార్డులు వస్తాయని పేర్కొన్నారు. 310 మందిని ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నట్లు, 144 మంది పేరు మార్పులు, తప్పులు సవరణలు చేసినట్లు ఈ సందర్భంగా వివరించారు.

గ్రామైక్య సంఘాలను బలోపేతం చేయండి

మెరకముడిదాం: గ్రామైక్య సంఘాలను మరింత బలోపేతం కావాలి. ఆ దిశగా కార్యాచరణ చేపట్టాలని వెలుగు ఏపీవో రాజ్యలక్ష్మి సూచించారు.. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్రామైక్య సంఘాల సభ్యులతో ఆమె సమావేశం నిర్వహించారు.. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలోని 44 గ్రామైక్య సంఘాలు ఉన్నాయనీ.. ప్రతినెల రెండు సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశాల్లో సంఘాల లావాదేవీలు, సంక్షేమఫలాలు నిర్వహణ తదితర అంశాలపై సభ్యులతో చర్చించాలని ఆదేశించారు. సంఘాలు మరింత పటిష్ట పరిచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా ఏపీఎం పి.నారాయణరావుకు సూచించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో వెలుగు సిబ్బంది ఉన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యలక్ష్మి

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- జయ జానకి నాయక
అమోఘ్	- నేనే రాజు నేనే మంత్రి
వంశీ	- వివిపి - 2
విష్ణు	- వివేకం
నటరాజ్	- ప్రతి క్షణం

నేడు సంగీత నృత్య కళాశాలలో 'ఆదిభట్ల' విగ్రహావిష్కరణ

విజయనగరం టౌన్: హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు కాంస్య విగ్రహాన్ని ఎంఆర్ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో గురువారం ఆవిష్కరించనున్నారు. ఆంధ్రప్రదేశ్ భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. విగ్రహ ప్రతిష్టాపనకు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు హాజరుకానున్నారు. గురువారం ఉదయం 8 గంటలకు కళాశాల నుంచి నారాయణదాసు చిత్ర పటంతో పట్టణంలో ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది, ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ పరుశురాం ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి.

సీపీఎస్ రద్దు చేసే వరకూ పోరాడుతాం

- ఎస్టీయూ సంఘ జిల్లా అధ్యక్షుడు పైడితల్లి

దాసన్నపేట: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేంతవరకు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో కలిసి పోరాడుతామని ఎస్టీ ఉపాధాయ సంఘ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి పైడితల్లి అన్నారు. బుధవారం దాసన్నపేటలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానం ద్వారా ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎంతో నష్టపోతున్నారని అన్నారు. సంఘం తరపున సీపీఎస్ విధానం రద్దేయ్యేవరకు పోరాడుతామని చెప్పారు. గిరిజన గురుకుల కళాశాల, పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ఆశ్రమ పాఠశాలలోల పదోన్నతుల్లో గిరిజనులకే ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పని చేస్తున్న గిరిజన పాధ్యాయులను మైదాన ప్రాంతాలకు బదిలీ అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు తవిటందొర, బంగారుదొర, సత్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రింగురోడ్డు: విజయవాడలో నిర్వహిస్తున్న సీపీఎస్‌ను రద్దు చేసి పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల ఉద్యోగులు నిర్వహిస్తున్న మిలియన్ మార్చ్ జయప్రదం చేయాలని జిల్లా బిసీ, ఓబీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బి.కె.వి.ప్రసాద్ అన్నారు. స్థానిక సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2004 తరువాత సీపీఎస్ పద్ధతిని ప్రవేశపెట్టడం వల్ల రిటైర్ ఉద్యోగులకు ఆర్థిక భద్రత లేదని, వేలాది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఉద్యోగులకు వ్యతిరేకమైన ఈ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కని, తక్షణం లక్షలాది ఉద్యోగులకు వ్యతిరేకమైన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేందుకు అన్నిశాఖల ఉద్యోగులు తలపెట్టిన మిలియన్ మార్చ్‌లో జిల్లాకు చెందిన ఉద్యోగులందరు పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం పాత పింఛను విధానం అమలు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోట్ల మూర్తి, ట్రెజరీ కార్యాలయ ప్రతినిధి పి. సురేష్, వి.రామరాజు, ఎ.రవికుమార్, ఎ.సంతోష్‌కుమార్, ఎన్. గణేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.





సీపీఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న ఎస్టీయూ, బీసీ ఉద్యోగుల సంఘ నాయకులు

నాలుగు గ్రామాలకు విద్యుత్ అంతరాయం నేడు

బాడంగి: మండలంలో గురువారం నాలుగు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ ఇస్మాయిల్ ఆలీ తెలిపారు. ఈమేరకు గురువారం ఉదయం 6నుంచి సాయంకాలం 5గంటల వరకు బాడంగి, గొల్లాది, కామన్న వలస, లక్ష్మీపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. గజరాయనివలసలో 144 కేవీ విద్యుత్‌సబ్‌స్టేషన్ లైన్‌లో రైల్వే హెచ్‌టీ లైన్ నిర్మాణ పనులు జరుగుతున్న సందర్భంగా నాలుగు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	: 08922-234523
ఎన్‌సీఎస్‌ఏజెన్సీ	: 08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	: 08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	: 08922-224301, 285288

ఆర్టీసీ సమాచారం

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911
టోల్‌ఫ్రీ నంబరు	1800 200 4599

ఎమర్జన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: అర్జున్‌రెడ్డి
శ్రీకృష్ణ	: జయజానకి నాయక
న్యూపూర్ణ	: నేనే రాజు నేనే మంత్రి
రంజని	: ఫిదా
శివరంజని	: ఆనందో బ్రహ్మ
హిమగిరి	: వివేకం
సప్తగిరి	: వివిపీ-2
లీలామహల్	: జయజానకి నాయక
ఎన్‌సీఎస్	: అర్జున్‌రెడ్డి

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

ఆనందో బ్రహ్మ, నేనే రాజు నేనే మంత్రి, అర్జున్‌రెడ్డి, వివేకం, జయజానకి నాయక, లై, ది జంటిల్మెన్ (హిందీ)

వ్యవస్థీకృత మార్పులకు దిక్సూచి 'లోక్‌సత్తా'

- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి
- 20ఏళ్ల ఉద్యమ ప్రస్థానం పుస్తకావిష్కరణ

దాసన్నపేట: దేశం, రాష్ట్రంలో ప్రజాస్వామ్య లొసుగులను ప్రజల భాగస్వామ్యంతో సరిచేసి వ్యవస్థీకృత మార్పులకు దిక్సూచీగా లోక్‌సత్తా నిలిచిందని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. బుధవారం ఆర్‌అండ్‌బీ సమీపంలోని పార్టీ కార్యాలయంలో 20ఏళ్ల ఉద్యమ ప్రస్థానం పుస్తకం విడుదల చేశారు. ఈసందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ దేశంలోనే అనేక సంస్థలను తీసుకువచ్చి తన ఐఏఎస్ కెరీర్‌ను వదిలిపెట్టి 1997 ఆగస్టు నెలలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థను డాక్టర్ జయప్రకాశ్ నారాయణ ఏర్పాటు చేసి ప్రజాఉద్యమాలకు నాంది పలికారన్నారు. డాక్టర్ జయప్రకాశ్‌నారాయణ 20 సంవత్సరాలుగా ప్రజా సమస్యలు, పాలనలో లొసుగులపై హేతుబద్దమైన సాక్ష్యాధారాలతో ప్రజల ముందు అనేక అంశాలు ఉంచారని అన్నారు. జాతీయ స్థాయిలో పరిపాలనలో పాలనాపరమైన సంస్కరణలు వందకు పైగా తీసుకువచ్చి విజయం సాధించారని అన్నారు. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం, గ్రామ న్యాయాలయాలు, మంత్రివర్గ కుదింపు న్యాయవ్యవస్థలో ప్రమాణాలు, టూజీస్పెక్ట్రమ్ లైసెన్సుల రద్దు, సహజవనరుల వేలం విధానం, జాతీయ ఆరోగ్య మిషన్, తదితర అంశాలపై జాతీయ స్థాయిలో ఉద్యమాలు తీసుకువచ్చారన్నారు. పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి మాట్లాడుతూ లోక్‌సత్తా ఉద్యమ సంస్థ మూడవ దశాబ్దంలోకి అడుగు పెట్టడం అభినందనీయమని డాక్టర్ జేపి ఐదు కోణాల్లో ప్రజలకు ఫలితాలు అందాలని కృషి చేశారని, ప్రజలకు స్వేచ్ఛ, స్వయం పరిపాలన, ప్రజల భాగస్వామ్యాధికారం, చట్టబద్ధపాలన, స్వయం దిద్దుబాటు ద్వారా ప్రజలకు మంచి జరగాలనే పార్టీని కూడా స్థాపించారన్నారు. సమావేశంలో పార్టీనాయకులు రాయి పద్మావతి, దామోదర్‌రావు, సత్యనారాయణ, ఎ.నాగభూషణం, ప్రసాద్, పద్మాకర్, కృష్ణారావు, తవిటినాయుడు, భాస్కర్, నాగేశ్వరరావు, సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లోక్‌సత్తా నాయకులు

'రహదారి విస్తరణకు సహకరించండి'

బొబ్బిలి: బొబ్బిలి-బలిజిపేట రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించాలి. పట్టణ అభివృద్ధిలో భాగ స్వాములు కావాలని పార్వతీపురం ఆర్డీవో ఎస్. సుదర్శనదొర కోరారు. ఈమేరకు బుధవారం రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోతున్న యజమానులను ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుత వల్లి, వైస్ చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడులను తోడ్కొని ఇంటింటికీ వెళ్లారు. ఈ సందర్భంగా ఆర్డీవో సుదర్శనదొర మాట్లాడుతూ.. జిల్లాలోని పలు పట్టణాలో రోడ్డు విస్తరణ పనులు చురుగ్గా జరుగు తున్నాయని ఆయా ప్రాంతాల ప్రజలు రోడ్డు విస్తరణకు అనుకూలంగా స్పందిస్తున్నారని గుర్తుచేశారు. వారిని ఆదర్శంగా తీసుకుని బొబ్బిలి ప్రజలు సహకరించాలని కోరారు. బొబ్బిలి.. విద్య, పారిశ్రామిక రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిందనీ.. అనేక విద్యాసంస్థలు ఉండడం వల్ల బొబ్బిలికి ట్రాఫిక్ పెరిగిందన్నారు. ఈనేపథ్యంలో రోడ్డు విస్తరణ తప్పనిసరి అన్నారు. పేదలు, తెల్లకార్డు దారులు నష్టపోతే వారికి ప్రభుత్వం నుంచి పక్కా గృహాలు నిర్మించి ఇస్తామని భరోసా ఇచ్చారు. దీనిపై జిల్లా కలెక్టర్ కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని రాష్ట్ర మంత్రి సుజయకృష్ణరంగారావు కూడా అంగీకరించడంతో పేదలకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న టీడీపీ నాయకులు

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

విజయనగరం రూరల్: రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధిని చూసే టీడీపీలో చేరానని అరకు శాసనసభ్యుడు కిడారి సర్వేశ్వరరావు అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుందని చెప్పారు. బుధవారం దుప్పాడలోని టీడీపీ శిక్షణా శిబిరంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అరవైఏళ్ల వయస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కష్టపడుతున్నారని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులకు శిక్షణ ఎంతో అవసరమన్నారు. అంతకుముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర శిక్షణ ఇన్‌చార్జి కలిశెట్టి అప్పల నాయుడు పాల్గొన్నారు

అలరించిన రాగమాలిక గీతాలాపన



అన్నమయ్య కీర్తనలు ఆలపిస్తున్న దృశ్యం

దాసన్నపేట: మెహర్ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రముఖ ఆధ్మాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం జరిగిన రాగమాలిక గీతాలాపన కార్యక్రమం ఆకట్టుకుంది. సంగీత విద్వాంసురాలు, ఆల్ ఇండియా రేడియో ఆర్టిస్టు మెహర్‌లత సారథ్యంలో విద్యార్థులు అన్నమాచార్య, త్యాగరాయ కీర్తనలను చక్కగా ఆలపించారు. మృదంగంపై పవన్ సహకరించారు.

'నిరుద్యోగులకు భృతి ఇవ్వండి'

రామభద్రపురం: నిరుద్యోగులకు భృతి ఇవ్వాలని సీపీఎం బొబ్బిలి డివిజన్ కార్యదర్శి రెడ్డి వేణు డిమాండ్ చేశారు. ఈమేరకు స్థానిక ఆర్టీసీ కాంపెక్స్ ఎదుట బుధవారం నిరుద్యోగులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ... టీడీపీ ఎన్నికల సమయంలో ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీ అమలు చేయలేదని విమర్శించారు.. నిరుద్యోగులకు భృతి చెల్లించడానికి బడ్జెట్‌లో రూ. 500 కోట్లు కేటాయించినప్పటికి భృతి అందించడానికి విధి విధానాలు రూపొందించలేదన్నారు. నిరుద్యోగులకు రూ.5వేలు చొప్పున భృతి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బలస శ్రీను, ధర్మారావు, రామారావుపాల్గొన్నారు.

బొబ్బిలి: ఎన్నికల ముందు టీడీపీ, బీజెపీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి రెడ్డి వేణు కోరారు. ఈమేరకు బుధవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పట్టణాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో పి.శంకరరావు, వి.శేషగిరి, వి.శ్రీనివాసరావు, వి.ఇందిర, ఎస్.గోపాలం పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థులు

బొబ్బిలి: విజయనగరంలో ఈనెల28న జరిగిన జిల్లాస్థాయి స్కూల్‌గేమ్స్ తైక్వాండో పోటీల్లో అండర్-17 విభాగంలో పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ బంకురు ప్రసాద్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... త్వరలో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఇక్కడి విద్యార్థినులు బి.అఖిల, ఎం.ఈశ్వరి, ఆర్.కుసుమ ఎంపికైనట్లు వివరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు ప్రత్యేకాధికారి ఎన్.ఛాయాదేవి, వ్యాయామ ఉపాధ్యాయిని గౌరీమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ

గంట్యాడ: స్థానిక పోలీసు సేష్టన్‌ను డీఎస్పీ ఎ.వి. రమణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటి వరకూ నమోదైన కేసులు వివరాలపై ఆరా తీశారు. రికార్డులును తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ ఆవరణను పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అర్జీదారులతో మర్యాదగా నడుచుకోవాలని సిబ్బందికి సూచించారు. విజ.యనగరం రూరల్ సీఐ లక్ష్మణరావు , ఎస్ఐ నారాయణరావు ఉన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ రమణ

అరకొరగా మద్య నిషేధం

● పాన్‌షాపులే కేంద్రాలుగా విక్రయాలు!
● పాలకుల వత్తాసు ● పట్టించుకోని యంత్రాంగం

గజపతినగరం రూరల్: బెల్టు షాపులను ప్రభుత్వం విధించిన నిషేధం పూర్తిస్థాయిలో అమలుకావడలేదు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అక్కడక్కడ బెల్టుషాపులు ఇంకా కొనసాగుతున్నాయి. అధికారుల కళ్లుగప్పి కొత్త కోణంలో నిర్వహి స్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో బెల్టుషాపుల నిర్వహకులను పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు పలువురుపై కేసులు నమెదు చేశారు. నెల రోజులనుంచి బెల్టు నిర్వాహకులు తిరిగివ్యాపారాలను జోరుగా సాగిస్తున్నారు. వీరికి పాలకులు, అధికారుల అండదండలుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పాన్‌షాపులను కేంద్రాలుగా ఏర్పాటు చేసుకొని విక్రయాలు జరుపుతున్నారు. ఒక్కో మద్యం సీసాపై రూ.10నుంచి 20 అదనంగా వసూలు చేస్తున్నారని మందుబాబులు అంటున్నారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ, కాంప్లెక్స్, రై ల్వేస్టేషన్ పరిసరప్రాంతాలు, నాలుగు రోడ్ల జంక్షన్ , ప్రభుత్వ ఆసుపత్రి జంక్షన్ తదితర ప్రాంతాల్లో బెల్టుషాపుల్లో విరివిగా విక్రయాలు జరుపుతున్నా రు. సంబంధిత అధికారులు కూడా పట్టించుకోవడంలేదని విమర్శలు వినవస్తున్నాయి. బెల్టు షా పుల నిర్వహకులవద్ద రెండు మద్యం సీసాల కం టె ఎక్కువ ఉంటే కేసులు నమోదు చేస్తామని అధికారుల హెచ్చరికలకే పరిమితమయ్యాయి. అలాగే కొన్ని గ్రామాల్లో గ్రామాల అభివృద్ధి పేరిట వేలం ద్వారా బెల్టుషాపులు నిర్వహిస్తున్నా వాటిపైనా అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.



పాన్ షాపులు

బెల్టుషాపు నిర్వహిస్తే ఉపేక్షించేదిలేదు

సర్కిల్ పరిధిలో ఎక్కడైనా బెల్టు షాపులు నిర్వహిస్తే ఉపేక్షించేదిలేదు. ఈ నెలలోనే 11మంది నై కేసులు నమెదు చేశాం. వారినుంచి 281మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నాం. ప్రతి గ్రామంలో అవగాహన కల్పిస్తున్నాం. నిబంధనలను ఉల్లఘించినందుకు ఇటీవల మెంటాలో మద్యంషాపును సీజ్ చేశారు. బెల్టు నిర్వహకులు పట్టుబడితే రూ. లక్ష వరకు జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నాం. **- రాజశేఖర్ నాయుడు, ఎక్సైజ్ సీఐ**

మద్యం షాపు తొలగించాలని వినతి



వినతి పత్రాన్ని అందజేస్తున్న మహిళలు

గజపతినగరంరూరల్: మండలకేంద్రంలో ఆంజనేయ స్వామి ఆలయం ఎదుట ఉన్న మండలవారి కాలనీలో రాత్రికి రాత్రికి ఏర్పాటుచేసిన మద్యంషాపు తక్షణమే తొలగించాలని పురిటిపెంట గ్రామ సర్పంచ్ మండల సురేష్‌తోపాటు పలువురు మహిళలు ఎక్సైజ్ శాఖ సీఐ రాజశేఖర్ నాయుడుకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ షాపు వల్ల మందుబాబులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. రాత్రి 11గంటల వరకు వీరంగం సృష్టిస్తున్నారన్నారు. గ్రామానికి దూరంగా మద్యం షాపు గ్రామానికి దూరంగా కాకుండా జనావాసాల మధ్య ఏర్పాటు చేయడం తగదని అన్నారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని సీఐ కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట పాత్రలు పంపిణీ



కార్యకర్తలకు వంట పాత్రలను అందజేస్తున్న దృశ్యం

పురిటిపెంట (గజపతినగరం రూరల్): పురిటిపెంట గ్రామ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు వంటపాత్రలను గురువారం గ్రామ సర్పంచ్ మండల సురేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఒక్కో కేంద్రానికి రూ.5 వేల విలువైన వంట పాత్రలతోపాటు కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్న అమృతహస్తం పథకాన్ని పూర్తిసాయిలో అమలు చేయాలనికార్యకర్తలకు పిలుపునిచ్చారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, ఈవోపీఆర్డీ జనార్దనరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విద్యావతి పాల్గొన్నారు.

మిలీనియం మార్చ్‌కి యూటీఎఫ్ మద్దతు

గజపతినగరం రూరల్: వచ్చెనెల 1 తలపెట్టనున్న మిలీనియం మార్చ్ ర్యాలీ కార్యక్రమం విజయవంతం చేయాలని యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు జి.వి. నారాయణ, ప్రధాన కార్యదర్శి అల్లు శంకరరావు గురువారం ఒక ప్రకటనలో కోరారు. కొత్తగా ప్రవేశపెట్టిన కంట్రిబ్యూటరీ పింఛన్ విధానం రద్దుచేయాలని కోరారు. ఈ విధానవల్ల ఉద్యోగుల నెల జీతంలో పదిశాతం షేర్ మార్కెట్‌లో పెట్టు బడులు పెట్టి ఆ వచ్చిన లాభాలతో పింఛన్ అందజేస్తామని తెలపడం హస్యాస్పదంగా ఉందని అన్నారు. పాత పింఛన్ విధానం కొనసాగించాలని కోరారు.

గజపతినగరం రూరల్: సీపీఎస్ విధానం రద్దుకోసం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు వచ్చెనెల 1న నిర్వహించనున్న చలో అమరావతి కార్యక్రమానికి విజయవంతం చేయాలని జేఏసీ తాలూకా యూనిట్ అధ్యక్షుడు కె. రామారావు కోరారు. విజయవాడలో నిర్వహించనున్న మిలీనియం మార్చ్‌లో తాలూకా పరిధిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, పింఛనుదారులు అధిక సంఖ్యలో పాల్గొవాలని పిలుపునిచ్చారు.

చట్టాలపై అవగాహన అవసరం

గజపతినగరం రూరల్: విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక న్యాయమూర్తి పి.నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీసాయివిద్యాపీఠ్‌లో విద్యార్థులకు ప్రాథమిక విధులు-హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలపై అవగాహన ఉంటే, సమాజంలో చిన్న చిన్న తప్పిదాలు జరిగే అవకాశం ఉండదన్నారు. విద్యార్థులు తాము నేర్చుకున్న జ్ఞానాన్ని గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో చిన్న , చిన్న తగాదాలతో కోర్టుల చుట్టు తిరుగుతు సమయాన్ని డబ్బును వృధా చేసుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో పలువురు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు

● ఎంపీపీ శ్రీదేవి

మరుపల్లి (గజపతినగరం రూరల్): రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి అన్నారు. గురువారం మరుపల్లి గ్రామంలో శతశాతం రా యితీపై జింక్ సల్ఫేట్‌ను 406మంది రైతులకు పది కేజీల చొప్పున పంపిణీ చేశారు. ఈ సందరంగా ఆమె మాట్లాడుతూ రైతులను అన్ని విధాలుగా ఆదు కొనేం దుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతులకు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులను పూర్తిస్థాయిలో నియమించినట్లు చెప్పారు. అధికారులు రైతులకు అందుబాటులోఉంటూ వారికి సూచనలు, సలహాలు అందజేయాలన్నారు. ఆధునిక సేద్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో టి.సంగీత, ఎంపీఈవోలు తదితరుల పాల్గొన్నారు.



రైతులకు జింక్‌ను పంపిణీ చేస్తున్న ఎంపీపీ

మెంటాడ: మండలంలో బడేవలన, పోరాం గ్రామాల్లో బుధవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏవో రాజశేఖర్ మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితుల వల్ల నారు ముదరడంతో నాట్లు వేసేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కలుపు మందు వాడకం, జింకులోప నివారణపై అవగాహన కల్పించారు. జీవన ఎరువులు వాడడం వివరించారు. వరి సాగుచేసిన గట్లపై కందులు, ఇతరత్రా కాయగూరల సాగువల్ల అధిక ఆదాయం పొందవచ్చన్నారు. తెగుళ్ల సోకకుండా తగిన మోతాదులో రసాయనిక ఎరువుల వాడాలన్నారు. పత్తి పంటలో సూక్ష్మధాతు లోపాలు, సవరణ, తెల్లదోమ నివారణకు చర్యలు ఏ విధంగా చేపట్టాలో ఆయన వివరించారు. క్షేత్రస్థాయిలో పొలాలను సందర్శించి సూచలిచ్చారు. కార్యక్రమంలో బడేవలస సర్పంచ్ తాడ్డి రామునాయుడు, ఏఈవో సౌజన్య , దామోదర్, ఎంపీఈవో శ్రీకాంత్ పాల్గొన్నారు.

నాట్లు సమయంలో జాగ్రత్త అవసరం

గంట్యాడ: వరినాట్లు వేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో గ్రేస్ హర్షలత అన్నారు. బుధవారం కొర్లాం, గింజేరు గ్రామాల్లో వేస్తున్న నాట్లను పరిశీలన చేశారు. పొలాల్లో కాలి బాటలు తీయడం వల్ల ఎరువులు వేయడానికి వీలుంగా ఉంటుందన్నారు. దోమపోటు కూడా ఉండదని చెప్పారు. కొర్లాం ఆదర్శ రైతు కరక శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.





సూక్ష్మ ఎరువును అందిస్తున్న వ్యవసాయ అధికారులు, గింజేరు పొలంబడిలో వ్యవసాయ సిబ్బంది

ప్లాంటేషన్‌పై అవగాహన



గిరిజనులతో మాట్లాడుతున్న ఫారెస్టు అధికారి రామారావు

మెంటాడ: మండలంలో ఆగూరు పంచాయతీ సంగంరెడ్డి వలస గిరిజన గ్రామ సమీపంలో ప్లాంటేషన్‌ను బుధవారం విజయనగరం సెక్షన్ పరిధిలో ఫారెస్టు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కె. రామారావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శివారు గిరిజన గ్రామం పనుకువానివలసలో గిరిజనులకు ప్లాంటేషన్‌పై అవగాహన కల్పించారు. జీటీ పేట సర్పంచ్ ఈదిబిల్లి సన్యాసమ్మ ఎర్రివానివలస వన సంరక్షణ సమితిలో సభ్యులుగా గిరిజనులను చేర్చాలని ఆయనకు వినతి పత్రం అందజేశారు. ప్లాంటేషన్ మొక్కలను సంరక్షించే బాధ్యత మనందరిపై ఉందని రేంజ్ అధికారి రామారావు కో రారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రాకోటి రాములు, గిరిజనులు తదిత రులు పాల్గొన్నారు.

హక్కులను కాపాడాలి

గంట్యాడ: చంద్రంపేట గ్రామంలోని సివిల్ రైట్స్‌పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నీలకంఠరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టం దృష్టిలో స మానమేనన్నారు. పౌర హక్కులకు భం గం కల్గకుండా చూడాల్సిన బాధ్యతపై ఉందని గ్రామస్థులకు సూచించారు. పౌర సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అదాలత్‌కు వినతులు వెల్లువ

రింగురోడ్డు: దాసన్నపేటలోని విద్యుత్ భవనంలో బుధవారం విద్యుత్ అదాలత్ ఏర్పాటు చేశారు. ఎస్ఈ గంగాధరరావు విద్యుత్ వినియోగదారుల నుంచి వినతులు స్వీకరించారు. గుర్ల మండలం జమ్ము ప్రాంతంలో ఏజీఎల్ సర్వీసుకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లు పని చేయడం లేదని, ద్వారపూడి గ్రామంలో ప్రైవేటు భూమిలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ వేరేచోటికి తరలించాలని ఫిర్యాదులు అందాయి. అలాగే అధిక బిల్లులు, వేలాడుతున్న వైర్లు, తదితర సమస్యలపై ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. వీటిని పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఎస్ఈ చెప్పారు.



వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులతో పాఠశాల హెచ్‌ఎం, సిబ్బంది

'నారాయణ'లో ఎల్లో డే వేడుకలు

దాసన్నపేట: రింగురోడ్డులోని నారాయణ పాఠశాలలో బుధవారం ఎల్లో డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఎస్.చంద్రమౌళి మాట్లాడుతూ పసుపురంగు సానుకూల దృక్పథాన్ని కలిగిస్తుందన్నారు. విజ్ఞానానికి, మేధస్సుకు చిహ్నంగా పసుపు రంగును వర్ణించవచ్చని చెప్పారు. విద్యార్థులకు కొత్తకొత్త విషయాలు తెలియజేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు పసుపు రంగు దుస్తులు వేసుకుని సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.గిరిజా ప్రసన్న, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్యాస్ డీలర్లపై చర్యలు తీసుకోండి

రింగురోడ్డు: పట్టణంలోని గ్యాస్ డీలర్లు డెలివరీ బాయ్స్‌కు కనీస వేతనాలు ఇవ్వడం లేదని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆహార సలహా సంఘ సభ్యుడు ఎస్.అచ్చిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ డీలర్లు రోజువారీ కూలీలతో గ్యాస్‌ను ఇంటింటికీ సరఫరా చేయిస్తున్నారన్నారు. వినియోగదారుల నుంచి రూ.35 నుంచి రూ.60లు వరకు అధికంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. సిలిండర్లు తూకం వేయకుండానే పంపిణీ చేస్తున్నారన్నారు. ఈవిషయమై తహసీల్దార్ దృష్టికి సైతం తీసుకువెళ్లామని, అయినా పట్టించుకోవడం లేదని తెలిపారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, డీలర్ల అరాచకాలపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళతామని చెప్పారు.

గుర్తింపు కార్డుల పంపిణీ



గుర్తింపు కార్డులతో విద్యార్థులు

రింగురోడ్డు: దేశ భవిష్యత్ విద్యార్థులపైనే ఆధారపడి ఉందని పోలీసు హెల్ప్ డెస్క్ ఏఎస్ఐ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం నాగోజిపేటలోని లార్డుకిచనర్ మెమోరియల్ పురపాలక ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులకు గుర్తింపు కార్డులను ఆయన పంపిణీ చేశారు. లిఫ్టింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈకార్డులను హిమానీ కిడ్స్ ప్రీస్కూల్ కరస్పాండెంట్ సతీష్ సమకూర్చారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులకు నైతిక విలువలపై బోధించాలన్నారు. కార్యక్రమంలో కంది గౌరీకుమార్, సంస్థ ఉపాధ్యక్షుడు ఎస్.అచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి భోగరాజు సూర్యలక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారాన్ని అందించండి

దాసన్నపేట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన ఆహారపదార్థాలు అందించాలని జిల్లా ఆహార విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు ముద్దాడ మధు అన్నారు. బుధవారం సాకేటివారి వీధిలోని మున్సిపల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ పాఠశాలల్లో మెనూ ప్రకారం వండాలన్నారు. కాంట్రాక్టర్లు పాఠశాలకు చిన్నచిన్న గుడ్లను అందిస్తున్నారని తెలిపారు. వాటి స్థానంలో పెద్దవి సరఫరా అయ్యేలా చూడాలన్నారు

నెల రోజులే గడువు!

● జోరందుకున్న రోడ్డు విస్తరణ పనులు ● ఆక్రమణల తొలగింపు దాదాపు పూర్తి ● సెప్టెంబరు 20 నాటికి పనులు పూర్తికష్టమే



ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

విజయనగరం టౌన్/క్రైం: పైడిమాంబ సిరిమానోత్సవం సమీపిస్తోంది. ఇంకా నెల రోజులే గడువు ఉంది. ఈలోగా ప్రధాన రహదారుల విస్తరణ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. సెప్టెంబరు నెలాఖరు నాటికి నాలుగు రోడ్ల విస్తరణ పూర్తి చేసేందుకు నడుం బిగించారు. రింగురోడ్డు రైతుబజారు నుంచి కొత్తపేట నీళ్ల ట్యాంకు రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. 100అడుగుల రోడ్డు కావడంతో నిర్దేశించిన గడువులోగా పూర్తయ్యే పరిస్థితి కన్పించడం లేదు. ఇక కోట జంక్షన్ నుంచి సింహాచలం మేడ, అంబేద్కర్ జంక్షన్ (పాత బాలాజీ జంక్షన్) నుంచి సింహాచలం మేడ, సింహాచలం మేడ జంక్షన్ నుంచి ధర్మపురి ఐస్ ఫ్యాక్టరీ రోడ్డునకు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ వచ్చేనెల 20 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో మున్సిపల్ అధికారులు ఉన్నారు. కోట నుంచి సింహాచలం మేడ రోడ్డునకు సంబంధించి గత రెండు రోజులుగా పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. కోట ముందు వున్న ఒక గదిని కూడా కేంద్రమంత్రి అశోక్ గజపతి రాజు అనుమతితో తొలగించారు. మిగతా ఆక్రమణల తొలగింపు కార్యక్రమం శరవేగంగా జరుగుతోంది.. మరో వైపు ఆక్రమణల తొలగింపు, డెబ్రిస్‌ను తీసుకువెళ్లడం, కాలువల నిర్మాణం కూడా చేపడుతున్నారు. అంబేద్కర్ జంక్షన్ నుంచి సింహాచలం మేడ, సింహాచలం మేడ నుంచి ధర్మపురి ఐస్ ఫ్యాక్టరీ రోడ్లకు సంబంధించి కాలువలు ఏర్పాటు పూర్తి కావడంతో రోడ్ల పనులను ప్రారంభించారు. ఇప్పటి వరకు 50శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి.



ఆక్రమణలు పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

ఆక్రమణల తొలగింపు

గంటస్తంభం నుంచి కన్యకాపరమేశ్వరీ ఆలయం రోడ్డులో ఆక్రమణల తొలగింపు కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ రోడ్డు పనులను ఎప్పుడు ప్రారంభించాలన్న దానిపై స్పష్టత లేదు. ఇప్పటికే పట్టణంలోని అంబటి సత్తర్వు జంక్షన్ నుంచి కొత్తపేట నీళ్లట్యాంకు రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయి. అమ్మవారి పండుగలోగా ఈ రోడ్డును పూర్తి చేయాలనుకున్న ఆ రోడ్డు పని అలాగే వుండిపోయింది. ఇక తాజాగా గంటస్తంభం నుంచి కన్యకాపరమేశ్వరీ ఆలయం రోడ్డును ప్రారంభిస్తే, పండుగలోగా పూర్తి చేయకపోతే, పట్టణ ప్రజల నుంచి ఛీత్కారాలు ఎదుర్కొవలసి వస్తుందన్న అభిప్రాయం అటు పాలకుల్లోనూ, ఇటు అధికార యంత్రాంగంలో ఉంది.

స్వచ్ఛందంగా సహకరించండి

పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఒకటైన గంటస్తంభం-కన్యకాపరమేశ్వరి ఆలయం రోడ్డును విస్తరించే క్రమంలో ఆక్రమణల తొలగింపు చేపట్టాం. ఈరోడ్డులో ట్రాఫిక్‌కు నిరంతరం అంతరాయం కలుగుతోంది. తొలగింపులకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకురావాలి. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఐలాండ్స్‌ను ఏర్పాటు చేస్తాం.

- ఎల్.రాజేశ్వరరావు, ట్రాఫిక్ డీఎస్పీ

కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వాలు

● రేపు సామ్రాజ్యవాద వ్యతిరేక ర్యాలీ

● సీపీఎం డివిజన్ కార్యదర్శి శంకరరావు

దాసన్నపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేదలకు దోచేస్తున్నాయని సీపీఎం డివిజన్ కార్యదర్శి రెడ్డి శంకరరావు అన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదం నేడు ప్రపంచాన్ని పీక్కు తింటుందని, దీనిని నిరసిస్తూ శుక్రవారం సామ్రాజ్య వ్యతిరేక ర్యాలీని నిర్వహించనున్నామని తెలిపారు. బుధవారం ఎల్‌బీజీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విదేశీ పెట్టుబడిదారులను భారత్‌లో అనుమతించడం తగదన్నారు. వాల్‌మార్ట్, అమెజాన్, ఫ్లిప్‌కార్డు వంటి సంస్థలు భారత్‌లో వ్యాపారం చేసుకుని లక్షల కోట్లు దోచుకుంటున్నారని తెలిపారు. భారతదేశానికి మూలస్తంభాల్లాంటి రైల్వే, టెలికాం, పోస్టల్, ఎయిర్ఇండియా, ఎయిర్‌లైన్స్ వంటి సంస్థలతో పాటు బ్యాంకింగ్ రంగాల్లో విదేశీ పెట్టుబడులు ఎంతవరకు సమంజసమని చెప్పారు. ఈ నేపథ్యంలో దేశ రక్షణకోసం 1న దేశవ్యాప్తంగా సామ్రాజ్యవాద వ్యతిరేకంగా సీపీఎం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా కోట నుంచి ర్యాలీ నిర్వహిస్తున్నామని, పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. సమావేశంలో సీపీఎం నాయకుడు బి.రమణ, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

ప్రభుత్వ స్థలాల్లో మొక్కల పెంపకం

విజయనగరం రూరల్: పురపాలక, మండల పరిధిలో ఖాళీ స్థలాల్లో మొక్కలను నాటేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లా అటవీశాఖ అధికారి వేణుగోపాల్ అన్నారు. బుధవారం పురపాలక చైర్‌పర్సన్ ప్రసాదుల రామకృష్ణతో కలిసి కొండకరకాం గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో అటవీశాఖ అధికారులు పెంచుతున్న జామ, బొప్పాయి, వేప, నిమ్మ, టేకు మొక్కలను పరిశీలించారు. త్వరలోనే ఖాళీ స్థలాలను గుర్తించి జాబితాను అటవీశాఖ అధికారులకు అందజేస్తామని, వాటిలో వేలాది మొక్కలు పెంచాలని డీఎఫ్‌వోను ప్రసాదుల రామకృష్ణ కోరారు. అనంతరం 30వ వార్డులో చెరువులు, ఖాళీ స్థలాలను పరిశీలించారు.



స్థల పరిశీలన చేస్తున్న చైర్మన్, డీఎఫ్‌వో

అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపల్ కమిషనర్	9849905791
మున్సిపల్ ఇంజనీరు	9849906481
టౌన్ ప్లానింగ్ అధికారి	9849908119
మున్సిపల్ హెల్త్‌ఆఫీసర్	9849907018
టౌన్ సర్వేయర్	9849906486
మున్సిపల్ మేనేజరు	9849906951

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	44-00
టమోటా(హైబ్రిడ్)	42-00
వంకాయలు	27-00
బీరకాయలు	22-00
బెండకాయలు	24-00
కాకర కాయలు	22-00
క్యాబేజీ	18-00
గోరు చిక్కుడు	22-00
దొండకాయలు	30-00
క్యారెట్	34-00
బీట్‌రూట్	25-00
ఉల్లిపాయలు	23-00
బంగాళదుంపలు	10-00
అల్లం	58-00
పచ్చిమిర్చి	45-00
క్యాప్సికమ్	50-00
కీర దోస	20-00

బంగారం ధరలు

24క్యారెట్లు (10 గ్రాములు)	29,720-00
22 క్యారెట్లు	27,780-00
వెండి కిలో	40,000-00

'మిలియన్ మార్చ్‌కు తరలి రండి'

కొత్తవలస : సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబరు 1న విజయవాడలో నిర్వహించే మిలియన్ మార్చ్‌కు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు తరలిరావాలని ఏపీసీపీఎస్ఈఏ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతురాజుల అప్పలరాజు, పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ మార్చ్‌కు హాజరయ్యేవారి కోసం బస్సు సౌకర్యం ఉచితంగా కల్పించామన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేవారు 8790428841; 8309866730 నంబర్లకు సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

వర్షాభావమే..!

- 'కొత్తవలస'ను కరుణించని వరుణుడు
- వరినాట్లకు సరిపడా కురవని వానలు

(కొత్తవలస)

జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురిసినా కొత్తవలస మండలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు పడకపోవడంతో రైతులు దిగులు చెందుతున్నారు. వర్షాలు కురిసినా ఏ గ్రామంలోనైనా చెరువులు పూర్తిగా నిండక పోవడంతో వరి నాట్లు కూడా పూర్తిస్థాయిలో పడడం లేదు. వరినార్లు ముదిరిపోతున్నాయనే ఆందోళనతో రైతులు చెరువుల్లోని ఉన్న కాస్త నీటిని ఇంజన్లతో తోడి ఉభాలు కానిస్తున్నారు. వర్షాలు పడ కపోతాయా అనే ఆశతో నాట్లు వేస్తున్నట్టు రైతులు చెబుతున్నారు. మండలంలోని రామలింగపురం, దేవాడ, ముసిరాం, చీడివలస, చీపురవలస, దెందేరు, సంతపాలెం, గనిశెట్టిపాలెం, గులివిందాడ, వీరభద్రపురం, నరపాం, వియ్యంపేట గ్రామాల్లో వర్షాలు భారీగా కురవకపోవడంతో ఎక్కడా నీరు లేని పరిస్థితి నెలకొంది.



నాట్లు పూర్తిస్థాయిలో జరగని పొలాలు

చెరువులు నిండితే వరి పంటపై కొంత వరకు ఆశలు ఉండేవని, చుట్టుపక్కల మండలాలలో విస్తృతంగా వర్షాలు పడినా మండలంలో మాత్రం చెరువులు నిండేంత పడకపోవడం ఆందోళన కలిగించే విషయమేనని రైతులు అంటున్నారు.



జిందాల్ పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

245 మందికి ఎంఆర్ టీకాలు

కొత్తవలస రూరల్ : వియ్యంపేట పీహెచ్‌సీ పరిధిలోని జిందాల్, సూర్యోదయ, అమరావతి పాఠశాలల విద్యార్థులకు, రామలింగపురంలోని అంగన్‌వాడీ చిన్నారులకు బుధవారం వైద్యసిబ్బంది ఎంఆర్ టీకాను వేశారు. 245మందికి ఈ టీకా వేసినట్టు వైద్యాధికారి ఎ.వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగరాజేశ్వరి, వైద్యసిబ్బంది ఎల్.సత్యారావు, ప్రసాద్, మనోరమ, శేషుకుమారి, ఏఎన్ఎంలు నాగమణి, అప్పలకొండ, కళావతి, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



వల్లభ్‌పంత్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

గోవింద్ వల్లభ్ పంత్‌కు నివాళి

శృంగవరపుకోట: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు గోవింద్ వల్లభ్‌పంత్ జయంతిని బుధవారం బాపూజీ సేవా సంఘంలో వ్యవస్థాపకుడు మోపాడ మరియదాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వల్లభ్‌పంత్ స్వాతంత్ర్య సమరంలో ఎనలేని సేవలు చేశారన్నారు. అనంతరం పంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అప్పారావు, కృష్ణ, రామస్వామి, కాంతమ్మ, బర్ల స్వామినాయుడు పాల్గొన్నారు.



పరీక్ష రాస్తున్న అభ్యర్థులు

'శారద'లో అప్రెంటీస్‌షిప్‌కు రాత పరీక్ష

కొత్తవలస: కంటకాపల్లిలోని శారద కర్మాగారంలో అప్రెంటీస్ శిక్షణకు బీటెక్ విద్యార్థులకు బుధవారం నరపాంలోని కోస్టల్ ఇంజినీరింగ్ కళాశాలలో రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 25 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ఎంపికైనవారికి ఇంటర్వ్యూలను నిర్వహించనున్నారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ కాలంలో నెలకు రూ.5000 వేతనం ఉంటుందని కోస్టల్ కళాశాల ఉపాధి కల్పనాధికారి అడపా శ్రీనివాస్ చెప్పారు.

రైతులకు పూర్తిస్థాయిలో పథకాలు చేరాలి

లక్కవరపుకోట: రైతుకు ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో అందజేయాలని వ్యవసాయాధికారులకు జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు సూచించారు. నర్సంపేటలో బుధవారం మండల వ్యవసాయాధికారి బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఈశ్వరరావు హాజరై మాట్లాడారు. రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు అందుబాటులో ఉండి, మేలైన అధిక దిగుబడులు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఆత్మ వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీనివాసరావు వరికి సోకే తెగుళ్లు, నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడీ లీలావతి, ఏడీ కె.మహారాజన్ తదితరులు పాల్గొన్నారు.

'కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా'



సత్యారావు కుటుంబాన్ని ఓదారుస్తున్న ఎమ్మెల్యే

శృంగవరపుకోట రూరల్ : ఇటీవల మృతిచెందిన టీడీపీ రేవళ్లపాలెం గ్రామ కమిటీ అధ్యక్షుడు గేదెల సత్యారావు కుటుంబాన్ని బుధవారం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త కేబీఏ రాంప్రసాద్ పరామర్శించారు. రూ.75వేల ఆర్థికసాయం అందించారు. అండగా ఉంటామని భరోసా కల్పించారు. ప్రభుత్వం నుంచి మరింత ఆర్థికసాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, నేతలు రాయవరపు చంద్రశేఖర్, డోకుల అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గణేషుడికి లక్ష గరిక పూజ

శృంగవరపుకోట : ఎస్.కోటలో నవగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వినాయక మండపంలో లక్ష గరికలతో పూజ చేశారు. వేపాడ మండలం బొద్దాం, జాకేరు గ్రామాలకు చెందిన భక్తులు ఈ పూజకు విచ్చేశారు. సంస్కృత పండితుడు భాస్కరశర్మ వేద మంత్రాలతో పూజ నిర్వహించారు. తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శోభా హైమావతి, గుల్లిపల్లి గణేష్, ఎంపీపీ రెడ్డి వెంకన్న, రాష్ట్ర డీలర్ల సంఘ అధ్యక్షుడు బుగత వెంకటేశ్వరరావు, నాయకులు కొణదం మల్లేశ్వరరావు, వసంత లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న శోభా హైమావతి తదితరులు

'ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోండి'



ముసిరాం గ్రామస్థులతో చర్చిస్తున్న మండల ప్రత్యేకాధికారి

కొత్తవలస : ప్రతి ఇంటికి కచ్చితంగా మరుగుదొడ్డి ఉండాలని మండల ప్రత్యేకాధికారి వై.సింహాచలం ముసిరాం గ్రామస్థులకు సూచించారు. బుధవారం ఆయన ఆ గ్రామంలో పర్యటించారు. సర్పంచ్ చింతల రామయ్యమ్మ, మాజీ సర్పంచ్ చింతల అప్పారావు, గ్రామస్థులతో చర్చించారు. మరుగుదొడ్ల నిర్మాణాలు ఎంతమేర అయ్యాయో అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్డి లేకుంటే నిర్మించుకోవాలని, నిధులకు సమస్య లేదని చెప్పారు. పారిశుధ్యం, పచ్చదనంపై కూడా చర్చించారు. గ్రామానికి చెందిన ప్రాథమికోన్నత పాఠశాలకు జాతీయస్థాయిలో స్వచ్ఛ విద్యాలయ పురస్కారం వచ్చినట్టు సర్పంచ్.. ప్రత్యేకాధికారితో చెప్పగా, ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.నారాయణరావు,ఈవోపీఆర్డీ నీలం అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

'పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత'

జామి: నీరు నిల్వ ఉన్నచోటనే దోమలు వృద్ధి చెందుతాయని హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్.అనిల్‌ప్రేమకుమార్ అన్నారు. బుధవారం మాధవరాయ మెట్టలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు నిల్వ లేకుండా పరిసరాలను చూడగలిగితే దోమలు వృద్ధి చెందవన్నారు. పరిసరాల పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా తీసుకున్నపుడే ఆరోగ్య సమాజాన్ని నిర్మించగలమని చెప్పారు. జ్వరం వచ్చిన వెంటనే ఆసుపత్రిలో చికిత్స తీసుకోవాలని సూచించారు. సదస్సులో ఏఎన్ఎం జయలక్ష్మి, ఆశ కార్యకర్త నాగమణి, వలస కార్మిక కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.



ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ అనిల్‌ప్రేమకుమార్

ఆధ్యాత్మిక మార్గమే శరణ్యం

పార్వతీపురం టౌన్: మానవ జీవితాన్ని ప్రశాంతంగా గడపాలంటే ఆధ్యాత్మిక మార్గమే శరణ్యమని చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని 19వ వార్డు గౌడువీధిలో గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకొని యువజన సంఘ సభ్యులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కోర్కెలు తీర్చే లక్ష్మీగణపతిని ఆరాధించిన వారికి సకలసుఖాలు కలుగుతాయన్నారు.

ఇళ్ల పట్టాలు ఇవ్వండి

గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్‌పేట గ్రామాల్లోని పేద గిరిజనులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆదివాసీ చైతన్య సేవా సంస్థ ఆధ్వర్యంలో గిరిజనులు బుధవారం తహసీల్దార్ రమణ, ఎస్‌డీసీ కార్యాలయ డీటీ అప్పలరాజుకు వినతిపత్రాలు అందించారు. గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్‌పేట గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు, ఖాళీ స్థలాలు ఉన్నాయని, ఈ స్థలాలను పేద గిరిజనులకు పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ చైతన్య సేవా సంస్థ నాయకులు ఆరిక సూర్యనారాయణ, త్రినాథ్, నిమ్మక ఎల్లారావు, గిరిజనులు పాల్గొన్నారు.

సామాజిక సేవకు ముందుకురండి

పార్వతీపురం టౌన్: సామాజిక సేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రైల్వే బోర్డు మెంబర్ ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం బెలగాం బూరాడ వీధిలో రైతు యువజన సంఘం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా గుర్తుంచుకొని దాతలు ముందుకు రావాలన్నారు. గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వినాయక లడ్డూ వేలం ఉంటుందని, ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస---------------వీఐపీ-2
శ్రీవెంకటేశ్వర ---------ఆనందోబ్రహ్మ

కొత్తవలస

శ్రీజయ-------నేనే రాజు..నేనే మంత్రి
శ్రీరాజా-----------------------లై
శ్రీలక్ష్మీనరసింహ---జయజానకినాయక

జామి

జ్యోతి----------------ఆనందోబ్రహ్మ